# Tara Government College,Sangareddy

**(Autonomous)**

**(Re-Accredited with 'B' by NAAC)**

**Affiliated to Osmania University- Hyderabad)**

## Student Study Project

## Submitted by the Students of BA 3rd year


**M.Ramesh BA 3rd year**
**M.Harikrishna BA 3rd year**
**M.Madhu BA 3rd year**
**MD.Ibrahim BA 3rd year**
**M.Pavan kumar BA3rd year**
Tara Government college(A)
Sanga Reddy (Sangareddy dist)

**Guided by**

**L.Vinodha, MA.,(Ph.D)**
**Lecture in History,**
**Department of History**
**Tara Government College(A)**
**Sanga Reddy (Sanga Reddy Dist)**

# DECLARATION

**We hereby declare that the student study project "History of Sangareddy &Historical Architecture" is**

**- submitted by the students of BA 3rd Year, Tara Government Degree and PG college, Sangareddy. This original project work has been carried under the supervision and guidance of L.Vinodha, Lecture in History, Tara Government Degree and PG College, Sangareddy.**

**M.Harikrishna BA 3rd year**
**M.Madhu BA 3rd year**
**MD.Ibrahim BA 3rd year**
**M.Pavan kumar BA3rd year**

**Tara Government College (A)**
**Sanga Reddy (Sangareddy dist)**

**Place: Sangareddy**
**Date: 12.07.2022.**

**References:**

*"Medak Seema Vignana Sarvaswam"* **:Sastrula Raghunata Sharma M.A.**

*"Telanganalo Satavahana varasathwam"* **: Emani Shivanagireddy.**

*"Methukuseema Manikyam"* – Rani Shankaramma: S.M.Panraao.

*"Sanagreddy Jilla Sahitya Charitra"* – Avusula Banuprakash

## Acknowledgements

We would like to express our sincere thanks to Sri Praveena, Principal, Tara Government College (A), Sanga Reddy and L.Vinodha Lecture in History, Tara Government College(A), Sangareddy for allowing and guiding us to complete this project .

**We would also like to sincerely thank all the resource persons for their guidance.**
**We express our special thanks to all the faculty of Tara Government Degree and PG college, Sanga Reddy, for their encouragement, and support.**
**We also thank all the non -teaching staff of Tara Government Degree and PG College, Sanga Reddy.**
**We also extend my love to all my family members and friends.**

**Tara Government Degree & PG College**
**Sanga Reddy (Sangareddy dist)**

# CERTIFICATE

**This is to certify that the Student Study Project titled a Study On "History of Sangareddy &Historical Architecture" is a Bonafede record done by the BA 3rd Year students of this college and this project has not previously formed the basis for the award of any other degree,**

**diploma, associateship, or any other title thereof in any college or University.**

**L.Vinodha , MA., (Ph.D)**
**Lecture in History,**
**Department of History**
**Tara Government College(A)**
**Sangareddy (Sangareddy Dist)**

**Place**: Sangareddy
**Date**: 12.07.2022

## పరిచయ:

సజీనమైన మానవ సంస్కృతీ విలాసము ఎప్పటికప్పుడు మార్పుకు నోచుకొనిన , అదే మార్పు చైతన్యముకు , మానవ జీవకళకు చిహ్నముగా పరిణమించుటకు అవకాశము ఏర్పడును.

ఒకనాడు కొండగుహాలలో తలదాచుకొన్న మానవుడు, ఆకాశాన్ని తాకే ఎత్తైన భవనాలను నిర్మించుటే కాదు , ఆ ఆకాశానిగుతున్నాడు. అంతరిక్షాల్లో పయనిస్తున్నాడు. పచ్చమాంసాన్ని ఆరగించేవాడు , అగ్నిని సృష్టించుకొని అణు విచ్ఛేదనం అయ్యేంతగా తన జ్ఞానాన్ని అపరిమితంగా పెంచుకున్నాడు.

అయితే గతకాలమే అతని భవిష్యత్తుకు పునాది. ఆ గతకాల అనుభవాలే తర్వాతి తరానికి మార్గదర్శకాలు. ఆ గత కాలం అందించే పరిజ్ఞానమే ఆ దతనంతర తరాలకు అనుభవ పాఠాలు. పరిజ్ఞానాన్నీ అంతా కూడా మన ఊరి చరిత్ర నుండే వచ్చాయి.

మా ఊరి చరిత్రను  తెలిసికోవాలంటే , దక్షిణ భారతదేశంలో బౌద్ధ ధర్మము ఉన్నత స్థితిలో వున్న కాలంలో రాష్ట్ర నగర పాలన వుండేది. అందులో విదర్భ రాష్ట్రము, అపరారాంతక రాష్ట్రము, అశ్మక రాష్ట్రములుగా పిలువబడుచుండేవి . అయితే అశ్మక రాష్ట్రముకు చెందిన సంగారెడ్డి, దీన్ని మెతుకు  ప్రాంతములో భాగము , దీన్ని మంజీరక దేశము  కూడా అనవచ్చు.

శాతవాహనుల కాలమున మెతుకు సీమ ప్రాంతము మంజీరక దేశముగా పిలువబడినది . ఈ ప్రాంతములో పోటం చెరువు *(పటాన్ చెరువు), కొండా పురము (కొండాపూర్), విదర్భ (బీదరు), కళ్యాణి, నందగిరి (నాందేడ్ ) జరుగలు (వరంగల్), పోతన్ ( బోధన్), కొలను పాలక, గొలలకొండ (గోల్కొండ)* అనంతగిరి ప్రాంతములు మంజీరక దేశము గా నుండెను. అప్పుడు సంగారెడ్డి ప్రాంతంగా మంతీ రకా దేశము అని పిలిచేవారు రాష్ట్రకుల కాలంలో దీనిసే నాగభూమి అని పిలిచారు.

ఉమ్మడి మెదక్ జిల్లలో జిల్లా కేంద్రమై భాసిల్లిన సంగారెడ్డి అక్టోబరు *2016* నుండి నూతన జిల్లాగా ప్రకటించబడింది . ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడను సొంతం చేసుకున్న మెతుకుసీమకు మణిహారంగా శోభిల్లిన సంగారెడ్డి జిల్లా అనేక ప్రత్యేకతలను సంతరించుకున్నది . తొలికథకు పుట్టినిల్లుగా , సాహిత్యలోకానికి అచ్చతెలుగు కావ్యమందించిన గడ్డగా సంగారెడ్డి ప్రాంతానికి చిరస్మరణీయమైన కీర్తి దక్కింది . పారిశ్రామిక రంగంలో ప్రత్యేకతలతో అలరారి , సాహితీక్షేత్రంలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న సంగారెడ్డి వైభవాన్ని సిరుసనగండ్ల శ్రీనివాసాచార్యులు ఇట్లా వర్ణించారు .

*"*తాలూక లన్నింట తలమానికమువలె నంద చందాలతో నలరు చుండు *!* చుట్టుబుర్జులు తోడ జూడనింపుగనుండు ప్రాకార పటలంబు బరగు చుండు *!* ఉన్నత కార్యాల యోన్నత భవనముల్ వివిధ రూపములతో వెలుగుచుండు *!* మండలాధిపునిదౌ మహలు సుందరముగా నుండుచు ఠీవిగా నొప్పుచుండు *!* తే.గీ॥ మెతుకు సీమను చాలించు మేటిమగల నిఖిల కార్యాలయములకు నిలయమగుచు , జూచువారల చిత్తముల్ జూర గొనెడి , సంగరెడ్డికి నీభువి సాటిలేదు *//*

సంగారెడ్డి ప్రాశస్త్యాన్ని వర్ణిస్తూ డాక్టర్ అయాచితం నటేశ్వరశర్మ ....

"సింగారించిన శోభలన్ వెలుగదే శ్రీనిత్యమై దేవతా సంగోత్సంగ ఝరా ప్రసంగములతో చారుత్వతా సిద్ధమై సంగారెడ్డి సమాహితోన్నత పరిశ్రంతోప సేవ్యముగా రంగారున్ తెలగాణ మాతృశిఖలో రాజిల్లు రత్నంబుగా !!

వివిధ రంగాల్లో బహుముఖీనమైన అభివృద్ధి దిశలో అడుగేస్తున్న సంగారెడ్డి జిల్లా సాహిత్య సాంస్కృతిక విశేషాలు ఎన్నో ఉన్నాయి.

సంగారెడ్డికి ఈ పేరెలా వచ్చింది అంటే *1702* లో గౌడిచర్ల అనే గ్రామంలో రాణిశంకరమ్మ జన్మించింది. ఈమె తల్లిదండ్రులు రాజమ్మ , సంగారెడ్డి దంపతులు. రాణిశంకరమ్మ , భర్త శత్రువుల చేతిలో మరణించిన తర్వాత కూడా ధైర్యసాహసాలను చూపి ఆందోలు రాజ్యాన్ని పరిపాలించింది. శంకరమ్మ శక్తి సామర్థ్యాలను మెచ్చుకొన్న ఆనాటి నవాబు ఆమెకు ' రాయబాగిన్ ' బిరుదు నందించాడు. ఆమెపేరు మీదనే శంకరంపేట , ఆమెతండ్రి. పేరిట సంగారెడ్డి , శంకరమ్మ దత్తపుత్రుడు సదాశివరెడ్డి పేరిట సదాశివపేట గ్రామాలుగా ఏర్పడ్డాయి. ఆపేపేర్లతో ఇప్పుడు పట్టణాలుగా వెలుగొందుతున్నాయి.

### భౌగోళిక స్వరూపం

సంగారెడ్డి జిల్లాకు తూర్పున మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా , పడమరవైపు కర్ణాటక రాష్ట్రం , ఉత్తరాన మెదక్ జిల్లా , దక్షిణాన వికారాబాద్ , రంగారెడ్డి జిల్లాలు సరిహద్దులుగా ఉన్నాయి.

### సంగారెడ్డి జిల్లా నైసర్గకస్థితి :-

సంగారెడ్డి పట్టణం పూర్వం మెదక్ జిల్లా కేంద్రంగా ఉండేది. జి. వో. ఎంఎస్. నెం. *239;* తేది *11-10-2016* నాటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వపు ఉత్తరువుల ప్రకారం మెదక్ జిల్లాను మూడు జిల్లాలుగా విభజించారు. అవి. *1.* సంగారెడ్డి జిల్లా *2.* మెదక్ జిల్లా ౩.సిద్ధిపేట జిల్లా.

### భౌగోళిక స్థితి:-

సంగారెడ్డి జిల్లా మొత్తం *4,464.87* చదరపు కిలోమీటర్ విస్తీర్ణం ఉంది.

### సంగారెడ్డి జిల్లా జనాభా:

*2011* జనాభా లెక్కల ప్రకారం మొత్తం *15,27628* జనాభా ఉంది.

### రెవిన్యూ డివిజన్స్:-

సంగారెడ్డి జిల్లాకు *3* రెవిన్యూ డివిజన్లు, *26* మండలాలు ఉన్నాయ్.

అవి:-

సంగారెడ్డి డివిజన్ *2.* జహీరాబాద్ డివిజన్ ౩. నారాయణఖేడ్ డివిజన్

సివిక్ అడ్మినిస్ట్రేషన్ :-

సంగారెడ్డి మున్సిపాలిటీ *1954* లో ఏర్పాటు చేయబడింది. ఈ మున్సిపాలిటీని *31* వార్డ్స్ గా విభజించారు. ఈ మున్సిపాలిటీ యొక్క విస్తీర్ణం *13.69* కి.మీ.

### ఆర్థిక వ్యవస్థ :-

ప్రభుత్వ రంగ సంస్థలలో బిహెచ్ఇల్ *(రాంచంద్రపూర్),* ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ *(ఓడిఎఫ్ – ఎద్దుమైలారం),* బిడిఎల్ ఫ్యాక్టరీలు ప్రధానమైనవి. పటాన్చేరు ప్రాంతంలోని ఎన్నో ఫ్యాక్టరీలు పారిశ్రామిక రంగంలో ప్రపంచంలోనే కీర్తిగాంచాయీ. సదాశివపేటలోని ఎంఆర్ఎఫ్ ఫ్యాక్టరీ, జహీరాబాద్ సమీపంలోని మహేంద్ర ఫ్యాక్టరీ, ఇస్నాపూర్ దగ్గరలోని ఆరబిందో కెమికల్ ఫ్యాక్టరీ మొదలగునవి ఎన్నో ఫ్యాక్టరీలు ఉన్నాయ్.

సంగారెడ్డి పట్టణం రెండు విభాలుగా ఉన్నది. పాత సంగారెడ్డి మరియు కొత్త సంగారెడ్డి. పాత సంగారెడ్డి యందు పాత జిల్లా కర్మాగారం ఉంది కాని ఇప్పుడు దీని మ్యుజియంగా మార్చేసారు. పండుగల సమయాలలో పాత సంగారెడ్డి బాగా రద్దీగా ఉంటుంది.

### విద్యారంగం *:-*

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ *(ఐఐటి – హైదరాబాద్)* సంగారెడ్డి పట్టణానికి *5* కి.మీ దూరం లో ఉంది. *2008* ఆగస్ట్ నెలలో ఏర్పడింది..

### ఖనిజ సంపద

జిల్లాలో విస్తారమైన ఖనిజ సంపద ఉంది . కొన్ని ప్రాంతాల్లో ఇసుక కార్వర్డ్ మిశ్రమమైన పలుగురాయి కనిపిస్తుంది . ఈ పలుగురాయిని గాజుతయారీలో , సిలికాన్ కార్బైడ్ వినియోగిస్తారు . ఈ పలుగురాయి రాయికోడ్ , కొండాపూర్ మండలాలతో పాటు కల్పగూర్ , తేర్పోల్ ప్రాంతాల్లో ఎక్కువగా దొరుకుతుంది . జహీరాబాద్ ప్రాంతంలో లిటరైట్ *(* బంకమన్ను *)* అధికంగా లభిస్తుంది.

### అడవులు

జిల్లా విస్తీర్ణంలో *4.63* శాతం అడవులున్నాయి . ఈ అడవులు ఆకురాలు అడవిజాతికి చెందినవి . అందుగు , టేకు , పొన్న , తుమ్మ , సల్లమద్ది , నేరేడు , బూరుగు , మామిడి , మోదుగ తదితర చెట్లతో విస్తరించిన ఈ అడవులు బొంతపల్లి , జిన్నారం . గ్రామాల మధ్య నెలకొని ఉన్నాయి .

నేలలు*:* జిల్లాలో *48* శాతం చెలకనేలలు *45* శాతం నల్లరేగడి నేలలు , మిగతా ఇతర దుబ్బనేలలు , దిబ్బలు , గులక రాళ్ళతో కూడిన నేలలు కన్పిస్తాయి . జహీరాబాద్ కోహీర్ ప్రాంతాల్లో ఎర్రనేలలున్నాయి.

## పంటలు

జిల్లాలో ప్రధానంగా పండించే పంట వరి , మొక్కజొన్న , జొన్నలు , గోధుమలు , చెరకు ఇతర పంటలు . అల్లం , పసుపు , ఆలుగడ్డలకు జహీరాబాద్ , కోహీర్లు పేరెన్నికగన్నవి

## నదులు

సంగారెడ్డి జిల్లాలో మంజీరానది ప్రవహిస్తున్నది. ఇది కర్ణాటక రాష్ట్రం నుంచి బీదర్ గుండా నారాయణఖేడ్లో ప్రవేశిస్తుంది. ఆగ్నేయ దిశలో సాగి జహీరాబాద్, ఆందోల్ , సంగారెడ్డి సరిహద్దులుగా ప్రవహించి ఉత్తరం వైపు మలుపు తిరిగి మెదక్ కు చేరుకుంటుంది.మంజీరానదిపై నిర్మించిన సింగూర్ ప్రాజెక్టు, సంగారెడ్డి రిజర్వాయర్లు హైద్రాబాద్ వాసులకు పరిసరప్రాంత వాసులకు తాగునీటి అవసరాలు తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టు నుండి నీటిని నిజాంసాగర్ ప్రాజెక్టుకు వదలడం సర్వసాధారణం. జహీరాబాద్ వద్ద నారింజేవారు అక్కడి ప్రజలకు ఆదరువై నిలిచి వ్యవసాయానికి కేంద్ర బిందువైంది ! మనూర్ మండలంలోని కారాముంగి ఎత్తిపోతల కేంద్ర బిందువైంది . మనూర్ మండలంలోని కారాముంగి ఎత్తిపోతల పథకం , మెగుడంపల్లి ప్రాజెక్టు , సింగూరు ప్రాజెక్టు పర్యాటక స్థలాలై అలరారుతున్నాయి.

## శాసనసభా నియోజక వర్గాలు

జిల్లాలో *5* శాసన సభ నియోజక వర్గాలున్నాయి .

అవి

*1.* సంగారెడ్డి

*2.*పటాన్ చెరువు

*3.*జహీరాబాద్

*4.*ఆందోల్

*5.*నారాయణఖేడ్

రెవెన్యూ డివిజన్లు*:*

జిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లున్నాయి.

అవి ...

1.సంగారెడ్డి

2.జహీరాబాద్

3.నారాయణఖేడ్.

సంగారెడ్డి

జిల్లాలోని మండలాలు :-

1. సంగారెడ్డి మండలం

2. కంది మండలం *

3. కొండాపూర్ మండలం

4. సదాశివపేట మండలం

5. పటాన్‌చెరు మండలం

6. అమీన్‌పూర్ మండలం *

7. రామచంద్రాపురం మండలం

8. మునిపల్లి మండలం

9. జిన్నారం మండలం

10. గుమ్మడిదల మండలం *

11. పుల్కల్ మండలం

12. ఆందోల్ మండలం

13. వట్‌పల్లి మండలం *

14. హత్నూర మండలం

15. జహీరాబాద్ మండలం

16. మొగుడంపల్లి మండలం *

17. న్యాల్కల్ మండలం

*18.* ఝురాసంగం మండలం

*19.* కోహీర్ మండలం

*20.* రాయికోడ్ మండలం

*21.* నారాయణఖేడ్ మండలం

*22.* కంగ్టి మండలం

*23.* కల్హేర్ మండలం

*24.* సిర్గాపూర్ మండలం *

*25.* మానూర్ మండలం

*26.* నాగల్‌గిద్ద మండలం *

*27.* చౌటకూరు మండలం*

సంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి , పటాన్ చెరువు , జహీరాబాద్ , నారాయణఖేడ్ సదాశివపేట పట్టణాలు మున్సిపల్ పరిధిలో నున్నాయి . *601* రెవెన్యూ గ్రామాలలో *475* గ్రామ పంచాయితీలతో సంగారెడ్డి జిల్లా దినదిన ప్రవర్ధమానమై సాగుతోంది విద్యారంగం *2008* లో సంగారెడ్డి పట్టణానికి *5* కి.మీ. దూరంలో ఏర్పాటైన జె.ఎన్.టి.యు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ *(* ఐఐటి *)* - హైదరాబాద్ సంగారెడ్డి జిల్లాలకు తలమానికాలు . సుల్తాన్ పూర్వద్ద గల ఐ.ఐ.టి. శాఖ అనేక మంది విద్యావంతుల్ని తీర్చిదిద్దుతోంది . పలు డిగ్రీ , జూనియర్ కళాశాలలు , ప్రభుత్వ పాఠశాలలు , కస్తూర్బా గాంధీ పాఠశాలలు , పాలిటెక్నిక్ మరియు ఇంజనీరింగ్ కళాశాలలు సంగారెడ్డి జిల్లాను అగ్రగామిగా నిల్పడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

జిల్లా చరిత్ర పాలించిన రాజవంశాలు*:*

శాతవాహనులు , విష్ణుకుండినులు , బాదామి చాళుక్యులు , రాష్ట్రకూటులు , కళ్యాణి చాళుక్యులు , కాకతీయులు , పద్మనాయకులు , కుతుబ్షాహీలు , అసఫ్ జాహీలు , సంగారెడ్డి జిల్లాను పరిపాలించినట్లు అనేక చారిత్రక ఆధారాలు స్పష్టం చేస్తున్నవి . సంగారెడ్డి జిల్లా జైన పాలకులకు ఆవాసమై నిలిచిందని అనేక చారిత్రక అంశాలు తెలియ జేస్తున్నాయి . సంగారెడ్డి జిల్లా శాతవాహనుల ఏలుబడిలో ఉన్నట్లు చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి . వీరికాలంలో వైదిక , బౌద్ధ మతాలతో పాటు జైనమతం విలసిల్లిందని తెలుస్తోంది . ఆనాటి పొట్లంచెరువు ( నేటి పటాన్ చెరువు ) తవ్వకాల్లో *8* అడుగుల మహావీరుని విగ్రహం బయల్పడింది . జోగిపేటలో సుప్రసిద్ధమైన జోగినాథ ఆలయం ఇప్పటికీ ఉంది. రాష్ట్రకూటులు,బాదామి చాళుక్యుల శాసనాలు జిల్లాలో వెలుగు చూశాయి . పద్మనాయకుల వద్ద సేవలందించిన రామినీడు - బహమనీ సుల్తాను ఫిరోజా నుండి కల్పగూరు పరగణాను ఇనాంగా పొందినాడు . వ్యవసాయం చేయడానికి వీలైన చెరువులను తవ్వించడం పనిగా పెట్టుకున్న రామినీడు ఆప్రాంతం అంతా చూసి ' లందల ' అనే చోట చెరువు త్రవ్వించాడు . ఇది తర్వాత అందలగా , ఆందోలుగా రూపాంతరం చెందింది . క్రీ.శ *.1854* లో మీర్ మహబూబ్ ఆసఫ్ జాహీ బహదూర్ పాలనా కాలంలో నిజాంరాజ్యం ఐదు సుబాలుగా విభజించబడింది . అప్పటి మెదక్ సుబా క్రింద సంగారెడ్డి ఉండేది . రాయబాగిన్ శంకరమ్మ *1702* లో గౌడిచర్లలో జన్మించింది . ఈమె తల్లిదండ్రులు రాజమ్మ , సంగారెడ్డి . భర్త పేరు వేంకట నరసింహారెడ్డి , శత్రువుల దాడిలో భర్త మరణించిన తర్వాత పరాక్రమశీలి అయిన శంకరమ్మ అందోలు రాజ్యాని పాలించింది . రాణి శంకరమ్మ తండ్రి పేరిట వెలసిన గ్రామమే సంగారెడ్డి , క్రమంగా అభివృద్ధి చెంది పట్టణమైంది . జిల్లాగా భాసిల్లుతోంది *1905* కు ముందు పూర్వ జిల్లాలో మెదక్ , రామాయంపేట , కల్పగూరు , టేకుమళ్ళ ఆందోలు తాలూకాలుండేవి . తదనంతరం జరిగిన జిల్లాల పునర్నిర్మాణంలో మార్పుల వల్ల , *1956* రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ వల్ల జరిగిన జిల్లా విభజనలతో మెదక్ జిల్లా కేంద్రంగా సంగారెడ్డి వర్ధిల్లింది.

## ఉద్యమాలు

ఆంధ్రోద్యమం , గ్రంథాలయోద్యమం , భూదానోద్యమం , తెలంగాణ ఉద్యమాలతో సంగారెడ్డికి విడదీయరానికి అనుబంధం ఉంది . *1922* లో జోగిపేటలో గ్రంథాలయం నిర్వహించబడింది . చౌటుకూరు గ్రామంలో శ్రీలక్ష్మీనరసింహ గ్రంథాలయం , పెద్దశంకరం పేటలోని మార్కండేయ గ్రంథాలయం , డాకూరులో సచ్చిదానంద గ్రంథాలయం సదాశివపేటలో ఆంధ్ర విజ్ఞాన గ్రంథాలయం ఏర్పాటైనాయి*. 1930* మార్చి *3,4,5* తేదీలల్లో జోగిపేటలో తొలి ఆంధ్రమహాసభ నిర్వహించబడింది . సాంఘిక దురాచారాలు బాల్యవివాహాలు, సతీసహగమనం తదితరు అంశాలకు వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహించాలని సభలో తీర్మానించారు. స్వాతంత్ర్యోద్యమ నేపథ్యంలో జరిగిన భూదానోద్యమంలో జహీరాబాద్ ప్రక్కనున్న రంజోల్ గ్రామ నివాసి సూడేగోపాల్రెడ్డి *18* ఎకరాలు దానం చేసినట్లు ఆధారాలున్నాయి . తెలంగాణా తొలిదశ , మలిదశ ఉద్యమాల్లో సంగారెడ్డి జిల్లాకు చెందిన అనేక మంది పాల్గొన్నారు . మలిదశ ఉద్యమాన్ని మలుపుతిప్పిన ఇషాన్ రెడ్డి ఈ జిల్లా యువకుడు.

*1.*ఆంధ్రజన సంఘము *: 12-01-1921* న హైద్రాబాదు నగరమందు ' ' కార్వే ' పండితుని అధ్యక్షతన సంఘ సంస్కరణ మహాసభ నిర్వహింపబడినది . ఈ సభలో మహారాష్ట్ర, కర్నాటక , నాయకులు తమ మాతృభాషలో ఉపన్యసించిరి . కానీ శ్రీ ఆలంపల్లి వేంకటరామారావు గారు తెలుగులో ఉపన్యాసం ఆరంభించగానే , సభికులలో ఉన్న మహారాష్ట్ర, కన్నడిగులు ఉపన్యాసమునకు ఆటంకములు కల్గించిరి . ఈ చర్యను అవమానముగా భావించిన తెలుగు నాయకులు మాడపాటి హన్మంతరావు , కొండా వెంకటరంగారెడ్డి , ఆదిరాజు వీరభద్రారావు , మందుముల నర్సింగరావు , బూర్గుల రామకృష్ణ రావు ప్రభృతులు ఆ రాత్రి శ్రీ టేకుమాళ్ళ , రామారావు గారింట్లో సమావేశమై ' ఆంధ్రజన సంఘము ' నేర్పాటు గావించిరి . *4-4-1921* న కొండా వెంకట రంగారెడ్డి అధ్యక్షతన ' ఆంధ్ర జన సంఘము ' నకు నియమావళి రూపొందింపబడి శ్రీ రాజగోపాలరెడ్డిగారు అధ్యక్షులుగాను , మాడపాటి హన్మంతరావుగారు కార్యదర్శిగాను నియమింపబడిరి .

*1-14-1923* న హన్మకొండపట్టణమున జరిగిన మహాసభలో కేంద్ర, జిల్లా ఆంధ్రజన సంఘముల నియమావళి ఆమోదింపబడినది . ఆంధ్ర మహాజన సంఘ కార్యక్రమములకను కూలముగా నీలగిరి పత్రిక , తెనుగు పత్రిక , గోలకొండ పత్రికలు ప్రచురింపబడుచూ తెలుగువారి సాహితీ , సాంస్కృతి కాభివృద్ధికి , రాజకీయ చైతన్యమునకు ఎనలేని కృషి చేసినని . ఆ కాలమునందు పత్రిక చదువుట పాపముగా ప్రభుత్వము , జాగీర్దార్ల వంటి చిన్న చిన్న పాలకులు ఆంక్షలు విధించినప్పటికి తెలుగు వారి గుండె నిబ్బరమును పత్రికలు పెంచినవి .

2.ఆంధ్రమహా సభలు : ప్రథమాంధ్ర మహాసభ జోగిపేట తెలంగాణామున ప్రత్యేకముగా తెలుగు ప్రజలలోనవ చైతన్యము కలిగించుటకు , తెలుగువారిలో అణగారియున్న ప్రతిభా వ్యుత్పత్తులను , స్వాతంత్ర్య కాంక్షను మేల్కొల్పుటకు మాడపాటి హన్మంతరావు గారి ఆధ్వర్యమున క్రీ.శ. 1928 లో తెలంగాణా ఆంధ్ర మహాసభ రూపుదిద్దుకొన్నది. క్రీ.శ. 1930 మార్చి 3 , 4 తేదీలలో వెంకట్రామ్ గారు ఆహ్వాన సంఘాధ్యక్షులుగా మెదక్ జిల్లా జోగిపేటలో ప్రప్రథమాంధ్ర మహాసభ వ్యాపారుల అండదండలతో ప్రారంభింపబడినది దిగ్విజయముగా సాగినది . ఈ మహాసభ జోగిపేట సురవరం ప్రతాపరెడ్డి గారి అధ్యక్ష తన " ఆంధ్రదేశపు గీతాలాపనతో ప్రారంభమై ఆంధ్ర మహాసభ జరిగినది ముట్టి అది మాకు కనకమ్ము " అనే ఈ సభకు హైద్రాబాదు నుండి ఆరుట్ల రాంచంద్రా రెడ్డి , రావినారాయణ రెడ్డి , వెంట 15 మంది వాలంటీర్లు సైకిళ్లపై వచ్చిరి . సభలో విధిగా సహపంక్తి భోజనములు సాగినవి మహిళలకై ప్రత్యేకముగా మహిళాసభ జరిగి శ్రీమతి నడింపల్లి సుందరమ్మ మొట్టమొదటి ఆంధ్రమహా సభ అధ్యక్షురాలుగా ఎన్నికైనది . సభలో ప్రధానముగా నాటి సాంఘిక సమస్యలను చర్చించిరి . సాంఘిక దురాచారములు గానున్న బాల్య వివాహములు , వితంతు వివాహముల మీద వాటికి వ్యతిరేకముగా తీర్మాణములు బడినవి . ఈ సభకు అనేక మంది అనుబంధ ఉద్యమముల నాయకులు , కార్యకర్తలు ఉపస్థితులైనారు ఆంధ్ర మహాసభ గ్రంధాలయోద్యముపై ఎక్కువ శ్రద్ధ చూపినది . ప్రజ్వరిల్లిన గ్రంథాలయో మెదక్ జిల్లాలోని జోగిపేటలో మొట్ట మొదటగా ప్రతి స్పందించినది . అట్లే ఆంధ్ర మహాసభభాషా చారిత్రక సంస్థలపై వర్తక సంఘాలపై మొదట చూపుట జరిగినది . కాలంగడిచిన కొద్ది రైతు సమస్యలతోనూ ఆందోళన చేయుట ఆరంభించినది ఉద్యమం కార్మిక సమస్యలతోనూ సంబంధం పెట్టుకొని నాటికి , నేటికీ గర్వింపదగినదిగా చెప్పొకోవచ్చు . జరుపుట ద్వారా పోరాటాల చరిత్రలో మెదక్ జిల్లా ఈ విధముగా ప్రథమాంధ్ర మహాసభను జోగిపేటలో అగ్రస్థాన మలంకరించినది . " ఆంధ్రదేశపుముట్టి , అది మాకు కనకమ్ము అన్న జాతీయ గీతంతో మొదలైన మొట్టమొదటి తెలంగాణ ఆంధ్ర మహాసభ కు వేదికయైన మెదక్ కూడా ఆంధ్ర మహాసభా పర్వమునందలి చిట్టచి పదమూడవ మహా సభకు ఆధిత్యమిచ్చినది . క్రీ.శ. 1946 లో మెదక్ జిల్లాలోని ' కంది ' గ్రామంలో ఆంధ్రమహాసభ నిర్వహింపబడినది . ఈ మహాసభకు ఆహ్వాన సంఘాధ్యక్షులుగా మెదక జిల్లాకు చెందిన బచ్చు వెంకటేశం గుప్తగారు కార్యదర్శిగా జయరాం రెడ్డిగారు ఉండిరి . జేతే లక్ష్మయ్య , కందికేషన్ రావులు ఎంతేని సహాయమందించిరి ఆంధ్రమహా సభకు జమలాపురం కేశవరావు అధ్యక్షత వహించిది .. ఈ ఆంధ్ర మహాసభ కార్య కలాపముందే ప్రజలలో నవచైతన్యము కలిగి స్వాతంత్ర్య పిపాస పెరిగే రాచరిక వ్యవస్థపై మనస్సు తిరిగి , ఉద్యమకారుల గౌరవాభిమానములు పెరిగి ప్రజా పోరాటముండి నిర్వహించుటకు ఆసక్తి కలిగినది .ఈ సమావేశములలో రాష్ట్ర కాంగ్రెసుపై నిషేధమును తొలగించుటకు , జిల్లాలో ఇద్దరు పరిశ్రమకు మద్యపాన నిషేధముకు ఆయుర్వేద వైద్యమునకు అనుకూలముగా తీర్మానములు చేయబడినవి . వ్యవసాయము , ఆర్థిక పరిస్థితి , విద్య స్త్రీ విద్య నిర్భంద విద్య , మాతృభాషా బోధన వ్యాయామశాలల స్థాపన , రిజనాభివృద్ధి ఎట్టిచాకిరీ నిర్మూలన లంచగొండితనం మొదలగు విషయములై సభలో వివరంగా చర్చింపబడి తీర్మానములు చేయబడినవి . ఈ సభలలో విశేశ కృషి గావించిన శ్రీ వేంకట రాజేశ్వర జోషి , శంకరంపేట గారికి జిల్లాపౌరులు , ఎంతగానో ఋణపడియున్నారు . నీరు ముఖ్యముగా జిల్లాలోని చేనేత పారిశ్రామికులకై సంస్థలను నెలకొల్పి వారి అభివృద్ధికై ఎనలేని కృషి చేసిరి మహాసభ తీర్మానములను అనుసరించిమెదక్ జిల్లాలోని నాయకులు , జిల్లా అంతట పర్యటించి వీలైన ఇది చోట్ల గ్రంధాలయములు , వయోజన పాఠశాలలు ఏర్పాటు గావించిరి . సంగారెడ్డి , సిద్దిపేట జోగిపేటలలో గ్రంధాల యాలు స్థాపించబడి తద్వారా విద్యా విజ్ఞానముల వ్యాప్తికై కృషిచేయబడెను . ఆనాడు కర్షకులు తమ బావుల క్రింద సేద్యము చేసుకొన్ననూ ' తరీధార గా ' ప్రభుత్వం పన్నులు వసూలు చేయుచుండెను . ఈ పన్ను విధానమునువ్యతిరేకించి , బావుల క్రింది సేద్యమునకు ' ఖుష్కిధార గా తీసుకొనవలెనని పోరాటం చేయబడినది . వీలైనంత వరకు ఇందుకు విరుద్ధముగా చేయబడెను తీర్మానములకు అప్పీలు చేయు బాధ్యత సంస్థలో గల న్యాయవాదులు తీసుకొని రైతాంగమునకు తోడ్పడిరి . కొన్ని రోజుల పోరాటం తర్వాత తెలంగాణా మహాసభా ప్రాతినిధ్యంపై రైతుల కోరికకు అనుగుణ్యంగా ప్రభుత్వము పరిష్కారము చేసినది . నిజాం నిరంకుశ పరిపాలనలో ఆంధ్ర మహాసభ జరుగవలెనన్నను , కాక ఏదేని చిన్న బహిరంగ గ్రామములో జరుగ వలెనన్న , ప్రభుత్వము యొక్క అనుమతి అవసరం అంతేగాక ఆ సమావేశము ఏ తేదిన ఎప్పుడు ఎక్కడ జరిగేది ఎవరు వచ్చేది ఉపన్యాసకుల పేర్లతో వారు మాట్లాడు విషయాలతో వివరంగా, లిఖితపూర్వకంగా ప్రభుత్వమునకు తెలియపర్చవలసి యుండెడిది . ఇంత జరిగినప్పటికీ అనుమతి లభించుట రాజాధీనమై యుండెడిది . సభలలో ఉపన్యసించు వారిపై సభ నిర్వాహకుల పై చివరికి సభలో పాల్గొనే ప్రేక్షకులపై కూడా ప్రభుత్వం ఆంక్షలు పెట్టి అనేక బాధలకు గురిచేయు చుండెడిది . ఖద్దరు ధరించుట చేయరాని నేరముగా,సభలలో ఉపన్యసించుట రాజద్రోహముగా భావింపబడుచుండెను. 1942

భారతదేశ మంతటా ' క్విట్ ఇండియా ' ఉద్యమం ఆరంభింప బడినపుడు హైద్రాబాద్లో కాంగ్రెసు సంస్థకు సంబంధించిన వారందరినీ ప్రభుత్వం నిర్బంధించి , కారాగారములు నింపినది . ఆ పోరాటములో జిల్లాలోని కొందరు కార్యకర్తలు , హైద్రాబాద్ కార్యకర్తలతో కూడి నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిరి అపుడే ఈ జిల్లాలో కూడా కాంగ్రెసు సంస్థను వాలంటీర్ దళాలను , ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి బలపర్చినది ఆంధ్ర, మహారాష్ట్ర, కర్నాటక ప్రాంతములలో వేర్వేరుగానున్న సంస్థలు విలీనమైనవి . ఈ సంస్థలన్నియూ కాంగ్రెసు సంస్థకు స్వాధీనమైనవి . ఒక పటిష్టమైన రాజకీయ సంస్థగా రూపొందినది . ఆ సంస్థకు శ్రీ రామానంద తీర్థగారు తొలి అధ్యక్షులుగా నుండిరి . వారి ఆధ్వర్యంలో రాష్ట్రమంతటా రాజకీయ విప్లవం వర్ధిల్లి నైజాం పతనమునకు కారణమైనది . మెదక్ జిల్లాలో ప్రతీ తాలుకాలో , ప్రతీ గ్రామంలో కాంగ్రెసు కార్యాలయములు స్థాపింపబడినవి ఈ విధముగా మెదక్ జిల్లా భారత స్వాతంత్ర్య పోరాటంలో తన వంతు పాత్రను నిర్దిష్టంగా నిర్వహించుచూ స్థానిక నిరంకుశ ముష్కర ప్రభుత్వము నకు వ్యతిరేకంగా పోరాటం సల్పుచూ , విశాల దృక్పథము చే భావి భారత నిర్మాణఘటాలోచనతో భారతీయ స్వాతంత్ర్య సంగ్రా మరచుం పాలు పంచుకొన్నది.

గ్రంథాలయోద్యమము : హైద్రాబాదులో కృష్ణదేవరాయాంధ్ర భాష నిలయం స్థాపనతో గ్రంధాలయోధ్యము ప్రారంభమైనదని చెప్ప వచ్చును. జిల్లాలో కూడా గ్రంధాలయ్యే ద్యమము ముమ్మరముగా సాగినది . మొట్టమొదట *1922* లో జోగిపేటలో జోగినాధాంధ్ర గ్రంధాలయము అక్కడి యువకులు వ్యాపారులు చొరవతీసికొని ప్రారంభించిరి . *1923* లో సంగారెడ్డిలో ఆనంద గ్రంధాలయము స్థాపించబడినది . తెలంగాణా ప్రజలలో విజ్ఞానం పెంపొంద కుండా ప్రభుత్వం గస్తీనిశాన్ శాసనం ప్రకటించినది. ఈ శాసనం ప్రకారం ప్రభుత్వ అనుమతి లేకుండా గ్రంధాలయం , పాఠశాల , న్యాయామశాల మొదలైన ఏవి స్థాపించరాదు. ఇంతటి కఠిన శాసనములున్న కాలమున గ్రంధాలయముల నేర్పరచుట అసాధారణ విషయము. ఆంధ్ర మహాసభ స్థాపన తర్వాత గ్రంథాలయ్యోద్యమము సంగారెడ్డి జిల్లాలో మరింత విస్తరించినది .

*1935* లో బి.వెంకటరాజేశ్వర జ్యోషి కార్యదర్శిగా ఆందోలు తాలూకాలోని చౌటకూరలో శ్రీ లక్ష్మీ నరసింహ గ్రంధాలయం , పెద్దశంకరం పేటలో మార్కాండేయ గ్రంధాలయం డాకూరులో సచ్చిదానంద గ్రంధాలయం , రామంచలో జైహింద్ గ్రంథాలయం , సదాశివపేటలో ఆంధ్ర విజ్ఞాన గ్రంధాలయం నెల కొల్పబడినవి . జిల్లాలో ఈ ఉద్యమ నిర్వాహణలో ఆనాటి గ్రామీణ యువకులు చురుకైన పాత్ర నిర్వహించిరి . సాహిత్యాన్ని సామాన్య ప్రజలు కూడా కాని చదువుటకై వెదకు జిల్లాకు చెందిన వెల్దుర్తి మాణిక్యరావు నేతృత్వంలో అణాగ్రంథమాల ముద్రణా సంస్థను హైద్రాబాదులో స్థాపించిరి . ఈ సంస్థ ద్వారా సుమారు *40* పుస్తకములను ముద్రించి అణాకు ఒకటి చొప్పున అందించి తెలుగు భాషావికాసాన్ని అందరికి అందుబాటు లోనికి తెచ్చుట జరిగినది . ఆర్యసమాజం : నిజాం పరిపాలనలో హిందువులను చిన్న చూపు చూచుట అల్పసంఖ్యాకులైన మహమ్మ దీయులను అతి గౌరవముగా చూచుట జరుగు చుండెను . అచ్చటచ్చట నిమ్న కులములవారిని ప్రలోభ పరిచియో , భయపెట్టియో హిందూ మతము నుండి మహమ్మదీయ మతములోనికి మార్చుచుండిరి . ఈ విషయములను గమనించి హిందూమత సంరక్షణమునకై హైందవులలో భయమును పోగొట్టి జాగృతిని కల్గించుటకై ఆర్యసమాజము స్థాపించబడినది . హిందూ మత సంరక్షణతో పాటు ప్రజలలో విద్యాసాంఘిక , రాజకీయ చైతన్యము కల్గించుటకు ఆర్య సమాజము విశేషముగా కృషి చేసినది . మెదకు జిల్లాలో ఆర్య సమాజ కార్యక్రమములను విశేష కృషితో నిర్వహించిన వారిలో బసన మాణయ్య ఎక్కిలి సిద్దప్ప , బాసెట్టి శివరాం , కటుకంరాములు ప్రముఖులు గా పేర్కొనవచ్చును . ఆకాలమున సదాశివ పేట నివాసియగు కటుకం రాములు వితంతువగు భ్రమరాంబికాదేవిని వివాహమాడి సంఘసంస్కరణమును ఆచరణలో చూపించిన మహానుభావుడు.

యంగ్మెన్స్ ఆంధ్ర అసోసియేషన్ : హైద్రాబాదు లో క్రైస్తవులు యంగ్ మెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్ను స్థాపించి క్రైస్తవులలో ఐక్యతను , మత ప్రచారమును సాధించుచుండిరి . వెల్దుర్తి మాణిక్యరావు మనసున ఈ సంస్థ ప్రభావము చూపినది . వెంటనే యంగ్మెన్స్ ఆంధ్ర అసోసియేషన్ అను సంస్థను స్థాపించి కార్య దర్శిగా నుండి తెలుగు భాషా వృద్ధి తెలుగు వారి సాంఘిక జీవన పురోభివృద్ధికై అనేక విషయములను చర్చించెడివారు . మాణిక్యరావు గారు మెదకు జిల్లా వెల్దుర్తి గ్రామవాస్తవ్యుడు.

కమ్యూనిస్టు పోరాటం: ఈ పరిస్థితులలో ప్రజలకు అండగా నిల్చి , ప్రజా పోరాటముల ద్వారా ఫ్యూడల్ వ్యవస్థను రూపుమాపుటకు , రజాకార్ల దురంతాలకు వ్యతిరేకముగా సాయుధపోరాటానికి సన్నద్ధం చేసి నీ గోరి కర్తం కోడుకో - " నైజాం సర్కారోడా " అంటూ నైజాంరాజ్యంను అంతంచేయడానికి వంతంపూనిన వారు ఆనాటి కమ్యూనిస్టులు , ప్రజలలో బొర్డు నిత్యజీవన పోరాటాన్ని కొనసాగించి తమ పాటలద్వారా , మాటల ద్వారా ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని ప్రజ్వలింపజేసి , ప్రాణాలకు తెగించి పోరాటానికి ఆరాటపడిన వారు కమ్యునిస్టు యోధులు . అమాయకులైన ప్రజలకు ఆయుధాలను అందించి , వాటి వాడకం నేర్చి , గెరిల్లా యుద్ధంలో తీర్చిదిద్ది , అటు రజాకార్లను ఇటు నిజాం నవాబు సైన్యములను ముప్పతిప్పలు పెట్టి మూడు చెఱువుల వీళ్లు త్రాపుటకు కమ్మూనిస్టు సంస్థ ఆవిర్భవించినది . ఆ సంస్థ లో ప్రధముగణ్యులు రావి నారాయణరెడ్డి గారు . కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతగా రావి నారాయణరెడ్డి ప్రజాభిమానమును పొందిరి . బద్దం ఎల్లారెడ్డి , అముట్ల రాంచంద్రారెడ్డి , కమలాదేవి , రాజబహద్దూర్ గౌడ్ , మొదలగు వారు నిజాం రాజ్యంలో కమ్యూనిస్టులు నాయకత్వము వహించిరి . సంగారెడ్డి జిల్లాలో - కమ్యూనిస్టు నాయకుల్లో ప్రజాకవి మఖ్దుం మొహిమొద్దీన్ , గురువారెడ్డి , సంగ నారాయణరెడ్డి ఆవునూరి చారి , కేవల్ కిషన్ , ఎస్.బాల్ రెడ్డి , వై . గోపాల్ రెడ్డి, సి.హెచ్ . విఠల్ రెడ్డి , వంటి ప్రముఖులు అగ్రశ్రేణి నాయకులుగా ప్రజాభిమానములను పొందిరి . నిజాం రజాకార్ల దురంతలకు వ్యతిరేకముగా సంగారెడ్డి జిల్లా సాయుధ పోరాట విప్లవ కారులు చరిత్రలో విశిష్ట స్థానమును సంపాదించిరి . రజాకార్ల నుండి ప్రజలకు రక్షణ కల్పించుటలో తమ వంతు కర్తవ్యమును నిర్వహించిరి .

భూదానోద్యమం:

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత భూమిలేని నిరుపేదల కొరకు ఆచార్య వినోబా భావే భూదానోద్యమును చేపట్టిరి. దేశమంతట పర్యటించుచు భూస్వాముల నుండి తాను భూదానమునుగైకొనుచు, అక్కడే యున్న భూమిలేని నిరుపేదలకు అట్టి భూమిని పంపిణి చేయుటే భూదానోద్యమముగా ఆచార్యులు ప్రారంభించిరి . ఆచార్య వినోబాభావే గారి ఉద్యమమునకు మంచి స్పందన లభించింది . దేశంలో వారెక్కడ పర్యటించినను వేల కొలది ఎకరములు భూస్వాములు భూదానము గావించిరి .

చారిత్రక నిర్మాణాలు: జిల్లాలో పాలనను కొనసాగించిన వారు నిర్మించిన ప్రదేశాలు చారిత్రక కట్టడాలై ఆనాటి చరిత్రకు సజీవ సాక్ష్యాలై అలరారుతున్నాయి .

*1.*రాణి శంకరమ్మ కోట - బురుజులు*:* వీరనారి శంకరమ్మ నిర్మించిన గడికోట శంకరంపేట ప్రారంభంలోనే ఎత్తయిన గుట్టపై అద్భుతమైన శైలిలో ఉన్నది . ఈ రాతి కట్టడం లోపలకు చేరుకోవడానికి నాలుగువైపుల ద్వారాలున్నాయి . గడికోట నుండి గురుపాది గుట్టవరకు సొరంగమార్గముంది . గురుపాది గుట్టపైనే శివాలయం , మైసమ్మ ఆలయాలున్నాయి . యుద్ధానికి వెళ్ళే సమయంలో అమ్మవారిని దర్శించుకొనేవారట *!* సుమారు రెండున్నర కిలోమీటర్ల మేర విస్తరించినకోట శత్రుదుర్భేర్యమై నిల్చింది కోటను ఆనుకునే పెద్దచెరువు . చౌదరి చెరువులు త్రవ్వించారు . వీరత్వానికి చైతన్యానికి మారుపేరుగా నిలిచిన ఈకోటలో శంకరంపేట సంస్థానాధీశుల పాలన *375* సంవత్సరాలకు పైగా కొనసాగింది .

*2.*అందోలు బురుజులు*: 38* బురుజులతో నాలుగు గౌనిలతో , చుట్టూ కందకాలతో ఆందోలు *(* అందనోలు */* అందవోలు *)* సంస్థానం విలసిల్లింది . ఆందోలు ప్రవేశించగానే కన్పించే స్వాగత బురుజు నేటికీ చెక్కుచెదరక ఉండడం విశేషం *!* రాణి శంకరమ్మ ఉపయోగించిన ఫిరంగులు ఇక్కడున్నాయి . ఇక్కడి రంగనాథాలయం సుప్రసిద్ధమైంది .

*3.*పటాన్ చెరువు గుమ్మటాలు *:* గోలకొండను పరిపాలించిన మల్కిభరాముడనే పాలకుని వద్ద సామంతునిగా సేవలందించిన అమీర్ ఖాన్ భార్యల సమాధులే ఈ గుమ్మటాలు . మహ్మదీయ శిల్పకళా వైదుష్యానికి ప్రతీకగా నిలిచిన ఈ గుమ్మటాలు నేటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయి*.*

*4.* అల్లాదుర్గం *(* అల్లమదుర్గం *):* అల్లమప్రభువు ఈ గ్రామాన్ని నిర్మించాడు*.* గ్రామంలో ఏ యింటికి పునాది . తీసినా , బావులు తవ్వినా అనాటి అపురూప శిల్పాలు దర్శనమిస్తాయి . వేయి సంవత్సరాల నాటి వినాయక విగ్రహాలు , ప్రాణవట్టము , బసవన విగ్రహాలను పురావస్తుశాఖ స్వీకరించింది . ఊరికి తూర్పువైపున ఎత్తైన దిబ్బను పురావస్తుశాఖ వారు త్రవ్విచూస్తే నాలుగువైపులా నాలుగు మకరతోరణాలున్నట్లు కన్పించింది . భూగర్భంలో ఒక దేవాలయం కన్పించింది . ఈ గుడిగోడలపై చిత్రకళ అందరినీ అబ్బురపరుస్తుంది . ఒకవైపు సాధువు , మరోవైపు శివపార్వతుల చిత్రాలు ఆలయానికి మరింత అందం తెచ్చాయి*.*

*5.* జిల్లా జైలు*:* సంగారెడ్డి పట్టణంలోని అతిపురాతనమైన కట్టడం ఇది *! 220* సంవత్సరాల క్రితం మొదటి సాలార్జంగ్ నిర్మించిన రాతి కట్టడం . మొదట్లో దీనిని పాలనకువినియోగించి , ఆ తర్వాత జైలుగా ఉపయోగించారు . ప్రస్తుతం ప్రదర్శన వాడుతున్నారు .

*6.*సప్తప్రాకారయుత దుర్గం*:* ఈశ్వరాపురం *(* ఇస్మాయిలాఖాన్పేట *) :* గోలకొండ కోటకు కప్పం తరలించే సమయంలో విశ్రాంతి తీసుకోవడానికి నిర్మించుకున్న దుర్గమిది . బహుమనీ సుల్తాన్ దగ్గర ఇస్మాయిల్ ఖాన్ అనే జాగీర్దార్ ఈ ప్రాంతాన్ని జాగీరుగా పొంది కోటను నిర్మించాడు *.* ఈశ్వరాపురం అనే ఈ ప్రాంతం అప్పటి నుండి ఇస్మాయిల్ ఖాన్ పేటగా పిలువబడుతున్నది . పెద్దకోటముఖద్వారము ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉంది *.* ఇక్కడి భవానీ మరి ఆలయం భక్తుల కొంగు విరాజిల్లుతున్నది*.*

*7.*వస్తుప్రదర్శనశాల - కొండాపూర్*:* గౌతమీపుత్ర శాతకర్ణి పరిపాలించిన ప్రాంతమిది . ఇక్కడే తొలికథ విలసిల్లినది తొలిసారిగా తవ్వకాలు జరిపిన హెన్రీకౌన్సు *( 1900* సం తత్వశాస్త్రవేత్త అనేక విషయాల్ని వెలుగులోకి తెచ్చాడు. మధ్య శిలాయుగపు పనిముట్లు, నవీన శిలాయుగరాతిగొడ్డళ్ళు, మృణ్మయ పాత్రల అవశేషాలు లభించాయి. తర్వాత *1940–42* ప్రాంతంలో జరిపిన తవ్వకాల్లో బౌద్ధ స్తూపం, విహారం, మండపాలు, నేలమాళిగలు బయల్పడ్డాయి. క్రీ.శ. ఒకటో శతాబ్దం నాటి శిల్పఖండాలు నాణేలు పూసలు,మట్టిబొమ్మలు, వివిధ దేవతా మూర్తుల విగ్రహాలు వెలుగుచూశాయి. ఇక్కడ లభించిన వస్తువులను సమీకరించి ప్రదర్శనశాలలో భద్రపరిచారు. ఇప్పుడు అది కొండాపూర్ మ్యూజియంగా పిలువబడుతోంది.

సంగారెడ్డి జిల్లాలో శాసనాలు లభించిన శాసనాలు*:*

| శాసనాలు | ప్రాంతం | వివరాలు |
| --- | --- | --- |
| ఈదుల శాసనం | అల్లాదుర్గం | పశ్చిమచాళుక్య ప్రభువైన త్రిభువన మల్లుడు కీ.శ. *1084* లో వేయించాడు *.* |
| పటాన్ చెరువు శాసనం | పటాన్ చెరువు | పశ్చిమచాళుక్య ప్రభువైన త్రిభువన మల్లుడు కీ.శ. *108* లో వేయించాడు *.* |
| భూలోక మల్ల శాసనం | అల్లాదుర్గం | భూలోకమల్ల బిరుదాంకితుడైన మూడోసోమేశ్వరుడు *.* క్రీ.శ. *1300* లో వేయించాడు *.* |
| టేకుమళ్ళ శాసనం | టేక్మాల్ | ప్రతాపరుద్ర చక్రవర్తిచే క్రీ.శ *.1308* లో వేయబడింది |
| ముదిమాణిక్యం శాసనం | ముదిమాణిక్యం | ఈశ్వరుని పుత్రుడైన మాధవసూరి ఈశాసన రచయిత . భోగేశ్వరస్వామి లభించింది |
| తెల్లాపూర్ శాసనం | తెల్లాపూర్ | క్రీ.శ *.1417* లో రుద్రోజు సింగరాజు అనే శిల్పి ఈ శాసన కర్త *.* |

సంగారెడ్డి జిల్లా సాంస్కృతిక విశేషాలు:

సంగారెడ్డి జిల్లా అనేక మతాలకు చెందిన ఆలయాలతో ప్రసిద్ధి గాంచింది.  భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతున్న ఆలయాలు మరికొన్ని , బౌద్ధజైన మతాలను హిందూ మతంలో అంతర్భాగంగానే మమేకమై , ఇక్కడి ప్రజల విశ్వాసాన్ని చురగొన్నవి . కాకతీయుల కాలంనాటికి బౌద్ధ జైనాలు కనుమరుగై శైవవైష్ణవ మతాలు వ్యాప్తినిపొందాయి . శైవవైష్ణవ మతాల మధ్య సామరస్యనికి చిహ్నంగా ఇక్కడ వెలసిల్లిన త్రికూటేశ్వరాలయాలు సంగారెడ్డి ప్రాంతంలో గుర్తింపును పొందింది.

కానీ ముస్లీం పాలన కాలంలో ఆ ఆలయాలు ద్వంసానికి గురైనాయి. అయినా , నాటి ఆధ్యాత్మిక వైభవానికి పలు ఆలయాలు సజీవసాక్షాలై నిలిచి ఉన్నాయి . వ్యక్తికి , ప్రజలకు పారమార్థిక చింతనతో పాటు సామాజికమైన సర్దుబాటును , ఉత్సవాల సందర్భంగా ఆనందాన్ని ఇచ్చిన ఆలయాలు సంగారెడ్డి జిల్లాలోని కలవు.

ఇవి .

కేతకీ సంగమేశ్వరాలయం ( ఝరాసంగం ) :

శివశివా అంటూ మనసారా తలచుకుంటూ.. జలంతో అభిషేకించినా కోరిన కోర్కికలు తీర్చే భోళాశంకరుడు.. శివుడు. దేశ వ్యాప్తంగానే కాదు.. తెలుగు రాష్ట్రాల్లో కూడా అనేక ప్రాంతాల్లో కొండకోనల్లో వెలిశాడు. తాను ఉన్న చోటే పుణ్యక్షేత్రం అంటూ జంగమయ్య పూజలందుకుంటున్నాడు. అలాంటి శైవ క్షేత్రాల్లో ఒకటి ఝరాసంగం. ఇది తెలంగాణలో అతి ప్రాచీన శైవ క్షేత్రాల్లో ఒకటి. జహిరాబాద్ కు *16* కిలోమీటర్లు దూరంలో ఉన్న ఈ క్షేత్రంలో మహాదేవుడు కేతకీ సంగమేశ్వరుడుగా పూజలను అందుకుంటున్నాడు శివయ్య.

స్థల పురాణం:

ఝరాసంగ క్షేత్రంలో శివ లింగాన్ని సాక్షాత్తు బ్రహ్మదేవుడు ప్రతిష్టించినట్లు ఇక్కడి స్థల పురాణాల ద్వారా తెలుస్తోంది. కృత యుగంలో సూర్య వంశానికి చెందిన కృపేంద్ర భూపాలుడు అనే రాజు చర్మ వ్యాధితో బాధ పడుతూ ఉండేవాడు. తన వ్యాధి నివారణకు రాజు చేసిన ప్రయత్నం విఫలమయ్యింది. ఒకానొకప్పుడు రాజు ఈ ప్రాంతానికి వచ్చి నపుడు ఇక్కడున్న కేతకీ వనంలో ఉన్న నీటి గుండంలో స్నానం చేసినపుడు అతనికి పూర్తిగా స్వస్థత చేకూరిందట.అప్పటి నుండి దీనిని అమృతగుండం అని పిలుస్తున్నారు . కాశీనుంచి ఒక జలధార ప్రవాహఝరి వచ్చి ఇక్కడి గుండంలో కలుస్తుంది కాబట్టి ' ఝరాసంగం ' అనే పేరు వచ్చిందని ప్రతీతి . అదే రోజు రాత్రి రాజుకి సంగమేశ్వర స్వామి కలలో కనిపించి తానక్కడ ఉన్నానని, దానిని వెలికి తీసి ఆలయాన్ని నిర్మించమని ఆదేశించాడట. పరమేశ్వరుని ఆదేశం మేరకు రాజు స్వామికి ఆలయాన్ని కట్టించాడట. అక్కడున్న నీటి కుండాన్ని పుష్కరిణిగా మార్చి దానికి అష్ట తీర్థ మని, అమృత కుండంగా పేరు పెట్టినట్లు ఇక్కడి ఆదారాల ద్వారా అవగతమవుతోంది. గర్భాలయంలోకి చేరుకున్న భక్తులు శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి వారి దివ్య మంగళ లింగ రూపాన్ని దర్శించిన భక్తులు అపూర్వమైన ఆధ్యాత్మికానందానికి లోనవుతారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రతిసంవత్సరం ఉత్సవాలు జరుగుతాయి . జాతర కూడా బాగా ప్రసిద్ధిని పొందింది . ఇక్కడ గుండంలోని ఒక రంధ్రం వైపు ప్రసాదం లేదా దీపం పెడితే అవి కాశీకి చేరుతాయని భక్తుల నమ్మకం . జాతర సమయంలో *3-4* లక్షల జనం ఝరాసంగం చేరుకుంటారు . పల్లకిసేవ , అగ్నిగుండం , రథోత్సవం వంటి ప్రత్యేక పూజలు ఉత్సవాల సమయంలో జరుగుతాయి . విశేష సాంస్కృతిక కార్యక్రమాలతో అలరారే ఝరాసంగం జాతరను దర్శించడం ప్రత్యేకమైన అనుభూతినిస్తుంది .

ప్రచారంలో మరో పురాణ గాధ:

స్థల పురాణానికి సంబంధించి మరో పురాణ గాధ ఒకటి ప్రచారంలో ఉంది. పూర్వం కేతకీ అనే అప్సరస ఓ ముని శాపంతో కేతకీ మొగలి వనంగా మారిందట. దీంతో శాప విమోచనాన్ని కోరి ఆమె శివుడ్ని గురించి ఘోర తపస్సు చేయగా… ఆమె భక్తికి మెచ్చిన శివుడు ఇక్కడ బాన లింగ రూపంలో వెలిశాడట. ఆ కారణంగా ఆ స్వామి కేతకీ సంగమేశ్వర స్వామిగా పూజాధికాలు అందుకుంటున్నట్లు తెలుస్తోంది. అలాగే సృష్టి అనంతరం బ్రహ్మదేవుడు.. శివుడిని కేతకీ పుష్పాలతో ఆరాధించాడట. ఆ కారణంగా ఈ స్వామికి కేతకీసంగమేశ్వర స్వామి అనే పేరొచ్చిందంటారు.

ప్రధానాలయానికి వెనుక భాగంలో అమృత కుండం దర్శనమిస్తుంది. ఈ కుండంలో స్నానం చేసే వారి చర్మ రుగ్మతలన్నీ పోతాయని భక్తుల విశ్వాసం. అలాగే కాశీలోని గంగానదిలోని ఓ ఝర ఇక్కడ నీటికుండంలో అంతర్లీనంగా కలుస్తుందంటారు. ఆ కారణంగా ఈ క్షేత్రాన్ని దక్షిణ కాశీ అని కూడా పిలుస్తారు. ఈ ఆలయంలో ఏటా మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. వేలాది మంది భక్తులు పాల్గొనే ఈ ఉత్సవ శోభను స్వయంగా చూడాలే కానీ వర్ణింప శక్యం కాదు.

త్రికూటేశ్వరాలయం ( కల్పగూర్ ) : *11-12* శతాబ్దాల మధ్య కాకతీయులచే నిర్మించబడ్డ ఆలయం ఇది . త్రికూట పద్ధతిలో నిర్మించబడ్డ ఈ ఆలయ సముదాయంలో కాశీవిశ్వేశ్వర , వేణుగోపాల , అనంత పద్మనాభ స్వామి ఆలయాలు ఉన్నాయి . సంగారెడ్డికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ త్రికూటాలయంలో ఎనిమిది స్తంభాలతో ఉన్న మండపంలోని నంది విగ్రహం ఆకట్టుకొంటుంది . ఉత్తర దిశలో వేణుగోపాల స్వామి ఆలయం , పశ్చిమ దిశలో శయనించిన పద్మనాభస్వామి విగ్రహం గల ఆలయం , దక్షిణం వైపు కాశీవిశ్వేశ్వరా లయాలున్నాయి . త్రికూటాలయ శిఖరాలు ఇటుక సున్నంతో నిర్మించబడ్డవి . ఇవి అత్యంత ప్రసిద్ధినొందాయి . శివరాత్రి , కార్తీక పౌర్ణమి సందర్భంగా త్రికూటాలయంలో ప్రత్యేక పూజలు , ఉత్సవాలు నిర్వహించబడతాయి .

వీరభద్ర స్వామి దేవాలయం ( బొంతపల్లి ) :

శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి దేవాలయం తెలంగాణ రాష్ట్రం, మెదక్, జిన్నారం మండలం, బొంతపల్లి గ్రామంలో ఉంది. హైదరాబాద్-మెదక్ హైవేపై హైదరాబాద్ నుండి బొంతపల్లి *35* కి.మీ దూరంలో ఉంది మరియు ఆలయం హైవే నుండి *3* కి.మీ దూరంలో ఉంది. హైదరాబాద్ మరియు మెదక్ నలుమూలల నుండి చాలా మంది ఈ ఆలయాన్ని సందర్శిస్తారు. ప్రధానంగా ఆర్య వైశ్యులు ఈ ఆలయాన్ని సందర్శిస్తారు.

మంజీరా - ముచుకుందా నదుల మధ్య ప్రాంతం . బొంతవలె దట్టంగా అడవి వ్యాపించిన ప్రదేశం కాబట్టి ఈ ప్రాంతానికి బొంతపల్లి అనే పేరు సుస్థిరమైంది.

జిల్లాలో ప్రసిద్ద ఆలయాలలో ఒకటైన వీరభద్ర స్వామి ఆలయం కళ్యాణి చాళుక్యుల కాలంలో నిర్మితమైందని చరిత్రకారుల భావన . పురాణాల ప్రకారం, చాలా కాలం క్రితం బొంతపల్లిలో శ్రీ వీరభద్ర స్వామి చిన్న ఆలయం మాత్రమే ఉండేది . ఒక రాత్రి, ఒక గొర్రెల కాపరి ఈ ఆలయం గుండా వెళుతున్నప్పుడు, ఎవరో పిలుస్తున్నట్లు గుర్తించి, అతను వెనుదిరిగి, వీరభద్ర స్వామిని చూశాడు. అతను భయపడ్డాడు. ఆలయం ఉన్న ప్రదేశం తనకు నచ్చలేదని, దానిని వేరే ప్రదేశానికి మార్చాలని భగవంతుడు ఆ వ్యక్తికి చెప్పాడు. అందువల్ల, అతను అలసిపోయే వరకు తన భుజంపై మరొక ప్రదేశంలో పట్టుకోమని గొర్రెల కాపరిని కోరాడు. అలా కాపరి స్వామిని భుజాన వేసుకుని కొన్ని కిలోమీటర్లు నడిచి వచ్చి ఇక్కడ ఈ బొంతపల్లి దేవాలయంలో ఉంచాడు.

అప్పుడు ప్రభువు గొర్రెల కాపరిని ఇంటికి వెళ్ళమని కోరాడు, అతను తిరిగితే శిల్పంగా మారవచ్చు. ఫలితంగా గొర్రెల కాపరి వెళ్లిపోయాడు, కానీ అతను చాలా దూరం నడవడంతో, అతని ఉత్సాహం కారణంగా, అతను చుట్టూ తిరిగి మరియు విగ్రహంగా మారాడు. ఈ విగ్రహం గ్రామంలోనే ఉంది. అప్పుడు భగవంతుడు ఒక పూజారి మరియు గ్రామ నాయకులకు కలలో వచ్చాడు మరియు అదే స్థలంలో అతనికి ఆలయాన్ని నిర్మించాడు. ప్రస్తుతం, ఈ కొత్త ప్రదేశంలో ఒక పెద్ద ఆలయం ఉంది.

దేవాలయం ప్రధాన ద్వారానికి ఆగ్నేయం వైపున అగ్నిగుండం , గర్భాలయంలో భద్రకాళీ సమేత వీరభద్రస్వామి విగ్రహం , బయట ' వల్లుబండ ' ఉన్నాయి . కోరికలు తీర్చే వీరభద్రుని ఆలయం ప్రతిరోజు భక్తులతో కిటకిటలాడుతుంది . శివరాత్రి , కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు . వల్లుబండ చివర నిలబడి బండకున్న రెండు రంధ్రాల్లో బొటన వేళ్ళు పెట్టి కోరికలు కోరుకుంటారు . ఒకవేళ ఆ కోరిక తీరేదైతే బండ తిరుగుతుందని భక్తుల నమ్మకం . వీరశైవం విజృంభిస్తున్న తరుణంలో నిర్మించబడ్డ ఈ ఆలయం ఆధ్యాత్మికతకు నిలయంగా భాసిల్లుతూంది .

రామలింగేశ్వరాలయం *( నందికంది ) :*

తెలంగాణ ప్రాంతంలో క్రీస్తుకు పూర్వం నుంచే గొప్ప నాగరికత వర్ధిల్లిందనటానికి నేడు అడుగడుగునా చారిత్రక సాక్ష్యాలు కనిపిస్తున్నాయి. ఎన్నో రాజవంశాలు ఈ నేలపై తమ సుపరిపాలనా పాదముద్రలను వదిలివెళ్లాయి. అందుకు సంబంధించిన ఆనవాళ్లు శానసాల రూపంలో అనేకచోట్ల దర్శనమిస్తున్నాయి. అందులో ముఖ్యమైనవి కళ్యాణీ చాళుక్యులు వేయించిన నందికంది శాసనాలు. సంగారెడ్డికి కొద్దిదూరంలోనే ఉన్న నందికంది గ్రామంలోని రామలింగేశ్వర ఆలయంలో ఉన్న ఐదు శాసనాలు తెలంగాణ ప్రాచీన చరిత్రకు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. ఆ శాసనాలపై నిపుణ పాఠకులకోసం ప్రత్యేకం…

తెలంగాణను ప్రాచీనకాలంలో శాతవాహనులు, విష్ణుకుండినులు, బాదామి చాళుక్యులు, రాష్ట్రకూటులు తదితర రాజవంశాలు పరిపాలించాయి. రాష్ట్రకూటుల అనంతరం కళ్యాణిచాళుక్యులు క్రీ.శ. *973* నుంచి *1189* వరకు *(*రెండో తైలపుడు *(*అహవమల్ల *973-976)* మొదలు త్రిభువనమల్ల ఆరోవిక్రమాదిత్యుడు, నాలుగో సోమేశ్వరుని *(1182-1200)* వరకు*)* అంతకుముందు రెండో భీముడు, ఒకటో అయ్యన, నాలుగో విక్రమాదిత్యుడు పరిపాలించారు. ఇందులో మెతుకు సీమ ఒకటి. మెతుకు సీమకు పులాక రాష్ట్రమని *(*సంస్కృతనామం*)* పిలిచేవారని చరిత్ర చెబుతుంది. అస్మక, కొరవి, నాగ భూమి, కాసుల నాడ, మంజీరికా, గుల్షానాబాద్, మెతుకు సీమ, మెదకు ప్రస్తుతం మెదక్‌గా పేర్లు మారిన మెదక్ జిల్లాలోని నందికందిలో తెలంగాణ చరిత్రలోనే ప్రసిద్ధమైన ప్రముఖ రామలింగేశ్వరస్వామి *(*రామేశ్వరాలయం*)* ఆలయం ఉంది. ప్రాచీనకాలంలో నందికంది పేరు కిరియ కన్ది అని శాసన పాఠంలో ఉంది. ఈ ప్రాచీన ఆలయం సంగారెడ్డికి నైరుతిలో *16* కి.మీ. దూరం, హైదరాబాద్‌కు *63* కి.మీ.దూరంలో ఉంది.

చరిత్ర మొదటి శాసనం

-కళ్యాణి చాళుక్యరాజుల శిల్పశైలిలో ఈ మందిర నిర్మాణం జరిగింది. అయినా, ఇక్కడ ఉన్న శిలాశాసనం ప్రకారం ఈ ఆలయం క్రీ.శ. *10*వ శతాబ్దం అంతంలో, *11*వ శతాబ్దం ఆరంభంలో నిర్మితమైనట్టు తెలుస్తుంది. ధ్వజ స్తంభంపై ఉన్న శాసనాన్ని పరిశీలిస్తే రెండో తైలపుడు(అహవమల్ల) కాలంలోనే ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన జరిగినట్టు తెలుస్తుంది. రెండో తైలపుడు *973* నుంచి *996* వరకు *23* ఏండ్లు పరిపాలించాడు. అంతకుమందే చాలాకాలం క్రితం ఒకటో అయ్యన, నాలుగో విక్రమాదిత్యుని కంటే ముందే లింగ ప్రతిష్ఠాపన జరిగినట్టు చరిత్ర చెబుతుంది. శాసన పాఠంలో సంవత్సరం లేదు. కాబట్టి శాసనాన్ని అనుసరించి *10-11*వ శతాబ్దంగా గుర్తించాలి. ఎందుకంటే మిగతా కళ్యాణిచాళుక్యరాజుల శాసనాలు స్పష్టంగా ఉన్నాయి.

– రామలింగేశ్వరస్వామి దేవస్థానం ముందు భాగంలో ఉన్న శిలాశాసనంలో నాలుగు పక్కల శాసన పాఠంలో మహా మండలేశ్వరుడైన పంపపే నుంచి కోవూరు *(*నేటి కోహీర్ *)* అనే గ్రామాన్ని రామలింగేశ్వరునికి బహూకరించినట్టుగా పేర్కొన్నారు. కిరియకన్దిగా శాసన పాఠంలో ఉంది.

   

రెండో శాసనం

– సెలయేరు *(ఝరా= సంస్కృతంలో)* బావి వద్ద పక్కన గల నేలపై విలువైన మరో శాసనం ఉంది. ఈ శాసనం త్రిభువనమల్ల బిరుదాకింతుడు ఆరో విక్రమాదిత్యుడి పరిపాలన కాలం *1086* కాలం నాటిదని ఉంది. మండపం కుడిభాగంలోని ప్రవేశ ద్వారం పునాది శిలపై తాతయ్య గారి డింభుని పేరు ఉంది. వీరి ఉనికి *11*వ శతాబ్దం నాటిదని తెలుస్తున్నది. మండప ప్రవేశ ద్వారంలో నందీశ్వరుని పెద్ద విగ్రహం ఉంది. అంతేకాక, మరో శాసనం కూడా ఉన్నదని, అది నందికంది- పెద్దాపూర్ గ్రామ శివారుల్లో వరిపొలంలో ఉన్నదని చరిత్రకాంశం. ఈ దేవస్థానంలోని ఒక శిల్పంలో ఎక్కడా లేనటువంటి బ్రహ్మ శిల్పాన్ని సుందరంగా చెక్కారు. బ్రహ్మ పద్మాసనంలో కూర్చొని అభయ హస్తంతో మూడు ముఖాలతోనూ అంటే నాలుగో ముఖం వెనుక భాగంలో ఉంటుంది. నాలుగు చేతులతోనూ చెక్కారు. కిరీటం కూడా ఉంది.

– ప్రాచీన రామలింగేశ్వర స్వామి *(రామేశ్వరాలయం)* దేవస్థానం భూప్రణాళిక నక్షత్ర, తామరపుష్పాల ఆకారం, గర్భగుడి నవరంగ మండపం చతుర్థ నాలుగు శిలా స్తంభాలతో నిర్మితమై ఉంది. నాలుగు పక్క శాసనభాగాలతో ఒకవైపు శివలింగం నంది-చంద్రున్ని, మరోవైపు కాళికాఅమ్మవారు అభయమిస్తున్నట్టు ఒకవైపు ముగ్గుర్ని శిల్పాలుగా చెక్కారు. పైభాగంలో ధర్మచక్రాన్ని కళ్యాణిచాళుక్య రాజుల రాజముద్రికను చెక్కారు. ద్వీప ధ్వజస్తంభ శాసనం కాక దేవాలయ వెనుకభాగంలో కళ్యాణిచాళుక్య రాజుల శిల్పాలు, నాగశిల్పాలు, శివలింగం శిల్పాలు ప్రతిష్ఠించారు.

ఒకటో శాసనం

జినకంభ మలిసిద కడబాదల సాసనంగే దంబరది.

సినాసదట వసుధా కావోవమ

– – – – లో క రంజను రాగధీ….

గత – – – బడె బడిసి బిట్ట

అం – – – కగంన్వర – – – వెత్తెసె

ళ – – – రొం కడిసె తరుళ్ల బ

ఇన్తి సమస్త లోక కట్చి వ

న్తి గ ఆహవమల్లను శ్రీ సామ

న్త నిరిబాడ శ్రీ రిపు చాళుక్య

తాన్తక నుడి కాన్త దొళొకు

భిక్యతా నటి యోసూమ నృపాళన

రాజమం సామస్త నుడి తొడితా

– – – మి బడనుటి

రెండో శాసనం

స్వస్తి సకవశ…….. యా

నంద సంవత్సరద ఉత్తరా

యణద సంక్రాన్తి ము……

బృహస్పతి వారదండు

స్వస్తి సమస్త రాజ్యశ్రీ

ప్రధ్వీ వల్లభ మహారా

జాధిరాజ పరమేశ్వరం

పరమ భట్టారకం సత్యాశ్ర

యకుళతిళక (ం) చాళుక్యా

భరణం శ్రీమద్విక్రమాది

త్యదేవరు సుఖ సంకథావి

నూదదిం రాజ్యంగెయ్యుత్తువిరె

స్వస్తి సమధిగత ప… మ

హాశబ్ద మహామణ్డళేశ్వరం

సుభట నారాయణం కీ…… విళా

సంశ్రీ మత్సంప పెమ్మా….. నడిగుళు

కిటియ కన్ది వక్షాణి దేవరిగె

శ్రీపాదం గళం కట్చి నామేశ్వర

దేవరిగె కోవూర నెరడుం భోగముం

మసవ్వా…భ్యనర్త సిద్ధి యాగి కోట్టర్

ప్రభు బయ్యనయ్యనుం మార

జయ్యనుం మాడికెబ్బె వుం ముక్క

ణయ్యంగె పుణ్య వక్కెన్దు త

మ్మ భట్ట సామ్యద తేజ వృత్తియం

శ్రీమత్పంప పెమ్మా….. నడిగళ్ భూ

సురదోళు వక్షాణ దేవరి *(గె)*

కాలుగఱ్చి కోట్టరు ఇన్తి

శ్రీపంప రుసరుం బ్రభు బు

య్యణయ్యను మాడిద ధ

మ…. మాచన్ద్ర స్థాయి శా

సనం॥ అయ్యత్తుత

పోధనరు విద్యాగమం

*(-)* యి వదరిగె గ్రాసం న

సువుదు॥గనద్రబ్య

కొదుకోణ్డుదం బుదు

బ్రహ్మ చాయ్య…… నాంచాయ్య….

వనడ సుడ

మూడో శాసనం

శ్రీమత్ భటారర చండిసె

ట్టియ మగనుబ *(సవ)*

నాయక సిల గ యని ఔ

– డుసగ్గ… –

నాలుగో శాసనం

శ్రీమతు అళియ నావ సెట్టియ మగల కు మణ…. స్వగ్గం క్కె సంద॥

స్వస్తి శ్రీమచ్చాళుక్య విక్రమదగం సెయక్రో

ధన సంవత్సరద మాసు

దమానాస్య సోమవా

రదందు కిఱియకన్ది

య – – – – – సకళమా

డి బిజనకెలుయ దిద

……. సరయున్తాకెఱె….

కొట్ట బిట్టరు ఈ ధమ్మ…. ద

– సామ్యకా

మొదదలి ఇదనా

వా నున్చాప్ప

వారణాసి

యోళు బ్రాహ్మణరు

-శ్రీశ్రీశ్రీశ్రీ

సప్తప్రాకారయుత దుర్గాదేవి ఆలయం *( ఇస్మాయిల్ పేట) :* బహమనీ సుల్తానుల నుండి ఇస్మాయిల్ అనే జాగీర్దార్ జాగీరుగా పొందిన ప్రాంతమిది . చెక్కు చెదరని పెద్ద కోట ఉన్నది . వాయవ్యమూలన శివమ్మ దేవత అనే గ్రామదేవత ఆలయం ఉంది . సద్గురు మదనానందస్వాల వారి సంకల్పంతో గుడి మధ్య భాగంలో సప్తప్రాకారయుత దుర్గామాత ఆలయం నిర్మించబడింది . ఆలయంలో / అమ్మవారి విగ్రహం *12* అడుగుల ఎత్తుతో తేజోమయంగా ఉంటుంది . శాక్తేయ సంప్రదాయంలో పూజాదికాలు నిర్వహించబడతాయి . ప్రతి సంవత్సరం విజయదశమి సందర్భంగా నవరాత్రోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి .

జోగినాథ ఆలయం *( జోగిపేట ) :* క్రీ.శ || *1515-1560* మధ్యకాలంలో అల్లమరెడ్డి చౌదరి, రామజోగి అనుగ్రహంతో ఒక శివలింగాన్ని ప్రతిష్ఠించి ఆలింగానికి జోగినాథుడు అని నామకరణం చేశాడట . జైన జోగులు *(* యోగులు *)* నివసించుటచే యీ ప్రాంతానికి జోగిపేట అనే పేరు వచ్చింది . జైన జోగులను పంపివేసి ఇక్కడ శివలింగాన్ని నిర్మించారని సురవరం ప్రతాపరెడ్డి ఆంధ్రుల సాంఘిక చరిత్రలో పేర్కొన్నారు . జోగి నాథుని ఆలయంలో చైత్రమాసంలో ఉత్సవాలు జరుగుతాయి . స్వామివారి కల్యాణం , రథోత్సవం , అగ్నిగుండం , లంకాదహనం తదితర కార్యక్రమాలుంటాయి . ఉత్సవాల చివరి రోజున రథోత్సవం కన్నుల పండువగా జరుగుతుంది . రాష్ట్రంలో అతి పెద్దదైన లోహ రథం ఉండడం నాథ స్వామి రథోత్సవానికి మరింత విశిష్ఠతను అందించింది.

ఆదినారాయణ స్వామి ఆలయం *(* కొడకంచి *) :* దాదాపు *500* ఏళ్ళ క్రితం అప్పటి జాగీర్దార్ రామోజీరావు చేత నిర్మించబడ్డ ఆలయం ఇది . *'* కంచికి వెళ్ళకున్నా సరే *!* కొడకంచిని చూస్తే చాలు *'* అన్నంత కీర్తిని పొందిందీ గుడి . ప్రకృతి రామణీయకతలో ఆహ్లాదకరమైన వాతావరణంలో నెలకొన్న ఈ ఆలయంలో ఆదినారాయణస్వామి ప్రధాన దైవం . ఈ క్షేత్రంలోని బంగారు బల్లి , వెండిబల్లి చూపరులను అమితంగా ఆకర్షిస్తాయి . ప్రతిసంవత్సరం సంక్రాంతికి ఇక్కడ విశేషమైన పూజలు - ఉత్సవాలు జరుగుతాయి.

నల్లపోచమ్మ దేవాలయం *(* బోరంచ*):*

బోరంచలో ఉన్న నల్లపోచమ్మ ఆలయానికి రెండుమూడు వందల సంవత్సరాల చరిత్ర ఉంది . అమ్మవారికి బలులివ్వడం ఇక్కడి సంప్రదాయం . మన రాష్ట్రమేకాదు కర్ణాటక , మహారాష్ట్ర ప్రాంతాల నుండి విశేషంగా భక్తులు దర్శించుకుంటారు . బోరంచలోనే అమ్మవారి ఆలయం దగ్గరి చెట్టు క్రింద వేంకటేశ్వరుడు స్వయంభువుగా వెలసినట్లు కథనం.

చల్లగిరి శ్రీలక్ష్మీ వేంకటేశ్వరాలయం *(* కడ్పల్ *) :* కల్హేర్ మండలం కడ్పల్ ప్రాంతంలో చల్లగిరి గుట్టలో గురు మహారాజ్ గారిచేత ప్రతిష్ఠ చేయబడ్డ ఆలయమిది . ఒక ఆవు గురువుగారికి వేంకటేశ్వరస్వామి దర్శనాన్ని కల్పించిందని ఐతిహ్యం . ఆ ప్రాంతం అంతటా చల్లని గాలులతో మెరిసే రాళ్ళతో ఉంటుంది గనుక చల్లగిరి అయిందని ప్రతీతి .

రాచన్నస్వామి దేవాలయం *(* బడంపేట *) :* కోహీర్ మండలంలోని బడంపేట గ్రామంలో పచ్చని ప్రకృతిలో భక్తుల పాలిటి కల్పతరువైన రాచన్న స్వామి నెలవై ఉన్నాడు . ఈ గ్రామనివాసి అయిన రాచన్న . రాయచూర్ లోని శ్రీ రాచన్నప్రభుస్వామి వద్దకు ప్రతి సంవత్సరం శివరాత్రి వెళ్ళివచ్చేవాడట . ఒకసారి బంధుమిత్రులతో రాయచూర్ వెళ్ళగా ఒక బాలుడు తప్పిపోయి *15* రోజులకు కన్పించాడట . ఆ బాలుడు రాచన్న ఒడిలో సృష్టించిన లింగమే ఇక్కడి ప్రధాన దైవం . శివరాత్రి సందర్భంగా రాచన్నస్వామి ఆలయానికి మహారాష్ట్ర కర్ణాటక నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారు . స్వామిని దర్శించుకుంటారు . ఫాల్గుణ పంచమి నుండి సప్తమి వరకు మూడురోజులు ఇక్కడ జాతర , ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి.

జీవన్ముక్త ఆలయం *( అంతారం ) :* మునిపల్లి మండలం అంతారం గ్రామంలో వెలసిన జీవన్ముక్త మహారాజ్ గారు . ప్రతిష్ఠించిన రుక్మిణి , పాండురంగ విగ్రహాలు ఇక్కడ ప్రధానదైవాలు , మహరాజ్ ర తమ యోగశక్తి చేత అనేక మహిమలు చూపి అక్కడే కైవల్యం పొందారట . వారి సమాధులు కూడా అక్కడే ఉన్నాయి . కార్తీక మాసంలో ఉత్సవాలు , జాతర , రథోత్సవం జరుగుతాయి.

మల్లికార్జున స్వామి ఆలయం *( బీరంగూడ ) :* రెండో శ్రీశైలంగా పేరొందిన ఆలయమిది . అమీన్పూర్ మండలం బీరంగూడ గుట్టపై గల ఈ ఆలయం *13* వ శతాబ్ది కాలం నాటిదని అంచనా . భృగుమహర్షి తపస్సు చేసిన ప్రాంతమిది . గతంలో ఇక్కడ పెద్ద వీరభద్ర స్వామి విగ్రహం ఉండేదట , రబీరప్ప అని పిలిచేవారట . దాని ఆధారంగానే ఈ ప్రాంతం బీరంగూడ అయిందని ప్రతీతి . శివరాత్రి సందర్భంగా వారం రోజులపాటు బ్రహ్మోత్సవాలు , జాతర జరుగుతాయి .

చిస్తీ దర్గా *( వట్పల్లి ) :* వెంకటకాజా అనే అతడు అజ్మీర్కు వెళ్ళి దీక్ష - ఉపదేశం పొంది తిరిగి వచ్చి వట్పల్లిలో దర్గానెలకొల్పాడు . హిందూ ముస్లింలకు ఈ దర్గా పవిత్ర స్థలమై విరాజిల్లి , మతసామరస్యానికి ప్రతీకగా నిలిచింది . వట్పల్లి చిస్తీ దర్గా వద్ద మహాశివరాత్రికి పెద్ద జాతర జరుగుతుంది . సంగారెడ్డి జిల్లా కేంద్రానికి *60* కిలోమీటర్ల దూరంలో గల ఈ దర్గాను స్థానిక హిందూ ముస్లింలే కాక కర్ణాటక , మహారాష్ట్ర ప్రాంత ప్రజలు గూడా దర్శించుకోవడం విశేషం.

వరసిద్ధి వినాయక్షేత్రం గణేశగడ్డ *( కవలంపేట ) :* అత్యంత పురాతనమైన వినాయక విగ్రహంతో అలరారే ఈ దేవాలయం భక్తుల కొంగుబంగారం , ప్రతిమంగళవారం *108* ప్రదక్షిణాలు ఆచరిస్తే కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢవిశ్వాసం . ఇక్కడి విగ్రహం రోజురోజుకు పెరుగుతుందని గుర్తించారు .

వైకుంఠపురం *( సంగారెడ్డి ) : 16* అడుగుల ఎత్తైన వేంకటేశ్వరుని విగ్రహం ఉన్న ఈ దేవాలయం తిరుపతిని తలపిస్తుంది . సంగారెడ్డి పట్టణంలోని ఈ క్షేత్రం అద్భుత కట్టడంగా నిలిచింది . తిరుపతి గోపురాన్ని ప్రతిబింబించేలా ప్రధాన ఆలయ గోపురం ఉండటం ఇక్కడి విశేషం . కోనేరు , గోశాల , నిత్యాన్నదాన సత్రంతో విలసిల్లిన వైకుంఠపురాన్ని దర్శించడం గొప్ప అనుభూతినిస్తుంది.

శనీశ్వరాలయం *( ఎర్దనూరు ) :* ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా *20* అడుగుల శనీశ్వరుని విగ్రహంతో నెలకొన్న ఈ క్షేత్రం ఇప్పుడిప్పుడే సమాజానికి పరిచయమౌతుంది . రానున్న కాలంలో గొప్ప క్షేత్రమై నిలుస్తుంది.

## పర్యాటక స్థలాలు

జిల్లాలోని దేవాలయాలన్నీ పర్యాటక స్థలాలుగా భాసిల్లుతున్న , ప్రత్యేకించి వినోదం కోసమో ఆనందం కోసమో దర్శించే స్థలాలనే ఈ విభాగంలో పేర్కొనవలసి వస్తున్నది . సంగారెడ్డి జిల్లాలోని పర్యాటక స్థలాల్లో కొన్ని చరిత్రకు అద్దంపట్టేవి , మరికొన్ని ప్రకృతికి ఆలవాలమైనవి .

అవి ....

సింగూరు ప్రాజెక్టు *( సింగూరు ) :* మంజీరా నదిపై సింగూరు వద్ద నిర్మించబడింది కాబట్టి సింగూరు ప్రాజెక్టుగా పిలుస్తున్నాం *. 1998* లో ఈ ప్రాజెక్టు పూర్తయింది . దీని నీటి విలువసామర్థ్యం *29* టియంసీలు . త్రాగునీరును అందించడం ప్రధాన లక్ష్యంగా ఏర్పాటైన ఈ ప్రాజెక్టు వ్యవసాయానికి , మత్స్యపరిశ్రమకు ఇతోధికంగా తోడ్పడుతుంది . ప్రాజెక్టుద్వారా జలవిద్యుత్తు ఉత్పత్తికావడం విశేషం . ప్రాజెక్టును ఆనుకొని దిగువన పార్క్ , ఆహ్లాదకరవాతావరణం అమిత ఆనందాన్నిస్తుంది . సింగూరు డ్యాం మధ్యలో గల కొండ అనేక రకాల మొసళ్ళకు ఆలవాలం . గేట్లు ఎత్తినప్పుడు సింగూరును దర్శించడం మైమరచిపోయే అనుభూతి .

మంజీరా వన్యప్రాణి అభయారణ్యం *( కల్పగూరు ) :* జిల్లా కేంద్ర సంగారెడ్డికి ఐదు కిలోమీటర్ల దూరంలో మంజీరా బ్యారేజీల మధ్య రెండువేల హెక్టార్లలో మంజీరా వన్యప్రాణి అభయారణ్యం విస్తరించి ఉంది . *36* కిలోమీటర్ల పొడవు *600-800* మీటర్ల వెడల్పుతో గల ఈ అభయారణ్యంలో తొమ్మిది ద్వీపాలున్నాయి . వీటిలో పుట్టగడ్డ , బాపనిగడ్డ , కరణంగడ్డ , సంగంగడ్డ , అనే ద్వీపాలు ప్రత్యేకతను సంతరించుకొన్నవి . పక్షుల ప్రత్యుత్పత్తికి వాటి నివాసానికి ఆలవాలమైన వసతులుండడం వల్ల వివిధ రకాల పక్షులు ఇక్కడికి వలస వస్తుంటాయి . వీటికి అవసరమైన తుమ్మ , సుబాబుల్ , అసోమియా తీగచెట్టు అనేకం ఇక్కడ ఉన్నాయి , ద్వీపాలచుట్టూ గల నీళ్ళలో ఫిష్టియా , హైడ్రిల్లా , గుర్రపుడెక్క పబ్లిస్నేరియా మొదలైన నీటి మొక్కలున్నాయి . ఈ అభయారణ్యానికి సైనీరియా , హిమాలయ ప్రాంతం నుండి ప్రతియేటా జనవరి - మార్చి నెలలమధ్య వివిధ రకాలైన పక్షులు వలస వస్తాయి . వీటిలో పేయింటెడ్ స్మార్ట్ ఓపెన్ బిలాస్మార్ట్ , స్పూన్బిల్స్ , కోంబుడక్స్ , కాటనీల్స్ , రెడ్క్సెడ్ , కామన్ పోచర్డ్స్ , గ్రేపెలికాన్ , బ్రహ్మణి డన్ , బ్రౌన్ మెడెడ్ గుల్స్ , మరియర్ , స్యాలోస్ వంటి రకాలైన వివిధ జాతుల పక్షులు ఈ అభయారణ్యానికి రావడం విశేషం . ఇక్కడి నీళ్ళలో కొన్ని వందల సంఖ్యలో మగ్గిరాతి మొసళ్ళు ఉండడం ఇక్కడి ప్రత్యేకత , ఇక్కడ మొసళ్ళ ప్రత్యుత్పత్తి కేంద్రం కూడా ప్రారంభించబడింది . ఈ అభయారణ్యంలో సందర్శకుల సౌకర్యార్థం మంజీరా బ్యారేజీ వద్ద ఒక పర్యావరణ విద్యాకేంద్రాన్ని ఏర్పరచారు . వివిధ పుస్తకాలతో గ్రంథాలయం , అందమైన పూలచెట్లుగల అహ్లాదకరమైన ఉద్యానవనం ఉంది . పక్షులకు మొసళ్ళకు నివాస స్థలమైన ఈ ప్రకృతి ప్రాంతం ప్రజలకు ఆనందాన్నీ ఆహ్లాదాన్ని పంచుతూ చక్కని పర్యాటక కేంద్రంగా భాసిల్లుతోంది.

పురావస్తు ప్రదర్శన శాల *( కొండాపూర్ ) : TOP* మీపుత్ర శాతకర్ణి పరిపాలించిన ఈ ప్రాంతం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంది . ఇక్కడ ప్రాచీన నివేశన స్థలాలపై విస్తరించిన మట్టిదిబ్బను తొలిసారిగా - ' హెన్రీకౌన్స్ ' అనే పురాతత్వ శాస్త్రవేత్త *1900* సంవత్సరంలో తవ్విచూశాడు . సూక్ష్మ శిలాయుగపు పనిముట్లు , పనిముట్లు తయారీకి చెందిన వస్తువులు , మృణ్మయ పాత్రలు , రాతిగొడ్డళ్ళు లభించాయి . *1942* వ సంవత్సరంలో పురాతత్వ శాఖవారు కొండాపూర్ , తేర్పోల్ గ్రామాల మధ్య తవ్వకాలు జరుపగా కాల్చిన ఇటుక , సున్నంతో చేసిన కట్టడాలు వెలుగుచూశాయి . బౌద్ధస్తూపాలు , బౌద్ధవిహారాలు , నేలమాళిగలు , లోహపాత్రలు , నాణేలు , మట్టి , పింగాణి పూసలు , వివిధ ఆకృతులు లభించాయి . వాటన్నిటిని భద్రపర్చి సందర్శకుల కోసం ఉంచినదే పురావస్తు ప్రదర్శనశాల . ఇది మానసిక వికాసంతో పాటు పరిశోధకులకు మార్గదర్శిగా ఉపయోగపడుతున్నది .

## జాతరలు

సంగారెడ్డి జిల్లా ఆలయాలకు నెలవు , అయినా జాతరలు మాత్రం ఒకటి . రెండుచోట్ల జరుగుతాయి . భక్తులకు ఆధ్యాత్మకత ఆనందంతో పాటు , సంతోషాన్ని అందిస్తాయి . వయోభేదం లేకుండా అందరికి ఉత్సాహాన్ని ఇనుమడింపజేసే జాతరలివే .

ఝురాసంగం జాతర *:* ఝురాసంగంలోని కేతకీ సంగమేశ్వరాలయం వద్ద ప్రతి సంవత్సరం శివరాత్రి సందర్భంగా జాతర జరుగుతుంది . ఈ జాతరకు *2-3* లక్షల మంది భక్తులు రావటం విశేషం . దక్షిణకాశీగా పేరొందిన ఝురాసంగంలో జాతర సందర్భంగా కుంకుమసేవ , పల్లకీసేవ , గరుడసేవ , అగ్ని గుండం , రథోత్సవాలు , కళ్యాణాలు జరుగుతాయి . సంగారెడ్డి జిల్లాలో జరిగే అతి పెద్ద జాతర ఇది.

రాచన్న స్వామి జాతర : బడంపేట్లోని రాచన్న స్వామి దేవస్థానంలో ప్రతియేటా ఫాల్గుణ శుద్ధ షష్ఠి సందర్భంగా జాతర జరుగుతుంది . ప్రత్యేకపూజలు , అగ్ని గండం , పిల్లలకోసం వినోదపు ఏర్పాట్లు తదితరాంశాలతో జరిగే ఈ జాతర భక్తులకు ఆనందాన్నిస్తుంది.

## సంస్కృతి :

శాతవాహనుల కాలం నుండి నేటివరకు ఇక్కడి ప్రజల జీవనశైలి ఇక్కడి సంస్కృతికి దర్పణం పట్టింది . జిల్లాలో అనేక పరిశ్రమలు ఉండడం మూలంగా అన్ని రాష్ట్రాల ప్రజలు ఇక్కడ కార్మికులుగా కనిపిస్తారు . భారతదేశం ఇక్కడ దర్శనమిచ్చినా ఇక్కడి ప్రజలకంటూ ప్రత్యేకమైన సంస్కృతి ఉన్నది .

వస్త్రధారణ : పురుషులు ప్యాంటు , షర్టు , వృద్ధులైతే ధోతి , అంగీ ధరిస్తారు . స్త్రీలు చీరలు ,చుడీదార్ , పంజాబీడ్రెస్సులు ధరించడం విశేషం. బాలబాలికలను అధునాతన వస్త్రాలంకరణలో చూసి మురిసిపోవడం తల్లిదండ్రులకు ఆనందదాయకమే

భాష: తెలుగు వారు తెలుగులో , మహ్మదీయులు ఉర్దూలో మాట్లాడుతారు . జహీరాబాద్ ప్రాంతంలో కన్నడ భాషలో వ్యవహరించడం సహజం . మహారాష్ట్ర, బీహార్ , బెంగాల్ నుండి వలస వచ్చిన వారు ఎక్కువగా పటాన్ చెరువు , ఇస్నాపూర్ , జిన్నారం , తదితర ప్రాంతాల్లో నివసించడం మూలంగా ఆయా భాషల వ్యవహారం కూడా జిల్లాలో కన్పిస్తుంది .

పండుగలు : దసరా , దీపావళి , ఉగాది , సంక్రాంతి , వినాయక చవితి తదితర పండుగలు హిందువులు జరుపుకొంటారు . ముస్లింలు బక్రీద్ , రంజాన్లను , క్రైస్తవులు క్రిస్టమస్ , ఈస్టర్ పండుగను జరుపుకొంటారు . మతసామరస్యంతో పండుగలను నిర్వహించుకోవడం ఇక్కడి ప్రజల ప్రత్యేకత .

జీవన విధానం : ప్రజలు కలసి మెలసి జీవిస్తారు . వ్యక్తిగత గౌరవాన్ని ఇస్తూ సామాజిక గౌరవాన్ని పెంపొందించడంలో పరస్పరం సహాయ పడుతుంటారు . వారి వారి ఆచారాలను , సామాజిక వర్గాలను బట్టి శాకాహారులు , మాంసాహారులుగా విభజితమై ఉన్నారు . ధార్మిక సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబర్చే ఇక్కడి ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి మెలిసి నివసిస్తారు .

Tara Government College, Sangareddy.
(Autonomous)
(Re-Accredited with 'B' by NAAC)
Affiliated to Osmania University- Hyderabad

# History of Medak and Historical architecture

**Submitted by the Students of BA 3rd year**

K.Brahman- 6058-19-129-527
K.Anil- 6058-19-129-529
K.Vasanth Kumar-6058-19-129-531
K.Sravani- 6058-19-129-533
L.Nitish Kumar- 6058-19-129-536
M.Rakadh- 6058-19-129-537

Tara Government college(A)
Sanga Reddy (Sangareddy dist)

Guided by
L.Vinodha, MA.,(Ph.D)
Lecture in History,
Department of History
Tara Government College(A)

**Sanga Reddy (Sangareddy Dist.**

# DECLARATION

**We hereby declare that the student study project entitled "**History of Medak & Historical architecture **" IS**

**- submitted by the students of BA 3rd Year, Tara Government Degree and PG college, Sanga Reddy. This original project work has been carried under the supervision and guidance of L.Vinodha Faculty of History , Tara Government Degree and PG college,**

**K.Brahman- 6058-19-129-527**
**K.Anil- 6058-19-129-529**
**K.Vasanth Kumar-6058-19-129-531**
**K.Sravani- 6058-19-129-533**
**L.Nitish Kumar- 6058-19-129-536**
**M.Rakadh- 6058-19-129-537**

**Tara Government College(A)**
**Sanga Reddy (Sangareddy dist)**

**Place :** Sangareddy
**Date :** 12-07-2022

**References:**


*"Medak Seema Vignana Sarvaswam"* **:Sastrula Raghunata Sharma M.A.**

*"Telanganalo Satavahana varasathwam"* **: Emani Shivanagireddy.**

*"Methukuseema Manikyam"* **– Rani Shankaramma: S.M.Panraao.**

*"Sanagreddy Jilla Sahitya Charitra"* **– Avusula Banuprakash**

# Acknowledgements

**We would like to express our sincere thanks to Sri Praveena, Principal, Tara Government College (A), Sangareddy and L.Vinodha Lecturer in History, Tara Government College(A), Sangareddy for allowing and guiding us to complete this project .**

**We would also like to sincerely thank all the resource persons for their guidance.**
**We express our special thanks to all the faculty of Tara Government Degree and PG college, Sangareddy, for their encouragement,and support.**
**We also thank all the non -teaching staff of Tara Government Degree and PG College, Sangareddy.**
**We also extend my love to all my family members and friends.**

Tara Government Degree & PG College
Sangareddy (Sangareddy dist)

# CERTIFICATE

**This is to certify that the Student Study Project titled "History of Medak & Historical architecture" is a Bonafide record done by the BA 3rd Year students of this college and this project has not previously formed the basis for the award of any other degree, diploma, associate ship, or any other title thereof in any college or university.**

**L.Vinodha MA., (Ph.D).**
**Lecturer in History,**
**Department of History,**
**Tara Government College(A)**

**Sangareddy (Sangareddy Dist)**

**Place**: Sangareddy
**Date**: 12.07.2022.

# Titles of the Project

## History of Medak and Historical architecture

**ఈ ప్రాజెక్ట్ కు స్ఫూర్తి:**

మేము మా బి.ఏ మూడవ సంవత్సరం చరిత్ర క్లాసులలో మెదక్ చరిత్ర గురించి చదువుతున్నప్పుడు మెదక్ లోని అందమైన చర్చి మరియు కోటల ద్వారా మరిన్నో విషయాలను తెలుసుకొని దీని ద్వారా మేము స్ఫూర్తి పొందాము.

**పరిశోధన పద్ధతి :-**

మాకు  ఇచ్చినటువంటి ప్రాజెక్టు మెదక్ జిల్లా చరిత్ర ఈ ప్రాజెక్ట్ చేయడానికి ప్రణాళికలు మేము సిద్ధం చేసుకున్నాము ఆ ప్రణాళిక ప్రకారం మేము మెదక్ జిల్లా ప్రాజెక్ట్ పూర్తిచేసాం ఈ యొక్క ప్రాజెక్టుకి మేము ఉపయోగించిన పద్ధతి ప్రధానంగా చారిత్రక పద్ధతి దీన్ని  ద్వార మెదక్ జిల్లా చరిత్రని తెలుసుకోవడం జరిగింది దీన్ని ఆధారంగానే ఆ జిల్లా యెక్క పూర్వ నామము సిద్దాపురం అని తెలుసుకున్నాం అంతేకాకుండా కాకతీయుల కాలంలో ఉచ్ఛస్థితిలో ఉండేది ఈ జిల్లానే మరో పేరుగా అంటే మెతుకుసీమ గా పిలవడం జరిగింది.

1830సంవత్సరకాలంలో కాశీయాత్ర లో భాగంగా జిల్లాలోని పలు గ్రామాల్లో పట్టణ మాజిలి చేస్తూ ప్రయాణించిన యాత్ర చరిత్ర కారుడు ఏనుగులవీలాస్యమయ్యా ఆ కాలం నాటి ప్రాంతపు స్థితి గతులు ఎలా ఉండేవో వ్యాఖ్యానించారు.

మెదక్ జిల్లాలో కాకతీయ రాజులైనటువంటి ప్రతాపరుద్రుడు కాలంలో మెదక్ దుర్గం నిర్మింంసీజడం జరిగింది అని తెలుసుకోవడం జరిగింది ఈ దుర్గం అత్యంత పేరుగాంచిన కట్టడం దీన్ని ఒక గుట్టపైన ఒక వ్యూహాత్మకంగా నిర్మించారు దీన్ని మెదక్ దుర్గం అనికూడా అంటారు

అంతేకాకుండా పూర్వ కాలంలో మెదక్ జిల్లాలో బౌద్ధ మతం, జైన మతం కూడా 7నదేదని అక్కడి త్రవ్వకాలలో బయటపడిన ఆ కాలం నాటి నాణేలు మట్టిగాజులు దంతం, రాగిగాజుతో చేసిన అందమైన వస్తువులు బయటపడ్డాయి ఈ ఆధారాల ద్వారా మెదక్ లో బౌద్ధ, జైన మతాలు ఉండేవని ఈ ప్రాజెక్ట్ ద్వార తెలిసింది దీనికి సంబంధించిన ఆధారాలు పురావస్తు ఆధారాలు.

మెదక్ చర్చ్:మెదక్ జిల్లాలో ముఖ్యమైన కట్టడం మెదక్ చర్చ్ దీనిని మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో సంభవించిన కరువుల కారణంగా1914లో ఛార్లెస్ వాకార్ పోస్నెట్ అనే ఆయాన అప్పట్లో ఫాథర్ లా పని చేసేవాడు కరువు కారణంగా ఈయన చర్చిని నిర్మించారు దీన్ని ఎత్తు173 అడుగులు తెల్లని గ్రానెట్ రాతితో నిర్మించడం జరిగింది అంతే కాకుండ ఈ జిల్లాలో అనేక రకాల ఆనకట్టలు కోటలు ఉన్నాయి.

మెదక్ జిల్లా ప్రాజెక్ట్ సీజేయడం ద్వార అక్కపై కట్టడాలు అనేవి చాలా ఆహ్లాదకరాన్ని ఇచ్చాయి ఈ సమాచారాన్ని తనిఖీ చేయటానికి మేము ఆ ప్రాంతానికి అక్కడి ప్రజలను అడిగి వివరాలు సేకరించడం ద్వారా సేకరించాము దీన్ని ద్వారా ఈ యొక్క ప్రాజెక్ట్ ని చేయడం జరిగింది.

# మెదక్ జిల్లా చరిత్ర:

## పరిచయం:

పూర్వం సిద్ధాపూర్ అని పిలువబడే నేటి మెదక్, కాకతీయుల కాలంలో ఉచ్ఛస్థితిలో ఉండేది. ఆ కాలం నాటి దుర్గం మెదక్ లో ఉంది. మెతుకుసీమగా తరువాతి కాలంలో పిలువబడేది. 1830లో కాశీయాత్రలో భాగంగా జిల్లాలోని పలు గ్రామాలు, పట్టణాలలో మజిలీ చేస్తూ ప్రయాణించిన యాత్రా చరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య ఆనాడు ఈ ప్రాంతపు స్థితిగతుల గురించి వ్యాఖ్యానించారు. హైదరాబాద్ రాజ్యంలో, కృష్ణానది దాటినది మొదలుకొని హైదరాబాద్ నగరం వరకూ ఉన్న ప్రాంతాల్లో (నేటి రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ నగర జిల్లా, మహబూబ్ నగర్ జిల్లాల్లో) సంస్థానాధీశుల కలహాలు, దౌర్జన్యాలు, భయభ్రాంతులను చేసే స్థితిగతులు ఉన్నాయని, ఐతే హైదరాబాద్ నగరం దాటిన తరువాత నుంచి గోదావరి నది దాటేవరకూ (నేటి నిజామాబాద్, మెదక్ జిల్లాలు) గ్రామాలు చాలావరకూ అటువంటి దౌర్జన్యాలు లేకుండా ఉన్నాయని వ్రాశారు. కృష్ణానది నుంచి హైదరాబాద్ వరకూ ఉన్న ప్రాంతాల్లో గ్రామ గ్రామానికి కోటలు, సైన్యం విస్తారంగా ఉంటే, హైదరాబాద్ నుంచి గోదావరి నది వరకూ ఉన్న ప్రాంతంలో మాత్రం కోటలు లేవని, చెరువులు విస్తారంగా ఉండి మెట్టపంటలు ఉంటున్నాయని వ్రాశారు.

## మెదక్ జిల్లా నుండి కొత్తగా ఏర్పడిన జిల్లాలు

2014 లో తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత మొదటిసారిగా 2016 లో ప్రభుత్వం నూతన జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల నిర్మాణం / పునర్వ్యస్థీకరణ చేపట్టింది. అందులో భాగంగా మెదక్ జిల్లా పరిధిలో పునర్వ్యస్థీకరణ ముందు ఉన్న 47 పాత మండలాలు నుండి 19 మండలాలుతో సంగారెడ్డి, 13 మండలాలుతో సిద్దిపేట కొత్త జిల్లాలుగా ఏర్పడగా,15 పాత మండలాలుతో మెదక్ జిల్లాను పునర్వ్యస్థీకరించారు. అధికారికంగా ది.11.10.2016 నుండి అమలులోకి తెస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

**కొత్తగా ఏర్పడిన జిల్లాలలో చేరిన మండలాలు:**

పునర్వ్యస్థీకరణ తరువాత పాత మండలాలు 15 కాగా,మెదక్ జిల్లాల గ్రామాల నుండి వ.సంఖ్య16 నుండి 20 వరకు గలవి 5 కొత్తగా ఏర్పడిన మండలాలు. 21 సంఖ్య గల మాసాయిపేట మండలం 2020 డిసెంబరులో ఏర్పడింది.

మెదక్ మండలం

పాపన్నపేట మండలం

శంకరంపేట (ఆర్) మండలం

రామాయంపేట మండలం

శంకరంపేట (ఎ) మండలం

టేక్మల్ మండలం

ఆళ్ళదుర్గ్ మండలం

రేగోడు మండలం

ఎల్దుర్తి మండలం

చేగుంట మండలం

తూప్రాన్ మండలం

నర్సాపూర్ మండలం

కౌడిపల్లి మండలం

కుల్చారం మండలం

శివంపేట మండలం

హవేలిఘన్‌పూర్ మండలం *

నిజాంపేట్ మండలం *

నార్సింగి మండలం *

మనోహరాబాద్ మండలం *

చిలిప్‌చేడ్ మండలం *

మాసాయిపేట మండలం *

గమనిక:* పునర్వ్యస్థీకరణలో భాగంగా జిల్లాలో కొత్తగా ఏర్పడిన మండలాలు (5)

గమనిక:* చివరి మాసాయిపేట 2020 డిసెంబరులో ఎల్దుర్తి మండలం లోని 6 గ్రామాలు, చేగుంట మండలంలోని 3 గ్రామాలు మొత్తం 9 గ్రామాలుతో కొత్తగా మండలంగా ఏర్పడింది.

**మెదక్ దుర్గం:**

కాకతీయ చక్రవర్తి, ప్రతాపరుద్రుని కాలంలో మెదక్ దుర్గం నిర్మించారు. వ్యూహాత్మకంగా ఒక గుట్టపైన నిర్మించిన ఈ దుర్గాన్ని మెతుకుదుర్గం అని ఈ ప్రాంతాన్ని మెతుకుసీమ అని అనేవారు. ముఖద్వారం వద్ద కాకతీయుల ముద్ర రెండు తలల గండభేరుండం ఠీవిగా ఉంటుంది. కాకతీయుల నిర్మాణ ధురీణతకు ఈ కోట తార్కాణంగా నిలుస్తుంది. కోటలోని ఒక బావినుండి గొట్టాల ద్వారా కోటలోకి నీటి సరఫరా జరిగేది. కోటకు మూడు ద్వారాలున్నాయి:

"ప్రథమ ద్వారం", గర్జిస్తున్న రెండు సింహాల మూర్తులతో కూడిన "సింహ ద్వారం", ఇరుపైపులా రెండు ఏనుగుల ప్రతిమలు కలిగిన "గజ ద్వారం". కోటలో 17 వ శతాబ్దంకు చెందిన 3.2 మీటర్ల పొడపైన శతఘ్నిని చూడవచ్చు. సహజ సిద్ధమైన భౌగోళిక రూపురేఖలను చక్కగా వినియోగించుకున్న ఈ కోటకు చుట్టు ఉన్న గండ శిలలు సహజ రక్షణగా నిలుస్తున్నాయి.

నిర్మాణ, శిల్పకళల చాతుర్యాన్ని ప్రదర్శించే దేవాలయాలెన్నో మెదక్ జిల్లాలో ఉన్నాయి. బొంతపల్లి లోని వీరభద్ర స్వామి దేవాలయం (హైదరాబాదు నుండి 25 కి మీ), జరసంగం, మంజీరా నది ఒడ్డున గల ఏడుపాయలు లోని కనకదుర్గ ఆలయం (మెదక్ నుండి 8 కి మీ), నాచగిరి లోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం (హైదరాబాదు నుండి 55 కి మీ), సిద్ధిపేట లోని కోటి లింగేశ్వర స్వామి ఆలయం వీటిలో కొన్ని. సాంప్రదాయిక తెలంగాణా సంస్కృతికి మెదక్ జిల్లా నెలవు.

మెదక్ నుండి 60 కి మీ ల దూరంలో గల కొండాపూర్ వద్ద జరిపిన తవ్వకాల్లో శాతవాహనుల కాలం నాటి అవశేషాలు, బౌద్ధ నిర్మాణాలు బయట పడ్డాయి. పురావస్తు శాఖ వారు నిర్వహిస్తున్న సంగ్రహాలయం ఇక్కడ ఉంది. ఇక్కడ 8,100 పురాతన వస్తువులు ప్రదర్శన కోసం ఉంచారు. శాతవాహనుల నాణేలు కూడా ఇక్కడ ఉన్నాయి. ఈ నాణేలను బట్టి కొండాపూర్ కూడా

శాతవాహనులకు చెందిన 30 నగరాల్లో ఒకటిగా కొందరు పరిశోధకులు భావిస్తున్నారు. బౌద్ధ స్థూపాలు, చైత్యాల అవశేషాలు కూడా కొండాపూర్‌లో లభ్యమైనాయి.

**ఆలయాలు:**

మెదక్ జిల్లా శిల్పకళా సౌందర్యం ప్రతిబింబిస్తున్న పలు ఆలయాలకు పుట్టిల్లు. గణేశ్‌గడ్డకు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎర్దనూరు, ప్రతిసంవత్సరం వైభవోపేతంగా జాతర జరుపుకుంటున్న సంగారెడ్డి వద్ద ఉన్న ఇస్మాయిల్ఖాన్ పేటలో ఉన్న సాధమ్మమాతా ఆలయం, హైదరాబాదు నుండి 35 కిలోమీటర్లదూరంలో ఉన్న సప్తప్రాకారయుత భవాని మాతా ఆలయం, హైదరాబాదుకు ఉత్తరంగా 25 కిలోమీటర్ల దూరంలో బొంతపల్లిలో ఉన్న వీరభద్రస్వామి ఆలయం, మెదక్‌కు 45 కిలోమీటర్లదూరంలో ఉన్న సంగమేశ్వరాలయం, మెదక్‌కు 15 కిలోమీటర్ల దూరంలో మంజీరా నదీ తీరంలో ఉన్న కనకదుర్గాలయం, నాచగిరి ఆలయాలు, హైదరాబాదుకు 55 కిలోమీటర్లదూరంలో ఉన్న లక్ష్మీనారాయణాలయం, సైదాపేటలో ఉన్న కోటిలింగేశ్వరాలయం, శ్రీసరస్వతిక్షేత్రం, సైదాపేటకు 22 కిలోమీటర్లదూరంలో కరీంనగర్ వెళ్ళే దారిలో ఉన్న అనంతసాగర్ ఆలయం, కర్ణంపల్లి వద్ద ఉన్న చేగుంట సాయిబాబా దేవస్థానం, కల్యాణవేంకటేశ్వరస్వామి దేవస్థానం, వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయం, స్వయంభూ మహాలక్ష్మి దేవస్థానం, ఆంజనేయస్వామి ఆలయం ప్రముఖమైనవి. ఇంకా ఈ జిల్లాలో జోగిపేట పట్టణం ఆందోల్ మండలంలో చితుకుల పల్లెలో ఉన్న శ్రీ శ్రీ చాముండేశ్వరీ అమ్మవారి ఆలయం, మంజీరా నదీతీరంలో రామయ్య చేత నిర్మించబడిన

ప్రబలమైన శక్తి ఆలయం, జోగిపేటలో ఉన్న జోగినాధాలయం, అందోల్ గ్రామంలో కల శ్రీ రంగనాథ స్వామి దేవాలయం, హైదరాబాదుకు 60 కిలోమీటర్లదూరంలో కౌడిపల్లి మండలంలో ఉన్న తుణికిలో ఉన్న పోచమ్మ ఆలయం, పుల్కల్ మండలంలోని బొమ్మారెడ్డి గూడెంలో ఉన్న జగదాంబమాతా, కర్నాల్పల్లి, చేగుంటమండలంలో సాయిబాబా ఆలయం, ప్రబల రేణుకా ఎల్లం దేవీ ఆలయం, కర్నాల పాల్లి వాసుల చేత నిర్మింపబడిన ఆంజనేయ ఆలయం ఉన్నాయి.

**మెదక్ చర్చి:**

మొదటి ప్రపంచయుద్ధ కాలం లో, మెదక్ జిల్లాలో కరువు సంభవించింది. అప్పుడు మిషనరీ, రెవెరెండ్ . చార్లెస్ వాకర్ పోస్నెట్ (Rev. Charles Walker Posnett), చర్చి నిర్మాణం తలపెట్టి, "పనికి ఆహార పథకం" ప్రవేశపెట్టాడు - " గ్రామస్తులు ఎవరైతే చర్చి నిర్మాణంలో పాల్గొంటారో, వారికి ఆహారం ఇవ్వబడుతుంది." "మెతుకులు" అనగా అన్నం, అందుకే ఆ ప్రాంతానికి "మెదక్" అని పేరు వచ్చింది. అలా ఈ చర్చి నిర్మాణం, 1914 నుండి 1924 వరకు కొనసాగింది. ఇది ఆసియాలోనే అతి పెద్దది. ప్రపంచంలో, వాటికన్ చర్చి తరువాత, అతి పెద్దదైన ఈ చర్చి వాస్తుశిల్పి ఎడ్వర్డ్ హార్డింగ్ (Edward Harding).



పూర్తిగా తెల్లరాయితో కట్టబడిన ఈ నిర్మాణం కోసం, ఆరు రంగుల మిశ్రమం కలిగిన చతురస్రపు పలకలను ఇంగ్లాండు నుండి, మేస్త్రీలను బొంబాయి నుండి తెప్పించారు. ఇంకా పాలరాతిని ఇటలీ నుండి తెప్పించారు. వారానికొకసారి, నేలను, అద్దాలను కిరోసిన్ కలిపిన కొబ్బరినూనెతో తుడుస్తారు. కిటికీ రంగుటద్దాలపై వ్రాయబడిన వాక్యాలు, ఇంగ్లీషు, తెలుగు, హిందీ భాషలలో కనిపిస్తాయి. మొదట వాక్యాలు హిందీలో లేవు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సోదరి, విజయలక్ష్మి పండిట్ ఈ చర్చిని సందర్శించినప్పుడు, జాతీయభాష అయిన హిందీలో వ్రాయించింది.



ఈ చర్చ్ ఎత్తు సుమారు 200 అడుగులు ఉంటుంది. ఇందులో ఉన్న ప్రధాన హాల్ లో ఐదు వేల మంది ఒకేసారి ప్రార్ధన చేయొచ్చు.

**మెదక్ కోట:**

మెదక్ కోట ఒక వారసత్వ నిర్మాణం మరియు మెదక్ పట్టణం యొక్క ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. ఈ కోట తెలంగాణ ప్రాంతంలో చారిత్రక మరియు నిర్మాణ ప్రాముఖ్యతను కలిగి ఉంది. మెదక్ కోట ఒక కొండ పైభాగంలో గూడు కట్టుకునే భారీ నిర్మాణం. మెదక్ నగరానికి ఉత్తరాన మూడు వందల అడుగుల ఎత్తైన కొండపై 400 ఎకరాల్లో విస్తరించింది మెదక్ కోట.

ఈ అపారమైన కోట సుమారు 800 సంవత్సరాల క్రితం మెదక్ లో నిర్మించబడింది, ఇది అప్పటి జిల్లాకు ప్రధాన కార్యాలయంగా ఉంది. ఈ కోట దాని విలక్షణ నిర్మాణంతో ఒకరి దృష్టిని కలిగి ఉంది .

12 వ శతాబ్దంలో కాకతీయ పాలకుడు ప్రతాపా రుద్ర హయాంలో ఈ కోట నిర్మించబడింది మరియు దీనిని మొదట తెలుగులో 'మెతుకుదుర్గం' అని పిలిచేవారు.

ఇది కాకతీయులకు మరియు తరువాత కుతుబ్ షాహిలకు కమాండ్ పోస్టుగా పనిచేసింది. ఈ కోటలో కుతుబ్ షాహిస్ నిర్మించిన ప్రాంగణంలో 17 వ శతాబ్దపు మసీదు, అలాగే ధాన్యాగారాలు ఉన్నాయి.



ఈ కోట సుమారు 12 వ శతాబ్దం నాటిది. ఈ కోటను కాకతీయుల కాలంలో ప్రతాపరుద్రుడు కాలంలో నిర్మించారని ప్రతీతి. ప్రతాపరుద్రుడు ఈ దుర్గాన్ని మెతుకు దుర్గంగా పిలిచేవాడు. కాకతీయ సామ్రాజ్యానంతరం ఇది కుతుబ్ షాహీల అధీనంలోనికి వచ్చింది. ఈ కోట తెలంగాణలో ముఖ్యమైన చారిత్రాత్మక నిర్మాణం. ఈ కోటలో 17 వ శతాబ్దంలో కుతుబ్ షాహీలచే మస్జిద్ నిర్మించబడింది. అచట ధాన్యాగారాలు, శిథిలమైన గృహాలు కనిపిస్తాయి.

90 మీటర్ల ఎత్తులో మరియు కొండ ప్రాంతంలో 100 ఎకరాలలో విస్తరించి ఉంది.

ఈ కోటలో మూడు ముఖద్వారాలు ఉన్నాయి. వాటిలో "ప్రధాన ద్వారం", సింహద్వారం (ఇందులో రెండు ఆగ్రహంగా ఉన్న సింహాల శిల్పాలు ద్వారం పైన ఉంటాయి), "గజ ద్వారం" (ఇందులో రెండు ఏనుగులు బొమ్మలు రెండువైపులా ఉంటాయి). ప్రధాన మార్గం కాకతీయుల యొక్క చిహ్నామైన

రెండుతలల గండభేరుండంతో కూడుకుని ఉంటుంది. . ఆ కోటలో స్థిరమైన పైకప్పుకు ఊతం అందించుటకు ఉపయోగించే కలప (టెర్మినాలియా పనికులాటా) ను ప్రస్తుతం కూడా మనం చూడవచ్చు.

కాకతీయ పాలకులకు, వారి తర్వాత చాలా కాలానికి రాజ్యం చేసిన కుతుబ్ షాహిలకు కూడా ఈ కోట నియంత్రణా కేంద్రంగా ఉండేది. కుతుబ్ షాహి పాలకులు ఈ కోట లోపల దాన్యాగారాల గదులతో కూడిన ఒక మసీదును 17వ శతాబ్దంలో నిర్మించారు. ఈ కోట చారిత్రిక పరంగానే కాక పురావస్తు పరంగా కూడా గుర్తించదగినది. స్థానిక ప్రజల హృదయాలలో ఇది ఒక గర్వించదగిన స్థానాన్ని ఆక్రమించింది. ప్రస్తుతం ఈ కోటలో 17వ శతాబ్దానికి చెందిన 3.2 మీటర్ల పొడవైన ఒక ఫిరంగి ఉంది. ఈ కోట నుండి పర్యాటకులు సుందర దృశ్యాలతో బాటుగా పూర్తి పట్టణాన్ని స్పష్టంగా చూడవచ్చు.

దక్షిణాపథంపై ఖిల్జీలు తుగ్లక్కుల చీకటి నీడలు పడుతున్న వేళ కాకతీయ సామ్రాట్టు రెండో ప్రతాపరుద్రుడు తన రాజ్య రక్షణ కోసం నిర్మించిన కోట ఇది....ఈ కోట నిర్మాణానికి ఎంచుకున్న స్థలమే ఈ కోటను శత్రుదుర్భేద్యంగా మార్చేసింది. ఎత్తైన కొండ, చుట్టూ నలబై కిలోమీటర్ల వరకూ ఎలాంటి కదలికలున్నా పసిగట్టేందుకు బురుజులు, కోటకు ఎక్కడానికి వీల్లేనంత ఎత్తైన గోడలు, మలుపులు, మెలికలు తిరిగే కొండదారి కోటలో వారికి శత్రువు

కనిపిస్తాడు కానీ శత్రువుకు కోటలో ఏముందో, ఎక్కడ సలసలకాగే నూనె నిండిన డేగిశా కుమ్మరించేందుకు ఎవరు పొంచి ఉన్నారో, ఏ బురుజు రంధ్రాల్లోంచి ఎవరు విషం పూసిన బాణాలను ఎక్కుపెట్టి సిద్ధంగా ఉన్నారో అర్థం కాని పరిస్థితి.కోటలో పలు దిగుడు బావులు, జలాశయాలు, సొరంగ మార్గాలు కూడా నిర్మించారు. అంతేకాదు తాగు నీటి సరఫరాకోసం కుండ పెంకులతో పైప్‌లైన్లు కూడా ఉండేవట...కానీ అవి ఇప్పుడు కనుమరుగైపోయాయి.

అయితే 1203 నుంచే ఢిల్లీ సుల్తాన్ల దాడులూ దండయాత్రలూ ఆరంభమయ్యాయి..... కాకతీయుల తరువాత ఢిల్లీ సుల్తాన్లు, వారి తరువాత బహుమనీలు ఇలా మెదలగు వారు దీనిని ఏలారు.

ప్రధాన ద్వారం గొప్ప పాలకుడు శ్రీకృష్ణ దేవరాయ నిర్మించిన విజయనగర సామ్రాజ్యం యొక్క చిహ్నం అయిన డబుల్ హెడ్ “గండభేరుండం” ను కలిగి ఉంది. ఇక్కడ, ఒక 17 వ శతాబ్దపు ఫిరంగిని గుర్తించవచ్చు, ఇది 3.2 మీటర్ల పొడవు, దానిపై త్రిశూలం చెక్కబడి ఉంటుంది.ఈ కోట సహజ స్థలాకృతిని ఉపయోగించుకుంటుంది, ఎందుకంటే రాతి ఉపరితలం సహజ రక్షణను అందిస్తుంది. పురాతన మెదక్ కోటలో ఒక చిన్న సరస్సు, బారక్(సిపాయిలు ఉండే శాల)మరియు గిడ్డంగి కూడా ఉన్నాయి.

**ఏడుపాయల దుర్గమ్మ దేవాలయం:**

12 వ శతాబ్దంలో నిర్మించిన ఎడుపయలు వన దుర్గ భవని ఆలయం ఈ ప్రాంతంలోని అత్యంత ప్రసిద్ధ మరియు శక్తివంతమైన యాత్రికుల గమ్యస్థానాలలో ఒకటి, ఇది కనకదుర్గా దేవికి అంకితం చేయబడింది. పచ్చని అడవి మరియు డెన్ లోపల సహజ రాతి నిర్మాణాల మధ్య ఉన్న సుందరమైన మందిరం ఇది. ఈ ప్రదేశం మంజీరా నదిలోకి ఏడు రివర్లెట్ల సంగమాలను సూచిస్తుంది మరియు అందువల్ల ఎడుపయాలా అనే పేరు వచ్చింది, అంటే ఎడు (ఏడు) మరియు పాయలు (ప్రవాహాలు). ఈ గమ్యం ఏటా 30 లక్షల మంది భక్తులను తెలంగాణ రాష్ట్రం నుండి మాత్రమే కాకుండా పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర నుండి కూడా దుర్గాదేవికి పూజలు చేస్తుంది.



పురాణాల ప్రకారం, మహారాజా పరిక్షిత్ (మహాభారతానికి చెందిన గొప్ప యోధుడు అర్జున్ మనవడు) ఒక శాపం నుండి బయటపడటానికి "సర్ప యాజ్ఞ" చేసాడు. గరుడ, ఈగిల్, యజ్ఞంలో ఉపయోగించిన పాములను రవాణా చేస్తున్నప్పుడు, వారి రక్తం ఏడు వేర్వేరు ప్రదేశాలలో మరియు రక్తం చిందిన ప్రదేశాలలో పడిపోయిందని చెబుతారు. ఇటీవల వంతెనను నిర్మిస్తున్నప్పుడు, మంజీరా నది మంచం క్రింద బూడిద పొర కనుగొనబడింది.

ఫిబ్రవరి నెలలో శివరాత్రి సందర్భంగా జరుపుకునే మూడు రోజుల గ్రాండ్ వ్యవహారం జతారా (ఫెయిర్) కు కూడా ఈ ఆలయం ప్రసిద్ధి చెందింది. ఎడుపయల వన దుర్గ భవని ఆలయం చుట్టూ వందలాది మంది భక్తులు తమ తాత్కాలిక గుడారాలు వేస్తుండటంతో, 5 రోజుల యాత్రికులను ఆకర్షించే మూడు రోజుల కార్యక్రమానికి వేదిక సిద్ధమైంది. వర్షాకాలంలో, నది నీరు

ఎత్తులో ప్రవహిస్తుంది మరియు దేవత యొక్క పాదానికి చేరుకుంటుంది మరియు ఈ అద్భుతమైన సంఘటనను చూడటానికి వేలాది మంది భక్తులు ఎడుపయాలాకు వస్తారు.

**శ్రీ విఘ్న-హరణేశ్వర్ పార్శ్వ దిగంబర జైన అతిశయ క్షేత్రం:**



మెదక్ జిల్లాకు చెందిన గ్రామం కుల్చారం. I'll శ్రీ విఘ్న-హరణేశ్వర్ పార్శ్వ దిగంబర జైన అతిశయ క్షేత్రం లేదా "అద్భుత ప్రదేశం" అనేది 23 వ తీర్థంకరుడైన పార్శ్వుడికి అంకితం చేయబడిన తీర్థం . శ్రీ క్షేత్ర కుల్చారం యొక్క పార్శ్వ కనిపించింది మరియు స్వయం వ్యక్తి ప్రదేశంగా పరిగణించబడుతుంది. 1984లో ప్రభుత్వ ప్లాట్‌ల నిర్మాణ పనిలో నిలబడి

ఉన్న భంగిమలో ఉన్న పార్శ్వని పెద్ద విగ్రహం బయటపడింది. జైన సమాజం, హైదరాబాద్, ఆంధ్ర ప్రదేశ్ వారిచే ధర్మశాలతో కూడిన అద్భుతమైన ఆలయాన్ని నిర్మించారు . ఈ విగ్రహం అద్భుత ఫలితాలను చూపింది మరియు విఘ్న-హరణేశ్వర్ పార్శ్వని దర్శనం ప్రాపంచిక చింతలను తగ్గిస్తుందని మరియు కోరుకున్నది నెరవేరుతుందని నమ్ముతారు.

పార్శ్వ యొక్క ప్రధాన విగ్రహం 11 అడుగుల మరియు 3 అంగుళాల ఎత్తులో ఉన్న నల్లని రాతితో తయారు చేయబడింది మరియు ఏడు సర్ప హుడ్స్‌తో నిలబడి ఉన్న భంగిమలో 9వ శతాబ్దానికి చెందినది. పవిత్రత యొక్క నీరు అన్ని హుడ్స్ నుండి ప్రవహిస్తుంది మరియు తల మరియు భుజాల ద్వారా అది పాదాలకు వస్తుంది. ముత్యాల ప్రవాహాన్ని తలపించేలా పాలతో శంకుస్థాపన చేస్తున్న దృశ్యం. కర్నాటకలోని గోమతేశ్వరునికి సంబంధించిన ప్రతిష్ఠాపన ప్రక్రియ జరుగుతుంది . ఈ ఆలయాన్ని 2003 సంవత్సరంలో నిర్మించారు.

సంస్కృతానికి గొప్ప కృషి చేసిన ప్రముఖ విమర్శకుడు మల్లినాథ సూరి జన్మస్థలం కుల్చారం.

**సారాంశం :-**

మెదక్ జిల్లా పాత పేర్లు :-

1. సిద్దాపుర , మెతుకు సీమ, మెతుకు దుర్గం , మెదక్.

2 పూర్వకాలంలో ఈ ప్రాంతంలో ధాన్యం ఎక్కువగా పండించే వారు కావున ఈ ప్రాంతం ను మెతుకు సీమ లేదా మెతుకు దుర్గం అని పిలిచేవారు.

నిజాం రాజ్యం :-

1865 లో  సర్ మీర్ తురబ్ అలీఖాన్(సాలార్జంగ్ 1) పాలనాపరమైన సంస్కరణలను చేపట్టారు . ఇందులో  భాగంగానే "జిల్లా బంది"విధానమును ప్రవేశ పెట్టాడు. ఈ విధానం ద్వారా హైదరాబాద్ రాజ్యం ను మొత్తం 16 జిల్లాలుగా విడగొట్టారు. వీటిలో 8 జిల్లాలు తెలంగాణ ప్రాంతంలో ఉన్నాయి. మెదక్ జిల్లా గుల్షనభాద్ సుభాలో ఉండేది.

తర్వాత కాలంలో :-

1.మెదక్ ప్రాంతం , హైదరాబాద్ రాష్ట్రంలో సెప్టెంబర్ 17 1948 నుండి నవంబర్.1. 1956 వరకు కొనసాగింది.

2. నవంబర్ 1 1956 నుండి జూన్ 2 2014 వరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగింది.

3. ప్రస్తుతం ఈ ప్రాంతం తెలంగాణ రాష్ట్రంలో జూన్ 2  2014 నుంచి కొనసాగుతోంది.

4. అక్టోబర్ 11 2016న తెలంగాణ ప్రభుత్వం 10 జిల్లాలను 31 జిల్లాలు ఏర్పాటు చేసింది ఇందులో భాగంగా మెదక్ జిల్లాను 3 జిల్లాలు గా విడగొట్టింది. (సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట).

ప్రస్తుత మెదక్ జిల్లా:-

1. విస్తీర్ణం:- 2573.53 చదరపు కిలోమీటర్లు.

2. జనాభా:- 767428 (పురుషులు - 378654, స్త్రీలు - 388774 ).

3. స్త్రీ పురుష లింగ నిష్పత్తి:- 1027: 1000.

4. అక్షరాస్యత:- 56.1%.(పురుషుల అక్షరాస్యత 67.5%, స్త్రీ అక్షరాస్యత 45.1%

5. అడవి విస్తీర్ణం:- 21.17%

6. రెవిన్యూ మండలాలు:- 21

7. గ్రామ పంచాయతీలు :- 469

8. రెవెన్యూ డివిజన్లు :- 03(మెదక్, తూప్రాన్ నర్సాపూర్).

9. ప్రధాన రహదారులు :- NH 44, NH 161.

10. ప్రవహించే నదులు :- మంజీరా, హల్దీవాగు,

ముఖ్య పంటలు:- వరి ,మొక్కజొన్న ,పత్తి ఉద్యానవన ,పంటలు,

ముగింపు :-

జిల్లా ప్రత్యేకతలు :-

1. మెదక్ చర్చి:-

-> ఆసియా ఖండంలో నే  2 వ అతి పెద్ద చర్చి.

-> దీనిని 1914 నుండి 1924  పది సంవత్సరాలు కట్టారు.

-> చార్లెస్ వాకర్ పాస్నెట్ దీనిని నిర్మించారు.

-> మెదక్ చర్చి ఎత్తు 173 అడుగులు.

-> మెదక్ ప్రాంతంలో కరువు రావడం వలన మెదక్ ప్రజలకు వేతనాలు ఇవ్వకుండా ఫుడ్ ఫర్ వర్క్ పథకం కింద ఈ చర్చి నిర్మించారు.

2.ఏడుపాయల వనదుర్గమ్మ దేవి ఆలయం:-

->ఈ దేవాలయం పాపన్నపేట మండలం, నాగసానిపల్లె గ్రామంలో కలదు.

->ప్రధానదైవం:- వన దుర్గ భవాని

->శివరాత్రి కి మూడు రోజుల ముందు ఈ జాతరను నిర్వహిస్తారు

->ఈ దేవాలయాన్ని క్రీస్తు శకం 1200 సంవత్సరంలో నిర్మించారు

->ఈ జాతరలో రథోత్సవం నిర్వహిస్తారు

3.జైన మందిరం:-

-> కొల్చారం లో కలదు

->ఇక్కడ జైన మత స్థాపకుని( పర్శ్వానాధుడు) ఏక శిలా విగ్రహము కలదు.

4. చాముండేశ్వరి ఆలయం:-

->మెదక్ జిల్లాలోని జోగిపేట్ కు సుమారు 8 కిలోమీటర్ల దూరంలో కలదు.

->మంజీరా నది తూర్పు తీరంలో కలదు.

->గర్భ ఆలయంలో కొలువుతీరిన చాముండేశ్వరి అమ్మవారు 11 అడుగుల ఎత్తు కలదు.

->అమ్మవారి లీలావిశేషాలు తెలిపేఅందమైన శిల్పాలు భక్తునికి దర్శనం మిస్తుంది.

5. కుచాద్రి వెంకటేశ్వర స్వామి ఆలయం:-

->రెండు శిలల మధ్యలో స్వామి వారు కలరు.

->ఉగాది పండుగనాడు బ్రహ్మోత్సవాలు జరుపుకుంటారు.

-> ఈ గుడి కుచన్ పల్లీ లో కలదు

6.సింగూర్ ప్రాజెక్ట్:-

->మెదక్ జిల్లాలోని సంగారెడ్డి సమీపంలో మంజీర నదిపై ఈ ప్రాజెక్టును నిర్మించారు

->జంటనగరాలకు త్రాగునీరు మెదక్ జిల్లాలో సాగునీటిని అందించడానికి ప్రాజెక్టును నిర్మించారు

->ఇది మంచి విహార స్థలం.

7.పోచారం ప్రాజెక్టు:-

-> మెదక్ నుండి 15 కిలోమీటర్లు దూరంలో ఉంది (9.3mi).

->ఇది 130 చదరపు కిలోమీటర్ల పరిధిలో వ్యాపించి ఉంది.

->ఇది హైదరాబాద్ నగర పాలకుడు నిజం యొక్క వేటాడే స్థలం.

8. మెదక్ కోట:-

->దీనిసే 12వ శతాబ్దంలో కాకతీయ రాజు "ప్రతాపరుద్రుడు" నిర్మించాడు

->మెదక్ కోట ను అభివృద్ధి పరిచింది "కుతుబ్షాహీలు".

-> ఈ కోటలో కుతుబ్షాహీల కాలంలో "మసీదు" ఏర్పాటు చేయబడింది.

->ఈ కోట పై గల 3 గేటు పైన శ్రీకృష్ణదేవరాయలు నిర్మించిన "గండభేరుండ ముద్ర" కనిపిస్తుంది.

->ఇక్కడ ఒక గుట్టపై కాకతీయ "ప్రతాపరుద్రుడు "నిర్మించిన దుర్గము ఉంది.

->ఈ కోటలో 3 ద్వారాలు కలవు అవి:-1. ప్రధాన ద్వారం 2. సింహద్వారం 3. గజ ద్వారం.

->దుర్గంలోని ఒక బావి నుండి గొట్టాల ద్వారా మొత్తం కోటకు నీరు సరఫరా అయ్యేది.

->6వ ద్వారం గరుడ యంత్రంలో నిర్మించబడింది ఈ యాత్ర నిర్మాణం వలన ఆ ప్రాంతంలోని వారికి సర్పాల  వల్ల భయం లేదనిది ప్రజల నమ్మకం.

Tara Government College Sangareddy
(Autonomous)
(Re-Accredited with 'B' by NAAC)
Affiliated to Osmania University- Hyderabad.

# Students project
# On
# Biography of Maqdoom Mohi Uddin & his writings

**Submitted by the Students of BA 3rd year**

D Vishnu Das- 6058-19-129-5
D.Balaji- 6058-19-129-5
E.Naveen- 6058-19-129-5
E.Madhukar- 6058-19-129-5
G.Kumar-6058-19-129-5

Tara Government college(A)
Sanga Reddy (Sangareddy dist)

**Guided by**
**L.Vinodha, MA.,(Ph.D)**
**Lecture in History,**
**Department of History**
**Tara Government College(A)**
**Sanga Reddy (Sangareddy Dist.**

# DECLARATION

**We hereby declare that the student study project entitled "Biography of Maqdoom Mohi Uddin & his writings" IS**

**- submitted by the students of BA 3rd Year, Tara Government Degree and PG college, Sanga Reddy. This original project work has been carried under the supervision and guidance of L.Vinodha Faculty of History , Tara Government Degree and PG college, Sanga Reddy.**

D Vishnu Das- 6058-19-129-5
D.Balaji- 6058-19-129-5
E.Naveen- 6058-19-129-5
E.Madhukar- 6058-19-129-5
G.Kumar-6058-19-129-5

**Tara Government College(A)**
**Sanga Reddy (Sangareddy dist)**

**Place :** Sangareddy
**Date :** 12-07-2022

## References:


*"Medak Seema Vignana Sarvaswam"* **:Sastrula Raghunata Sharma M.A.**

*"Telanganalo Satavahana varasathwam"* **: Emani Shivanagireddy.**

*"Methukuseema Manikyam"* **– Rani Shankaramma: S.M.Panraao.**

*"Sanagreddy Jilla Sahitya Charitra"* **– Avusula Banuprakash**

## Acknowledgements

**We would like to express our sincere thanks to Sri Praveena, Principal, Tara Government College (A), Sangareddy and L.Vinodha Lecturer in History, Tara Government College(A), Sangareddy for allowing and guiding us to complete this project .**

**We would also like to sincerely thank all the resource persons for their guidance.**
**We express our special thanks to all the faculty of Tara Government Degree and PG college, Sangareddy, for their encouragement,and support.**
**We also thank all the non -teaching staff of Tara Government Degree and PG College, Sangareddy.**
**We also extend my love to all my family members and friends.**

**Tara Government Degree & PG College**
**Sangareddy (Sangareddy dist)**

# CERTIFICATE

**This is to certify that the Student Study Project titled Biography of Maqdoom Mohi Uddin and his writings is a Bonafide record done by the BA 3rd Year students of this college and this project has not previously formed the basis for the award of any other degree, diploma, associate ship, or any other title thereof in any college or university.**

**L.Vinodha MA., (Ph.D).**
**Lecturer in History,**
**Department of History,**
**Tara Government College(A)**
**Sangareddy (Sangareddy Dist)**

**Place**: Sangareddy
**Date**: 12.07.2022.

## TABLE OF CONTENT

**Tapic** **Page no**

విద్యాభ్యాసం
జైలు జీవితం
ఉపాధ్యాయుడు
తోలిజీవిత రచన

మత విశ్వాస
ప్రముఖ అధ్యాపకుడు/ ఉర్దూ కవి
హాస్యప్రియుడు
విశేషాలు
ఉద్యమాలు - పదవులు – రాజకీయాలు

---

సాహిత్యము
**తెలంగాణా పోరాటం 1946-51**

మరణం



## ఈ ప్రాజెక్ట్ కు స్ఫూర్తి

. మఖ్దూం కార్మిక నాయకుడు,శాసన మండలి సభ్యుడు.ఫాసిజానికి వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకోసం క్రియాశీలంగా రాజకీయాల్లో పాల్గొన్ననారు. అందరూ కలిసి భోజనం చేసే దస్తర్ఖాన్ల గురించి కల గన్నాడు.ప్రగతిశీల భావాలతో పీడితుల పక్షాన కలమెత్తి నమ్మిన సిద్ధాంతానికి జీవితాన్నంకితం చేసి అమరుడైనాడు.కమ్యూనిస్టు అయిన మఖ్దూం. మతాన్ని దూషించలేదు అనుసరించలేదు. హైద్రాబాద్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ శాఖకు తొలి కార్యదర్శి. ఇంత గొప్ప వెక్తి యొక చరిత్ర అందరికి తెలియాలి అందరికి తేలియజేయాలి అనటువంటి ఆలోచనా మాకు స్ఫూర్తిగా మారింది

## ప్రాజెక్ట్ యొక్క ఉద్దేశ్యం మరియు లక్ష్యాలు:

మఖ్దూం గురించి ఇప్పటివరకు వెలువడిన సాహిత్యంలో ఆయనలో ఏదో ఒక్క పార్శ్వాన్ని మాత్రమే అధికంగా చెప్పినవి ఎక్కువ. కాని మఖ్దూం జీవితాన్ని,

కృషిని ఒక కవిగా, కమ్యూనిస్టుగా సమపాళ్లలో, సమగ్రంగా వివరించడానికి ఓ గొప్పప్రయత్నం
*ఈ యొక్క ముక్య ఉద్దేశం చరిత్రలో మగ్దం మోహియుద్ధీన్ యొక్క జీవిత రచనలు ఇతని ఉద్యమాలు-పదవులు, రాజకీయ,సాహిత్యము ఇతని అన్ని అంశము పై గోపతన్ని తెలియజేయడం.

**పరిశోధన పద్ధతి:---**

మా యొక పరిశోదన పద్ధతిలో మీము ఉపయోగించిన పద్దతులు ఏమిటంటే మఖ్దూం మొయినుద్దీన్ గారి యొక కొని పుస్తకాలు మీము చదవడం జరిగింది కానీ అన్నీ పుస్తకాలు లో కూడా మాకు మఖ్దూం మొయినుద్దీన్ గారి గురించి చాలా తాకువ సమాచారం దొరికింది.
కబటి మా గ్రూప్ మొతం మఖ్దూం మొహియుద్దీన్ గారి యొక జన్మ స్థలం అయినటువంటి ఆందోల్ కి వెళ్లి అక్కడ మఖ్దూం మొహియుద్దీన్ గారికి సంబంధించిన కొని అదరలు చూసి ఈ యొక పరిశోధన పధతి ఛాయడం జ

**మఖ్దూం మొహియుద్దీన్ బాల్యం విద్యాభ్యాసం÷**

మగ్దూం మొహియుద్దీన్ తెలంగాణ లోని మెదక్ జిల్లా ఆందోల్లో 1908, ఫిబ్రవరి 4 న జన్మించాడు. ఆయన పూర్తిపేరు అబూ సయీద్ మహ్మద్ మఖ్దూమ్ మొహియొద్దీన్ ఖాద్రి (మహ్మద్ మగ్దూం మొహియుద్దీన్ హుజ్రీ). వీరి పూర్వీకులు ఉత్తర ప్రదేశ్ లోని ఆజంగఢ్‌లో ఉండేవాడు. ఆయన తాత (తల్లితండ్రి) రషీదుద్దీన్ ఔరంగజేబు సైన్యాలతో పాటు దక్కన్ పీఠభూమికి వచ్చాడు. అలాగే, మరో తాత (తంపూడికి తండ్రి) సయ్యద్ జాఫర్ అలీ కూడా ఉత్తరపూపదేశ్ షాజహానాబాద్ నుండి 1857లోనే దక్షిణానికి వచ్చాడు. ఆ రకంగా ఆ కుంటుంబమంతా హైద్రాబాద్ దక్కన్ పరిసరాలకు చేరింది. ఆయన తండ్రి గౌస్ మొహియొద్దీన్ నిజాము ప్రభుత్వంలో సూపరింటెండెంటుగా పనిచేసేవాడు.

మగ్దూం చిన్నతనంలోనే నాలుగేళ్ళయినా రాకముందే తండ్రి చనిపోయాడు. తల్లి మరో పెళ్ళి చేసుకోవడంతో మగ్దూం తన బాబాయి బషీరుద్దీన్ వద్ద పెరిగాడు. ప్రాథమిక విద్య హైదరాబాదు లోని ధర్మవంత హైస్కూల్లోను, మెట్రిక్యులేషను సంగారెడ్డిలోను చదివాడు. మఖ్దూం తండ్రి పరమ భక్తుడు- మహమ్మద్ గౌస్ మొహియుద్దీన్. తల్లి- ఉమ్దా బేగం. భర్త మరణానంతరం ఆమె వేరే వివాహం చేసుకుంది. పినతండ్రి బషీరుద్దీన్ పెంచాడు. 1929లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చేరాడు. పిన తండ్రి కొడుకు నిజాముద్దీన్ మఖ్దూమ్‌ను వెన్నంటి ఉన్నాడు. పినతండ్రి బషీరుద్దీన్ పెంపకంలో మఖ్దూమ్ సూఫీ మత సాంప్రదాయంలో క్రమశిక్షణతో పెరిగాడు.

*తన జూనియర్, హాస్టల్ మేట్ ఒకతను ఎప్పుడూ పచ్చ శాలువా కప్పుకుని తిరుగుతూ ఉండేవాడు. ఓ రోజు అతని శాలువాను ఎవరో దొంగిలించాడు. అది తెలిసి అతణ్ణి ఆట పట్టించడానికి మఖ్దూమ్ 'పిలా దుశాల' అనే పాట రాశాడు. హాస్యోక్తులు చిందిస్తూ, లయబద్ధంగా సాగే ఆ పాట హైద్రాబాద్ విద్యార్థిలోకంలో ఎంతో ప్రాచుర్యం పొందింది. ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ సరదాగా, మంచి స్నేహితుడిలా ఉండే మఖ్దూమ్ విద్యార్థులందరికీ ఆత్మీయుడిగా ఉండేవాడు.
*మఖ్దూం బాల్యమంతా మతవిశ్వాసాలకు అనుగుణంగానూ, కష్టాల కడలిగానూ సాగింది. మజీద్‌ను శుభ్రంచేయడం, నీళ్ళు పట్టడం, క్రమం తప్పకుండా ఐదుసార్లు నమాజు చేయడం
*హైద్రాబాద్ రాష్ట్ర అసెంబ్లీలో బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఫూల్‌చంద్ గాంధీ ఆరోగ్యశాఖ మంత్రి. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడైన మఖ్దూమ్ ఆ శాఖలోని అవకతవకలు ఎత్తి చూపుతూ "ఫూల్ చన్ద్ - కాంటే బహుత్" (పువ్వులు కొంచెం - ముళ్ళేమో ఎక్కువ) అని చలోక్తి విసిరాడు.ఎంతటి గాఢమైన విషయాన్నైనా సున్నితమైన హాస్యాన్ని జోడించి, టూకీగా చెప్పేవాడు.

***జైలు జీవితం :--***

*ఆయన జైల్లో ఉన్నప్పుడు అన్నంలో ఒకసారి ఉడికిన తేలు బయటపడింది. "శాఖాహారులకు ఇలా బలవంతంగా మాంసాహారం వడ్డించడం తగదు" అన్నాడు. నాసిరకం కూరలని నిరసిస్తూ ఆకుకూరలతో తాళ్ళు పేని జైలర్‌కు బహూకరించాడు.

*నాగపూర్ కామ్రేడ్ల సహాయంతో 1930-40లలో హైద్రాబాద్‌లో 'స్టూడెంట్స్ యూనియన్' ప్రారంభించాడు. 1940లో తన సహచరులతో కలిసి కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. చంద్ర రాజేశ్వరరావు, గులాం హైదర్, రాజ బహుదూర్ గౌర్, హమీదలీ ఖాద్రీ లాంటి నాయకులతో కలిసి పనిచేస్తుండేవాడు."రైతుకు రొట్టె నివ్వని పొలమెందుకు, కాల్చేయండి ప్రతి గోధుమ కంకిని!" అనే ఇక్బాల్ కవితను నినదించేవాడు. అక్తర్ హుస్సేన్ రాయ్‌పురి, సిబ్తె హసన్‌లతో కలిసి హైద్రాబాద్‌లో 'అభ్యుదయ రచయితల సంఘం' స్థాపించాడు. సరోజినీ నాయుడు నివాసమైన గోల్డెన్ త్రెషోల్డ్‌లో డాక్టర్ జయసూర్య, జె.వి.నరసింగరావులతో కలిసి సాహిత్య, సామాజిక, రాజకీయ అంశాలపై చర్చలు జరుపుతుండేవాడు.

*ఉద్యమ కవి, విప్లవ రచయిత) బిరుదాంకితుడు. కవియేగాక నాటక కర్త, గాయకుడు, నటుడు కూడా. ఇతని గజల్ లు, పాఠ్యకాంశాలలోను, సినిమాలలోనూ ఉపయోగించాడు.ఆయన రాసిన 'ఏ జంగ్ హై జంగే ఆజాదీ' 'ఎక్ చంబేలీకె మండ్వే తలే' అనే గీతాలు ప్రసిద్ధి పొందాయి.ఉర్దూ మహాకవిగా ప్రపంచాన్ని ఉర్రూతలూగించాడు.మఖ్దూమ్ మొహియుద్దీన్ అబూ సయీద్ మొహమ్మద్ మఖ్దూమ్ మొహియుద్దీన్ ఖుద్రి

**ఉపధ్యయుడు:--**

మొహియుద్దీన్ 1934లో సిటీ కాలేజీలో ఉపన్యాసాలిచ్చి ఉర్దూ సాహిత్యాన్ని బోధించాడు. అతను ఆంధ్ర ప్రదేశ్ లో కమ్యూనిస్ట్ పార్టీ స్థాపకుడు మరియు భారతదేశం యొక్క స్వాతంత్ర్య సమరయోధుడిగా పరిగణించబడ్డాడు. అతను కొత్తగా విముక్తి పొందిన ఇండియన్ యూనియన్‌లో విలీనం చేయడానికి హైదరాబాద్ రాచరికం యొక్క రాచరికానికి వ్యతిరేకంగా కూడా ఉద్యమించాడు.

అతను బిసాత్-ఎ-రక్స్ ("ది డ్యాన్స్ ఫ్లోర్") అనే కవితా సంకలనానికి ప్రసిద్ధి చెందాడు, దీనికి అతనికి ఉర్దూలో 1969 సాహిత్య అకాడమీ అవార్డు లభించింది . అతని ప్రచురించిన రచనలలో వ్యాసం టాగోర్ అండ్ హిస్ పొయెట్రీ , ఒక నాటకం, హోష్ కే నఖున్ ("అన్‌రాపెల్లింగ్"), షా యొక్క విడోవర్స్ హౌస్‌ల అనుసరణ మరియు గద్య వ్యాసాల సేకరణ ఉన్నాయి. Bisat-e-Raks అనేది మఖ్దూం యొక్క పద్యం యొక్క పూర్తి సంకలనం, ఇందులో అతని రెండు మునుపటి సంకలనాలు సుర్ఖ్ సవేరా ("ది రెడ్ డాన్", 1944) మరియు గుల్-ఎ-తార్ ("ది డ్యూడ్రెంచ్డ్ రోజ్", 1961) ఉన్నాయి.
అతన్ని షాయర్-ఇ-ఇంక్విలాబ్' ('విప్లవ కవి') అని పిలుస్తారు. అతని గజల్స్ మరియు సాహిత్యం అనేక హిందీ చిత్రాలలో ఉపయోగించబడింది. అతని ముఖ్యమైన వాటిలో రొమాంటిక్ గజల్స్ ఉన్నాయి: ఏక్ చమేలీ కే మాండ్వే తాలే , ఆప్ కీ యాద్ ఆతీ రాహీ రాత్ భర్ మరియు ఫిర్ ఛిడీ రాత్, బాత్ ఫూలోన్ కీ .

అతను 1956 - 1969 వరకు ఆంధ్ర ప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు మరియు అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు అయ్యాడు మరియు భారతదేశం అంతటా అత్యంత ప్రజాదరణ పొందిన రాజకీయ నాయకులలో ఒకడు. అతను సోవియట్ యూనియన్ యొక్క గొడుగు కింద ఉనికిలో ఉన్న చాలా యూరోపియన్ దేశాలకు ప్రయాణించాడు మరియు రెడ్ చైనాను కూడా సందర్శించాడు. మాస్కోలో ఉన్నప్పుడు అతను యూరి గగారిన్‌ను కలుసుకున్నాడు మరియు అతనిపై ఒక కవిత రాశాడు.
2008 ఫిబ్రవరి 4 మరియు 5 తేదీలలో, మహాత్మా గాంధీ అంతర్రాష్ట్ర హిందీ విశ్వవిద్యాలయ విభూతి నారాయణ్ రాయ్ , PM భార్గవ మరియు సయ్యద్ E. హస్నైన్ పాల్గొనే ఆయన జయంతి శతాబ్ది ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## తొలి జీవిత-రచన ప్రస్తాన÷

ఉస్మానియా యూనివర్సిటీలో మఖ్దూమ్ (1934-37) హాస్టల్‌లో ఉండేవాడు. అక్కడ తన తొలి కవిత 'టూర్' 1934లో రచించాడు. మఖ్దూమ్, కవి గా, నాటక రచయితగా, నటుడిగా ప్రసిద్ధుడయ్యాడు. 1934లో బెర్నార్డ్ షా నాటకానికి 'హోష్ కె నా ఖూన్' అనే ఉర్దూ అనుసరణ రాసి హైద్రాబాద్‌లో రవీంద్రనాథ్ ఠాగూర్ సమక్షంలో ప్రదర్శించాడు. గురుదేవులు ఆ నాటకం చూసి ఆనందం పట్టలేక, నాటక ప్రదర్శన అయిపోగానే స్టేజిపైకి వెళ్ళి మఖ్దూమ్‌ని అభినందించి, తన శాంతినికేతన్‌కు వచ్చి చదువుకోవాల్సిందిగా ఆహ్వానించాడు. మఖ్దూమ్ 'మర్షదే కామిల్' అనే మరో నాటకం రాశాడు. 1937లో మఖ్దూమ్ తన 29వ యేట ఎం.ఎ. డిగ్రీ తీసుకున్నాడు. 'ఉర్దూ నాటకం'పై ఒక పరిశోధన పత్రం కూడా రాశాడు. హైకోర్టు పక్కన గల సిటీ కాలేజీలో అధ్యాపకుడిగా ఉద్యోగం దొరికింది. కమ్యూనిస్టు రహస్య పత్రిక 'నేషనల్ ఫ్రంట్' సంపాదించి చదివేవాడు.
నాగపూర్ కామ్రేడ్ల సహాయంతో 1930-40లలో హైద్రాబాద్‌లో 'స్టూడెంట్స్ యూనియన్' ప్రారంభించాడు. 1940లో తన సహచరులతో కలిసి కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. చండ్ర రాజేశ్వరరావు, గులాం హైదర్, రాజ బహదూర్ గౌర్, హమీదలీ ఖాద్రీ లాంటి నాయకులతో కలిసి పనిచేస్తుండేవాడు."రైతుకు రొట్టె నివ్వని పొలమెందుకు, కాల్చేయండి ప్రతి గోధుమ కంకిని!" అనే ఇక్బాల్ కవితను నినదించేవాడు. అక్తర్ హుస్సేన్ రాయ్‌పురి, సిబ్తె హసన్‌లతో కలిసి హైద్రాబాద్‌లో 'అభ్యుదయ రచయితల సంఘం' స్థాపించాడు. సరోజినీ నాయుడు నివాసమైన గోల్డెన్ త్రెషోల్డ్‌లో డాక్టర్ జయసూర్య, జె.వి.నరసింగరావులతో కలిసి సాహిత్య, సామాజిక, రాజకీయ అంశాలపై చర్చలు జరుపుతుండేవాడు. చార్మినార్ సిగట్ ఫ్యాక్టరీ, బట్టల గిర్నీ, అల్విన్, షాబాద్ సిమెంట్, ఎన్ ఎస్సార్ రైల్వే ఎంప్లాయిస్, ఎలక్ట్రిసిటీ, సి.డబ్ల్యు.డి. మున్సిపాలిటీ, బటన్ ఫ్యాక్టరీ వంటి వందల కంపెనీల్లోని కార్మిక సంఘాలకు మఖ్దూమ్ అధ్యక్షుడయ్యాడు. అహో రాత్రులు వారి సంక్షేమం కోసం కృషి చేశాడు. స్టేట్ అసెంబ్లీలో మాట్లాడినా, బయట కార్మిక సంఘాలలో మాట్లాడినా ఆయన వాగ్ధాటికి ఎదురుండేది కాదు. విషయం సూటిగా, స్పష్టంగా, దృఢంగా, బలంగా చెప్పేవాడు. నల్లగొండ జిల్లా హుజూర్ నగర్ నుండి శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957లో మెదక్ నుండి పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయాడు.

శాసనమండలికి ఎన్నికై 1969లో కన్నుమూసే దాకా కమ్యూనిస్టు నేతగా ఆ పదవిలో కొనసాగాడు.

మత విశ్వాసం:-

*మఖ్దూం బాల్యమంతా మతవిశ్వాసాలకు అనుగుణంగానూ, కష్టాల కడలిగానూ సాగింది. మజీద్‌ను శుభ్రంచేయడం, నీళ్ళు పట్టడం, క్రమం తప్పకుండాఐదుసార్లు నమాజు చేయడం

*మఖ్దూం ప్రతీ ఉదయం ఒక్కపైసాతో తాందూరీ రొట్టె తిని సాయంత్రంవరకు గడిపేవాడు.

*ఈయన చదివే ఉర్దూకవితలను దాశరథి తెలుగులో అనువదిస్తూ గానం చేసేవాడు.బెర్నార్డ్ షా నాటకానికి ఉర్దూ అనువాదాన్ని టాగోర్ సమక్షంలో ప్రదర్శించగా రవీంద్రుడు వేదికపైకివచ్చి మఖ్దూంను అభినందించాడు.

సొంత ఇల్లులేని మఖ్దూం మజీదులోనే జీవించాడు

*మఖ్దూం "సారా సంసార్ హమారాహై/ పూరబ్, పశ్చిమ్, ఉత్తర్, దక్కన్/ హం అమెరికీం/ హం ఆఫ్రింగీ/ హం చీనీ/ జాం బజాన్ వతన్" అంటూ అంతర్జాతీయ వాదాన్ని ప్రకటించాడు.

"దొంగల బెడదకు భయపడి ఒక మంచి తాళం కొనమని భార్య అడిగితే " మఖ్దూం ఇల్లుదోచుకోవడానికి ఎవడూ శ్రమ తీసుకోడు" అని చెప్పాడు.

*మఖ్దూం మతాన్నీ, మత విశ్వాసాలనూ గౌరవించాడు. మత దురహంకారాన్ని నిరసించాడు. తన చిన్ననాటి కష్టాలను గుర్తుంచుకొని ఆబాధలు మరెవరికీ రాకూడదనీ, శ్రమజీవుల రాజ్యంతోనే అది సఫలమౌతుందనీ భావించాడు.

*__ప్రముఖ అధ్యాపకుడు__/ **ఉర్దూ కవి**:- 'షాయరే ఇంక్విలాబ్' (ఉద్యమ కవి, విప్లవ రచయిత) బిరుదాంకితుడు. కవియేగాక నాటక కర్త, గాయకుడు, నటుడు కూడా. ఇతని గజల్ లు, పాఠ్యాంశాలలోను, సినిమాలలోనూ ఉపయోగించాడు.ఆయన రాసిన 'ఏ జంగ్ హై జంగే ఆజాదీ' 'ఎక్ చంబేలీకె మండ్వే తలే' అనే గీతాలు ప్రసిద్ధి పొందాయి.ఉర్దూ మహాకవిగా ప్రపంచాన్ని ఉర్రూతలూగించాడు.

*'ఫిర్ ఛిడీ బాత్, బాత్ ఫూలోం కి' అను గజల్ (గేయం) సుప్రస

*1944లో సుర్ఖ్ సవేరా (అరుణోదయం),

*1961లో గుల్ ఎ తర్ (తాబీపూవు),
*1966లో బిసాతే రక్స్ (నాట్య వేదిక) పేర మూడు కవితా సంపుటాలను రచించాడు.
*1944-51 మధ్యకాలంలో 'తెలంగాణ' అనే కవిత రాశాడు.
ఏ జంగ్ హై జంగే ఆజాదీ
ఆజాదీ కె పర్చమ్ కె తలె
హం హింద్ కె రహ్నే వాలోం కి
మెహకూమోం కి మజ్బూరోం కి
దహెఖానోం కి మజ్దూరోం కి
ఆజాది కే మత్వాలోం కి
యే జంగ్ హై జంగే ఆజాదీ"
అనే ఆయన గీతం అంతర్జాతీయ గీతంగా రూపుదిద్దుకుంది. (ఇది స్వాతంత్ర్య సమరం. మేం అమెరికన్‌లం, మేం ఆఫ్రికన్‌లం, చైనీయులం, ప్రపంచమంతా మేమే - ప్రపంచమంతా మాదే')

సారా సంసార్ హమారా హై
పూరబ్, పశ్చిమ్, ఉత్తర్, దక్కన్
హం అమెరీకి, హం ఆఫ్రంగి
హం చీనీ జాం బాజానె వతన్"
మఖ్దూమ్ కవిత్వాన్ని గజ్జెల మల్లాడ్డి చాలావరకు తెలుగులోకి అనువదించాడు. ఆయన జీవితం గురించి, సాహిత్య కృషి గురించి డా॥ రాజబహుదూర్ గౌర్, దేవులపల్లి మదన్ మోహన్‌రావు ప్రభృతులు రాశాడు. అంజుమనే తరఖీ ఉర్దూ, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వంటి సాహిత్య, సాంస్కృతిక సంస్థలలో ముఖ్యుడు మఖ్దూమ్.
మఖ్దూం కార్మిక నాయకుడు, శాసన మండలి సభ్యుడు. ఫాసిజానికి వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకోసం క్రియాశీలంగా రాజకీయాల్లో పాల్గొన్నాడు. అందరూ కలిసి భోజనం చేసే దస్తర్‌ఖాన్ల గురించి కల గన్నాడు. ప్రగతిశీల భావాలతో పీడితుల పక్షాన కలమెత్తి నమ్మిన సిద్ధాంతానికి జీవితాన్నంకితం చేసి అమరుడైనాడు. కమ్యూనిస్టు అయిన మఖ్దూం. మతాన్ని దూషించలేదు

అనుసరించలేదు. హైద్రాబాద్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ శాఖకు తొలి కార్యదర్శి. నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రపంచ ప్రసిద్ధ తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య పాత్రధారి. సాయుధ పోరాటానికి ముందు కారాగార శిక్షలు, పోరాటం తర్వాత అజ్ఞాత వాసం.హైద్రాబాద్ రాష్ట్ర శాసనసభ్యుడు (1952) శాసనమండలి సభ్యుడు, ప్రతిపక్ష నేత (1956-1969), భారత కార్మిక వర్గ విప్లవ చరిత్రలో ముఖ్య పాత్రధారి. ఎఐటియుసికి జాయింట్ సెక్రటరీ.నిజాముకు వ్యతిరేకంగా తెలంగాణా సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించాడు. ఢిల్లీలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ సమాఖ్య (ఎ.ఐ.టి.యు.సి.) జాయింట్ సెక్రటరీగా కొంత కాలం ఢిల్లీలో ఉన్నాడు.1952-55 మధ్య చైనా, సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ దేశాలు, ఆఫ్రికన్ దేశాలు తిరిగి వచ్చాడు. ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య ప్రధాన కార్యాలయం వియాన్నాలో (1953-54) పనిచేశాడు.






# ప్రజల చేతిలో కవితా ఖడ్గం మఖ్దూం

భూపతి వెంకటేశ్వర్లు

**బానిసత్వపు చీకటిని రాత్రి కూడా భరించలేదు**
**అందుకే స్వేచ్ఛా కిరణాలు ఉషోదయం కోసం కాంతిరేఖ**
**ఏదో కాలానికి కలం ఎదురెదుతుంది**
**అధిపత్య చీకట్లే నినాదాలై నిద్రలేపుతాయి**
**హయాత్ లేకెచలో - కాయానాత్ లేకె చలో**
**చలోతో సారే జమానేకొ సాథ్ లేకె చలో!**

పదం పదం కలిపితే సబ్బండ వర్గాల ఐక్యతా రాగం అవుతుంది. ఆ కవిత్వం సమసమాజం కోసం స్వప్నిస్తుంది. అసమానతలను తొలగించాలని ఆరాటపడుతుంది. ఆ కలానికి పోరాటం తెలుసు. ప్రేమించడం తెలుసు. ఆ కవిత్వ కెరటానికి పేరుంటే... అది మఖ్దూం మొహినుద్దీన్‌లా హైదరాబాద్ వీధుల్లో తిరుగుబాటు పాట పాడుతుంది. పుట్టడం చావటం మనిషి జీవితం కాదు. జీవిత సారాన్ని జగతికి అందించడం. మరణం తర్వాత కూడా జీవించడం ఓ ప్రత్యేకత. కత్తులెన్ని దూసినా.. కలాన్ని, కథనాన్నీ వదలలేదు. అమ్మలేదు ఆశయాలు! నమ్మకాదు నమ్మకాలు! ప్రజలనే నమ్ముకున్న నిఖార్సైన నిలువెత్తు విగ్రహం మఖ్దూం మొహినుద్దీన్. "చమేలేకీ మండ్వాతలే దోబన్ ప్యార్‌కే ఆగ్‌మే జల్‌గయె. ప్రజల కొరకు నడువు.. జనం కోసమే నిలబడు.. తెరవెనక నుండి వెన్నుతడుతున్నట్టుగా ఆయన కవిత్వం వుంటుంది.

మఖ్దూం ఒక వ్యక్తికాదు.. శక్తి.. కవి, గాయకుడు.. నటుడు, నాటకకర్త.. అధ్యాపకుడు, కార్మిక నాయకుడు, కమ్యూనిస్టు కార్యకర్త, శాసనమండలి సభ్యుడు. అతనొక బహుముఖ ప్రజ్ఞాశాలి.

**భారతావనిలో అగ్రగామి తెలంగాణ**
**ఆహ్వానం పలుకుతుంది కొత్తదిశకు**
**తెలంగాణ విప్లవాల పురిటిగడ్డ**
**తెలంగాణ దాహార్తి పెదాలకు శిశిరంల అందించే అమృతం**
**నిశిరాత్రి గుండెల్లో కాగడాల ఊరేగింపు**
**నాపుష్టి నాస్పష్టి నా జీవన సర్వస్వంతో**
**తేజోమూర్తులైన పోరాట యోధులకు సలామ్!**

విముక్తి ప్రదాతలైన చంద్రులకు లాల్‌సలామ్!

యుద్ధం - విజయాలను వరించే స్వాతంత్ర్య యుద్ధం) అనే మహత్తర నినాదానికి పూనిక చైతన్యానికి గుర్తు, పోరాటపు ఎరుక, కవితా బావుటా.. కనుకనే 'తన బ్రతుకుని చూచి బ్రతుకు తానే తలవంచుకుంది' అని గ్రహించగలిగాడు. మానవాళి మనుగడకని మంచిలోకం ఒకటుంటుందా? వినాశాల ఈ భూమికి విశ్వనరుడు ఉన్నాడా? అని ప్రశ్నించాడు. రైతుకు రొట్టె ఇవ్వని భూమెందుకు? అందుకే కాల్చేయండి గోధుమ కంకుల్ని అంటాడు. మన నగరం గురించి.. "మూసిన కిటికీలు.. మూగవడిన నిండు గొంతులు... కూలిపోతున్న కుడ్యాలు (గోడలు)... పెదవుల మీద సీళ్ళు వేసుకున్న ద్వారాలు.. ఇండ్లల్లో యేండ్లుగా శవాలు నివసిస్తున్నాయి. నేటినగర దర్పణం ఈ కవిత.



ఒక విశాలమైన వ్యక్తిత్వం, విలక్షణమైన మనస్తత్వం వున్నవాడు. మఖ్దూమ్. అతని రచనలు ఎంత ఉత్తమమైనవో జీవన క్రమం అంతే ఉత్తేజకరమైనది. ఒక సాధారణ ముస్లిం కుటుంబం మెదక్‌జిల్లా జోగిపేట మండలం ఆందోల్ గ్రామంలో పుట్టిపెరిగాడు. పూర్తిపేరు అబూ సయీద్ మొహ్మద్ మఖ్దూం మొహినుద్దీన్ ఖాద్రీ. హిజ్రీ 1327 అనగా 4 ఫిబ్రవరి 1908న జన్మించాడు. వీరి తండ్రి మహమ్మద్ గౌస్. పరమభక్తుడు. తల్లి ఉమ్దాబేగం. ఈమె తన భర్త మరణానంతరం వేరే వివాహం చేసుకొని సంతానాన్ని విడిచి వెళ్ళిపోయింది. అప్పుడు పినతండ్రి బషీరుద్దీన్ చేరదీసి వారిని ఉన్నంతలో స్వేచ్ఛగా పెంచారు. పుస్తకాల పట్లప్రేమ, దు:ఖిదుల పట్ల సానుభూతి, కష్టాలు, కన్నీళ్ళతో కలిసి పెరిగారు. కనుకనే ఆయనలో ప్రగాఢమైన విశ్వాసం తొణికిసలాడేది.

**'రా...! ఈ శిథిలాలపైన స్వాతంత్ర్య పతాకమెత్తు..!**
**రా...! ఈ శిథిలాలపైన రక్త పతాకమ్మునెత్తు...!!**

కొన్ని రచనలు చూస్తే.. కోడి సరిహద్దుగోడ ఎత్తుకే ఎగరగలదు. డేగ ఆకాశం అంచుల వరకు ఎగరగలదు.

కోసం క్రియాశీలంగా రాజకీయాల్లో పాల్గొన్నాడు. పీడితుల పక్షాన నిలిచి దురహంకారుల దమనకాండపై పెన్ను పోరాటం నిర్వహించినాడు. పిడికిలి బిగించి నిజాం సంకెళ్ళను తుత్తునియలు చేశాడు. కవిగా కామ్రేడ్‌గా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకెదిగి మహనీయుడుగా వెలుగొందారు. కాలంతో పరుగెత్తారు. భూత, భవిష్యత్, వర్తమానాన్ని అధ్యయనం చేయడం. అన్నింటి కంటే మించి రాజకీయ విశ్వాసం, తోటివారితో కలిసి మెలిసి పని చేయించాలనే ఆదుర్దా, శ్రద్ధ, పట్టుదల నిరంతరం తొణికిసలాడేది. ఓర్పులేనివాడెప్పుడూ ఓదార్చలేడు. దయలేనివాడెప్పుడు పోరాడలేడు. ప్రేమించే వాళ్ళదే జీవితం. అంటూ ప్రేమ, వ్యంగ్య కవితల స్థాయినుండి ఎదిగి స్వాతంత్ర్యానికి పూర్వం సాగిన దారుణ వేదనలను బలంగా చిత్రించేటట్లు చేసింది.

మఖ్దూం విద్యాభ్యాసం ఆందోల్ నుండి ఎఫ్.ఐ. 1929లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పూర్తయింది. ఇంటా బయటా విరివిగా పుస్తకాలు చదవటం, వివిధ సాహిత్య అధ్యయనాలను కొనసాగించారు. 1936 ఎం.ఎ. పట్టా పుచ్చుకొన్నారు. హైదరాబాద్‌లోని సిటీ కాలేజీలో ఉపాధ్యాయ వృత్తిలో చేరారు. రాబియా బేగంతో వివాహమైంది. మంచి రచనలు చేయాలనే ఆలోచనతో సుర్ఖ్‌సవేరా (అరుణోదయం) గుల్‌ఎతార్ (తాజాపూవు) బిసాతేరక్స్ (నాట్యవేదిక) పేర కవితా సంపుటాలను ప్రచురించారు. ఇలా తెలంగాణ కవిత సంచలనం సృష్టించింది. కలంపై ఆంక్షల కుట్ల పడుతున్నాయి. రహస్య జీవితంలోకి వెళ్లారు. జైలు జీవితం గడిపారు. జైలులో అనేక కవితలు రాశారు. జీవితాలు జైళ్ళపాలయినా చిత్రహింసలకు గురైనా దేశానికి చెర వీడలేదు. కటకటాల నుండి ఆమెకు (దేశానికి) విముక్తి కలగకపోవడమన్నదే బాధలను మించిన బాధ అని మఖ్దూం భావించారు.

సాహిత్యాన్ని, సాంస్కృతిక కోణాన్ని భిన్నమైన రీతిలో

చెందారు. 1941లో హైదరాబాద్ ఉర్దూ అభ్యుదయ రచయితల సంఘ స్థాపనకు పూనుకున్నారు. 1942లో అభ్యుదయ రచయితల సమావేశాన్ని ఏర్పాటు చేసినారు. ప్రపంచ ప్రఖ్యాత నాటక కర్తల నాటకాలను అనుసృజన చేసి నటించి శభాష్ అనిపించుకున్నారు. 'ఉస్‌కేనా ఖాన్' నాటక ప్రదర్శనను చూసిన రవీంద్రనాథ్ ఠాగూర్, సరోజినీ నాయుడు ప్రశంసలందుకున్నారు. విప్లవానికి ఆహ్వానం పలుకుతూ ప్రాణప్రదంగా విప్లవాన్ని ఆలకిస్తారు. ఈ లోకం నీకోసం ఎంత పరితపించేనో.. ఈ ధరిత్రి నీ రాకకు ఎంత నిరీక్షించేనో.. తోరణాలు తీరి జనం దారుల్లో నిలిచిరే పదపదవే గీతమా పద వేనా ప్రాణమా.. బతుకును నడిపించినట్టి పాటలు చెర జిక్కినే... గుడి మూపున మత మౌఢ్యపు గోపురాలు నిలిచెనే... నాటి పాట నేటికి ప్రజాకళాకారులు పాడుతుంటే నూతనోత్తేజం కట్టలు తెగి పారుతుంది. కమ్యూనిస్టుగా, కార్మిక సంఘాల నాయకుడుగా సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన నాయకులలో ఒకరుగా యావత్తు ప్రజల మన్ననలు చూరగొన్నారు. తోటి ముస్లిం సోదరులతో కలిసి జీవితాంతం మతాన్ని దూషించలేను, అనుసరించలేను. నల్లగొండ జిల్లా హుజూర్‌నగర్ శాసనమండలి సభ్యుడుగా ఎంపికయ్యారు. వారి గజల్స్ సినిమాలో పాటలయ్యాయి. తెలంగాణ కవిత తెలుగులో దాశరథి తెలుగుపిల్లగా అనువదించారు. ఆయన కవిత్వం అనేక భాషల్లో అనువదించబడింది. అతను 'మేధావులకు ఓ లైబ్రరీ - సంస్కృతినీ, నాగరికతనూ కోరేవారికి ఒక ఆయుధగారం, ఒక జమానా దాకా మఖ్దూం లాగా, ఒక వ్యక్తిలో వివిధ విశిష్టలున్నవాడు జన్మించటం అరుదు" చిన్ననాటి మిత్రుడు, ఉద్యమ సహచరుడు రాజ్ బహదూర్‌గౌర్ వ్యక్తం చేసిన కవితోక్తులు! అతనిలో ఒక మానవున్ని విశ్వమానవున్ని చూశాను. అని ప్రముఖ కవి మఖ్దూంను జ్ఞాపకం చేసుకున్నారు. చెవుల్లోనే కాదు, నరనరాన ఉరకలు వేస్తున్న ప్రతి నెత్తురు బొట్టులోనూ మఖ్దూం కంఠస్వరం అతని రాగం ప్రతిధ్వనిస్తాయి. సాహిత్య సాంస్కృతిక, శ్రామిక వర్గాన్ని దు:ఖసాగరంలో ముంచి 25.8.1969న పరమపదించారు. కాగా మఖ్దూం రచనలు, అనువాదాలు, సంకలనాలు యువతకు అందుబాటులో లేవు. కనీసం

## తొలి జీవితం - రచనా ప్రస్థానం

బతకడానికి పెయింటింగ్స్, సినిమా తారల ఫొటోలు అమ్మాడు. ట్యూషన్లు చెప్పాడు, పత్రికల్లో పనిచేశాడు. ఆయన రాసిన 'గోథే ప్రేమ లేఖలు' 'మక్తబా' అనే స్థానిక ఉర్దూ పత్రిక అచ్చేసింది. (ఆ పత్రిక సంపాదకుడు అబ్దుల్ ఖాదరీ సర్వరీ తర్వాతి కాలంలో కాశ్మీర్ వెళ్ళిపోయి అక్కడ ఉర్దూ ప్రొఫెసర్‌గా పనిచేశాడు).

ఉస్మానియా యూనివర్సిటీలో మఖ్దూమ్ (1934-37) హాస్టల్‌లో ఉండేవాడు. అక్కడ తన తొలి కవిత 'టూర్' 1934లో రచించాడు. మఖ్దూమ్, కవి గా, నాటక రచయితగా, నటుడిగా ప్రసిద్ధుడయ్యాడు. 1934లో బెర్నార్డ్ షా నాటకానికి 'హోష్ కె నా ఖూన్' అనే ఉర్దూ అనుసరణ రాసి హైద్రాబాద్‌లో రవీంద్రనాథ్ ఠాగూర్ సమక్షంలో ప్రదర్శించాడు. గురుదేవులు ఆ నాటకం చూసి ఆనందం పట్టలేక, నాటక ప్రదర్శన అయిపోగానే స్టేజిపైకి వెళ్ళి మఖ్దూమ్‌ని అభినందించి, తన శాంతినికేతన్‌కు వచ్చి చదువుకోవాల్సిందిగా ఆహ్వానించాడు. మఖ్దూమ్ 'మర్షదే కామిల్' అనే మరో నాటకం రాశాడు. 1937లో మఖ్దూమ్ తన 29వ యేట ఎం.ఎ. డిగ్రీ తీసుకున్నాడు. 'ఉర్దూ నాటకం'పై ఒక పరిశోధన పత్రం కూడా రాశాడు. హైకోర్టు పక్కన గల సిటీ కాలేజీలో అధ్యాపకుడిగా ఉద్యోగం దొరికింది. కమ్యూనిస్టు రహస్య పత్రిక 'నేషనల్ ఫ్రంట్' సంపాదించి చదివేవాడు.

నాగపూర్ కామ్రేడ్ల సహాయంతో 1930-40లలో హైద్రాబాద్‌లో 'స్టూడెంట్స్ యూనియన్' ప్రారంభించాడు. 1940లో తన సహచరులతో కలిసి కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. చంద్ర రాజేశ్వరరావు, గులాం హైదర్, రాజ బహుదూర్ గౌర్, హమీదలీ ఖాద్రీ లాంటి నాయకులతో కలిసి పనిచేస్తుండేవాడు."రైతుకు రొట్టె నివ్వని పొలమెందుకు, కాల్చేయండి ప్రతి గోధుమ కంకిని!" అనే ఇక్బాల్ కవితను నినదించేవాడు. అక్తర్ హుస్సేన్ రాయ్‌పురి, సిబ్తె హసన్‌లతో కలిసి హైద్రాబాద్‌లో

'అభ్యుదయ రచయితల సంఘం' స్థాపించాడు. సరోజినీ నాయుడు నివాసమైన గోల్డెన్ త్రెషోల్డ్లో డాక్టర్ జయసూర్య, జె.వి.నరసింగరావులతో కలిసి సాహిత్య, సామాజిక, రాజకీయ అంశాలపై చర్చలు జరుపుతుండేవాడు. చార్మినార్ సిగట్ ఫ్యాక్టరీ, బట్టల గిర్నీ, అల్విన్, షాబాద్ సిమెంట్, ఎన్ ఎస్సార్ రైల్వే ఎంప్లాయిస్, ఎలక్ట్రిసిటీ, సి.డబ్ల్యు.డి. మున్సిపాలిటీ, బటన్ ఫ్యాక్టరీ వంటి వందల కంపెనీల్లోని కార్మిక సంఘాలకు మఖ్దూమ్ అధ్యక్షుడయ్యాడు. అహో రాత్రులు వారి సంక్షేమం కోసం కృషి చేశాడు. స్టేట్ అసెంబ్లీలో మాట్లాడినా, బయట కార్మిక సంఘాలలో మాట్లాడినా ఆయన వాగ్ధాటికి ఎదురుండేది కాదు. విషయం సూటిగా, స్పష్టంగా, దృఢంగా, బలంగా చెప్పేవాడు. నల్లగొండ జిల్లా హుజూర్ నగర్ నుండి శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957లో మెదక్ నుండి పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయాడు. శాసనమండలికి ఎన్నికై 1969లో కన్నుమూసే దాకా కమ్యూనిస్టు నేతగా ఆ పదవిలో కొనసాగాడు.

## <u>హాస్య ప్రియుడు</u>:-

తన జూనియర్, హాస్టల్ మేట్ ఒకతను ఎప్పుడూ పచ్చ శాలువా కప్పుకుని తిరుగుతూ ఉండేవాడు. ఓ రోజు అతని శాలువాను ఎవరో దొంగిలించాడు. అది తెలిసి అతణ్ణి ఆట పట్టించడానికి మఖ్దూమ్ 'పిలా దుశాల' అనే పాట రాశాడు. హాస్యోక్తులు చిందిస్తూ, లయబద్ధంగా సాగే ఆ పాట హైద్రాబాద్ విద్యార్థిలోకంలో ఎంతో ప్రాచుర్యం పొందింది. ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ సరదాగా, మంచి స్నేహితుడిలా ఉండే మఖ్దూమ్ విద్యార్థులందరికీ ఆత్మీయుడిగా ఉండేవాడు.
హైద్రాబాద్ రాష్ట్ర అసెంబ్లీలో బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఫూల్‌చంద్ గాంధీ ఆరోగ్యశాఖ మంత్రి. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడైన మఖ్దూమ్ ఆ శాఖలోని అవకతవకలు ఎత్తి చూపుతూ "ఫూల్ చన్ద్ - కాంటే బహుత్"

(పువ్వులు కొంచెం - ముళ్ళేమో ఎక్కువ) అని చలోక్తి విసిరాడు.ఎంతటి గాఢమైన విషయాన్నైనా సున్నితమైన హాస్యాన్ని జోడించి, టూకీగా చెప్పేవాడు.
ఆయన జైల్లో ఉన్నప్పుడు అన్నంలో ఒకసారి ఉడికిన తేలు బయటపడింది. "శాఖాహారులకు ఇలా బలవంతంగా మాంసాహారం వడ్డించడం తగదు" అన్నాడు. నాసిరకం కూరలని నిరసిస్తూ ఆకుకూరలతో తాళ్ళు పేని జైలర్‌కు బహూకరించాడు.

***విశేషాలు:-***

మఖ్దూం బాల్యమంతా మతవిశ్వాసాలకు అనుగుణంగానూ, కష్టాల కడలిగానూ సాగింది. మజీద్‌ను శుభ్రంచేయడం, నీళ్ళు పట్టడం, క్రమం తప్పకుండా ఐదుసార్లు నమాజు చేయడం
మఖ్దూం ప్రతీ ఉదయం ఒక్కపైసాతో తాందూరీ రొట్టె తిని సాయంత్రంవరకు గడిపేవాడు.
ఈయన చదివే ఉర్దూకవితలను దాశరథి తెలుగులో అనువదిస్తూ గానం చేసేవాడు.
బెర్నార్డ్ షా నాటకానికి ఉర్దూ అనువాదాన్ని టాగోర్ సమక్షంలో ప్రదర్శించగా రవీంద్రుడు వేదికపైకివచ్చి మఖ్దూంను అభినందించాడు.
సొంత ఇల్లులేని మఖ్దూం మజీదులోనే జీవించాడు
మఖ్దూం "సారా సంసార్ హమారాహై/ పూరబ్, పశ్చిమ్, ఉత్తర్, దక్కన్/ హం అమెరికీం/ హం ఆఫ్రింగీ/ హం చీనీ/ జాం బజాన్ వతన్" అంటూ అంతర్జాతీయ వాదాన్ని ప్రకటించాడు.
దొంగల బెడదకు భయపడి ఒక మంచి తాళం కొనమని భార్య అడిగితే " మఖ్దూం ఇల్లుదోచుకోవడానికి ఎవడూ శ్రమ తీసుకోడు" అని చెప్పాడు.
మఖ్దూం మతాన్నీ, మత విశ్వాసాలనూ గౌరవించాడు. మత దురహంకారాన్ని నిరసించాడు. తన చిన్ననాటి కష్టాలను గుర్తుంచుకొని ఆబాధలు మరెవరికీ రాకూడదనీ, శ్రమజీవుల రాజ్యంతోనే అది సఫలమౌతుందనీ భావించాడు

అతన్ని షాయర్-ఎ-ఇంక్విలాబ్ ‘(‘ విప్లవ కవి ‘) అని పిలుస్తారు. అతని గజల్స్ మరియు సాహిత్యం చాలా హిందీ చిత్రాలలో ఉపయోగించబడ్డాయి. అతని ముఖ్యమైన రొమాంటిక్ గజల్స్ ఉన్నాయి: -ఏక్ చమేలి కే మండ్వే తలే, ఆప్ కి యాద్ ఆతి రాహి రాత్ భర్ మరియు ఫిర్ చిది రాత్, బాత్ ఫూలాన్ కి.

మఖ్దూం కార్మిక నాయకుడు, శాసన మండలి సభ్యుడు. ఫాసిజానికి వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకోసం క్రియాశీలంగా రాజకీయాల్లో పాల్గొన్నాడు. అందరూ కలిసి భోజనం చేసే దస్తర్‌ఖాన్ల గురించి కల గన్నాడు. ప్రగతిశీల భావాలతో పీడితుల పక్షాన కలమెత్తి నమ్మిన సిద్ధాంతానికి జీవితాన్నంకితం చేసి అమరుడైనాడు. కమ్యూనిస్టు అయిన మఖ్దూం. మతాన్ని దూషించలేదు అనుసరించలేదు. హైద్రాబాద్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ శాఖకు తొలి కార్యదర్శి. నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రపంచ ప్రసిద్ధ తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య పాత్రధారి. సాయుధ పోరాటానికి ముందు కారాగార శిక్షలు, పోరాటం తర్వాత అజ్ఞాత వాసం

***<u>ఉద్యమాలు - పదవులు – రాజకీయాలు</u>***:-మఖ్దూం కార్మిక నాయకుడు, శాసన మండలి సభ్యుడు. ఫాసిజానికి వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకోసం క్రియాశీలంగా రాజకీయాల్లో పాల్గొన్నాడు. అందరూ కలిసి భోజనం చేసే దస్తర్‌ఖాన్ల గురించి కల గన్నాడు. ప్రగతిశీల భావాలతో పీడితుల పక్షాన కలమెత్తి నమ్మిన సిద్ధాంతానికి జీవితాన్నంకితం చేసి అమరుడైనాడు. కమ్యూనిస్టు అయిన మఖ్దూం. మతాన్ని దూషించలేదు అనుసరించలేదు. హైద్రాబాద్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ శాఖకు తొలి కార్యదర్శి. నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రపంచ ప్రసిద్ధ తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య పాత్రధారి. సాయుధ పోరాటానికి ముందు కారాగార శిక్షలు, పోరాటం తర్వాత అజ్ఞాత వాసం.హైద్రాబాద్ రాష్ట్ర శాసనసభ్యుడు (1952) శాసనమండలి సభ్యుడు, ప్రతిపక్ష నేత (1956-1969), భారత కార్మిక వర్గ విప్లవ చరివూతలో ముఖ్య పాత్రధారి. ఎఐటియుసికి జాయింట్ సెక్రటరీ.నిజాముకు వ్యతిరేకంగా తెలంగాణా సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించాడు. ఢిల్లీలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ సమాఖ్య (ఎ.ఐ.టి.యు.సి.) జాయింట్ సెక్రటరీగా కొంత కాలం ఢిల్లీలో ఉన్నాడు.1952-55 మధ్య చైనా, సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ దేశాలు, ఆఫ్రికన్ దేశాలు



తిరిగి వచ్చాడు. ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య ప్రధాన కార్యాలయం వియాన్నాలో (1953-54) పనిచేశాడు.

## సాహిత్యము:

ప్రముఖ అధ్యాపకుడు, ఉర్దూ కవి. 'షాయరే ఇంక్విలాబ్' (ఉద్యమ కవి, విప్లవ రచయిత) బిరుదాంకితుడు. కవియేగాక నాటక కర్త, గాయకుడు, నటుడు కూడా. ఇతని గజల్ లు, పాఠ్యకాంశాలలోను, సినిమాలలోనూ ఉపయోగించాడు.ఆయన రాసిన 'ఏ జంగ్ హై జంగే ఆజాదీ' 'ఎక్ చంబేలీకె మండ్వే తలే' అనే గీతాలు ప్రసిద్ధి పొందాయి.ఉర్దూ మహాకవిగా ప్రపంచాన్ని ఉర్రూతలూగించాడు.

'ఫిర్ ఛిడీ బాత్, బాత్ ఫూలోం కి' అను గజల్ (గేయం) సుప్రసిద్ధి.
1944లో సుర్ఖ్ సవేరా (అరుణోదయం),
1961లో గుల్ ఎ తర్ (తాబీపూవు),
1966లో బిసాతే రక్స్ (నాట్య వేదిక) పేర మూడు కవితా సంపుటాలను రచించాడు.
1944-51 మధ్యకాలంలో 'తెలంగాణ' అనే కవిత రాశాడు.
ఏ జంగ్ హై జంగే ఆజాదీ
ఆజాదీ కె పర్చమ్ కె తలె
హం హింద్ కె రహ్నే వాలోం కి
మెహకూమోం కి మజ్బూరోం కి
దహెఖానోం కి మజ్దూరోం కి
ఆజాది కే మత్వాలోం కి
యే జంగ్ హై జంగే ఆజాదీ"
అనే ఆయన గీతం అంతర్జాతీయ గీతంగా రూపుదిద్దుకుంది. (ఇది స్వాతంత్ర్య సమరం. మేం అమెరికన్‌లం, మేం ఆఫ్రికన్‌లం, చైనీయులం, ప్రపంచమంతా మేమే - ప్రపంచమంతా మాదే')

సారా సంసార్ హమారా హై
పూరబ్, పశ్చిమ్, ఉత్తర్, దక్కన్
హం అమెరీకి, హం అఫ్రంగి
హం చీనీ జాం బాజానె వతన్"

మఖ్దూమ్ కవిత్వాన్ని గజ్జెల మల్లాడ్డి చాలావరకు తెలుగులోకి అనువదించాడు. ఆయన జీవితం గురించి, సాహిత్య కృషి గురించి డా॥ రాజబహుదూర్ గౌర్, దేవులపల్లి మదన్ మోహన్‌రావు ప్రభృతులు రాశాడు. అంజుమనే తరఖి ఉర్దూ, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వంటి సాహిత్య, సాంస్కృతిక సంస్థలలో ముఖ్యుడు మఖ్దూమ్.

**తెలంగాణా సాయుధ పోరాటం**



తెలంగాణా పోరాటం 1946-51 మధ్యన కమ్యూనిస్టుల నాయకత్వంలో ఏడవ నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్కు వ్యతిరేకంగా జరిగింది.ఈ పోరాటంలో నాలుగున్నర వేల మంది తెలంగాణ ప్రజలు తమ ప్రాణాలు కోల్పోయారు.హైదరాబాద్ స్టేట్‌లో అంతర్భాగంగా తెలంగాణ ప్రాంతం బ్రిటిష్ పాలనతో ఎలాంటి సంబంధం లేకుండా ఆసఫ్ జాహీల పాలనలో ఉంది.నిజాం హాలీ సిక్కా, ఇండియా రూపాయి రెండూ వేర్వేరు.1948లో కలకత్తాలో అఖిలభారత కమ్యూ నిస్టు పార్టీ మహాసభ "సంస్థానాలను చేర్చుకోవడానికి ఒత్తిడి చేసే అధికారం యూనియన్ ప్రభుత్వానికి లేదు' అని తీర్మానించింది.మఖ్దుం మొహియుద్దీన్ సహా మరో ఐదుగురు కమ్యూనిస్టు నాయకులపై ఉన్న వారంట్లను నిజాం ప్రభుత్వం ఎత్తివేసింది.కమ్యూనిస్టు పార్టీ మీద ఉన్న నిషేధాన్ని

తొలగించింది. హైదరాబాద్ రాజ్యం స్వతంత్రంగా ఉండాలని, అదే కమ్యూనిస్టు పార్టీ విధానమని రాజబహదూర్ గౌర్ ప్రకటించారు.ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు, దేశ్ ముఖ్ లు, జమీందారులు, దొరలు గ్రామాలపై పడి నానా అరాచకాలు సృష్టించారు. ఫలితంగా ఆనాటి నుంచి కమ్యూనిస్టుల వైఖరిలో మార్పు వచ్చింది. రజాకార్ సైన్యాన్ని ప్రజాసైన్యంగా అభివర్ణించిన కమ్యూనిస్టులు సాయుధ పోరాటాన్ని ప్రారంభించారు.

**నేపథ్యం**:

తెలంగాణ సాయుధ పోరాటానికి మూలాలు నిజాం నిరంకుశ పాలనలో ఉందని చారిత్రికులు పేర్కొన్నారు. హైదరాబాద్ రాజ్యంలో పాలకుడు ఏడో నిజాం ఉస్మాన్ అలీఖాన్ స్థాయి నుంచి గ్రామాల్లోని దొరల వరకూ సాగిన అణచివేత విధానాలకు నిరసనగా ఈ పోరాటం మొలకెత్తింది. వెట్టి చాకిరి, భావవ్యక్తీకరణపై తీవ్ర ఆంక్షలు, మాతృభాషలపై అణచివేత, మతపరమైన నిరంకుశ ధోరణులు వంటి ఎన్నో పరిణామాలు నేపథ్యంగా నిలిచాయి. ఇవే కాక ప్రభుత్వం ప్రజలపై బలవంతులైన దొరలు, ఇతర శక్తులు దౌర్జన్యం చేయడాన్ని అడ్డుకోలేదు. 1830ల్లోనే హైదరాబాద్ రాజ్య స్థితిగతుల గురించి తన కాశీయాత్రచరిత్రలో వ్రాసిన తొలి తెలుగు యాత్రాచరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య ఈ విషయాలు ప్రస్తావించారు. 1820-30ల నడుమ రెండు సార్లు హైదరాబాద్ రాజ్యాన్ని, నగరాన్ని సందర్శించిన ఆయన హైదరాబాద్ నగరంలో ఆయుధపాణులైన వ్యక్తులు మెత్తనివారిని (బలహీనులను) కొట్టి నరికే పరిస్థితి వుందని, అందుకు గాను యాత్రికులు విధిగా కొందరు బలవంతులైన ఆయుధపాణులను తీసుకునే బయట తిరగాల్సివుంటుందని వ్రాశారు. సుంకాల వసూలు వ్యవస్థ గురించి వ్రాస్తూ హైదరాబాద్ నగరంలో సుంకాలు వసూలుచేసేవారు సరిగా ఇవ్వనివారిని చంపినా అడిగే దిక్కులేదని వ్రాసుకున్నారు.

మరణం:-- **1969,** ఆగష్టు 25 తేదీన గుండెపోటుతో ఢిల్లీలో చనిపోయాడు. ఆయన పేరిట హైద్రాబాద్, హిమాయత్‌నగర్‌లో సి.పి.ఐ. రాష్ట్ర కార్యాలయం మఖ్దూమ్ భవన్ నిర్మించారు.

**Makhdoom mohiudin**

***AT.Sarojini Devi hall Ramkote***



# Tara Government College, Sangareddy.
# (Autonomous)

(Re-Accredited with 'B' by NAAC)

Affiliated to Osmania University- Hyderabad

## Department of History

## Project Work
## On

## Mallinata suri

**Student Study Project**

**Submitted by the Students of BA 3rd year**


R.Sanjeev- 6058-19-129-563

S.Satish Kumar-6058-19-129-567

S.Venkatesham-6058-19-129-568

**T.Madhukar-6058-19-129-569**

**U.Saikumar-6058-19-129-572**

**V Devidas-6058-19-129-574**

**Tara Government college(A)**
**Sanga Reddy (Sangareddy dist)**

**Guided by**
**L.Vinodha, MA.,(Ph.D)**
**Lecture in History,**
**Department of History**
**Tara Government College(A)**
**Sanga Reddy (Sangareddy Dist.**

# DECLARATION

**We hereby declare that the student study project entitled "Mallinatasuri " IS**

**- submitted by the students of BA 1st Year, Tara Government Degree and PG college, Sanga Reddy. This original project work has been carried under the supervision and guidance of L.Vinodha Faculty in History , Tara Government Degree and PG college, Sanga Reddy.**

**R.Sanjeev- 6058-19-129-563**

**S.Satish Kumar-6058-19-129-567**

**S.Venkatesham-6058-19-129-568**

**T.Madhukar-6058-19-129-569**

**U.Saikumar-6058-19-129-572**

**V Devidas-6058-19-129-574**

**Tara Government College(A)**
**Sanga Reddy (Sangareddy dist)**

**Place :** Sangareddy
**Date :** 12-07-2022

# Acknowledgements

**We would like to express our sincere thanks to Sri Praveena, Principal, Tara Government College (A), Sangareddy and L.Vinodha Lecturer in History, Tara Government College(A), Sangareddy for allowing and guiding us to complete this project .**

**We would also like to sincerely thank all the resource persons for their guidance.**
**We express our special thanks to all the faculty of Tara Government Degree and PG college, Sangareddy, for their encouragement,and support.**
**We also thank all the non -teaching staff of Tara Government Degree and PG College, Sangareddy.**
**We also extend my love to all my family members and friends.**

Tara Government Degree & PG College
Sangareddy (Sangareddy dist)

# CERTIFICATE

**This is to certify that the Student Study Project titled Mallinata suri- is a Bonafide record done by the BA 3rd Year students of this college and this project has not previously formed the basis for the award of any other degree, diploma, associate ship, or any other title thereof in any college or university.**

**L.Vinodha MA., (Ph.D).**
**Lecturer in History,**
**Department of History,**
**Tara Government College(A)**

**Sangareddy (Sangareddy Dist)**

**Place**: Sangareddy
**Date**: 12.07.2022.

# Titles of the Project

# Mallinata suri

**ఈ ప్రాజెక్ట్ స్ఫూర్తి :**

మేము మా బిఎ మూడవ సంవత్సరం చరిత్ర క్లాసులలో మల్లినాథ సూరీ కవి గురించి చదువుతున్నపుడు అయన విషయాల ధ్వారా స్ఫూర్తి పొందాం.

ఈయన రాసిన రచనలు మరియు పుస్తకాలు ఆయన యొక్క జీవిత విషయాల ఏంటో తెలుసు కున్నాం. మల్లినాథ సూరీ గురించి చరిత్ర క్లాసులో జీవిత విషయాలు గురించి, అయన రాసిన రచనలు గురించి గని చెబుతున్నప్పుడు మాకు ఎంతో స్ఫూర్తి కలిగించింది. మరియు మల్లినంథ సూరి కవి గురించి చెప్పినప్పుడు మేము ఎంతో శ్రద్ధగా విని తెలుసుకున్నాము. ఈయన గురించి ఇంకా తెలుగు కోవాలి అనిపించి, మల్లినాథ సూడి పైన , ఆయన రచనల పైన మరియు ఆయన సమకాలీన రచయితల పైనా పరిశోధనా చేయాలని అనుకున్నాము ఇలా మేము స్ఫూర్తి పొందాం.

## ఈ ప్రాజెక్టు యొక్క ఉద్దేశ్యం :

ఈ ప్రాజెక్టు యొక్క ఉద్దేశ్యం మల్లినాథ సూరి కవి యొక్క రచనలు మరియు అతని గొప్పతనం గురించి తెలియజేయడం జరిగింది.

* మల్లినాథ సూరి రాసిన రచనలు, గేయాలు ప్రస్తుతం ఏ విదంగా ప్రభావితం చేస్తున్నాయి అని తెలుసుకోవడం.

*చాలా కొద్ది పుస్తకాలు మాత్రమే ఈ అంశాన్ని ప్రస్తావించాయి కావున ఇటువంటి అంశాలు పాఠ్య పుస్తక స్థాయిలో పొందు పరచడం ద్వారా విద్యార్థులు అనేక విషయాలను తెల్సుకోగలుగుతారు అని ఈ ప్రాజెక్టు యొక్క ఉద్దేశ్యం.

## పరిచయం:

మల్లినాథ సూరి లేదా మల్లినాథుడు ఎంతో ప్రసిద్ధిగాంచిన తెలుగు కవి, సంస్కృత విమర్శకుడు. అతను విమర్శకుడిగా బాగా పేరు పొందాడు. సంస్కృతంలోని పంచమహాకావ్యాలకూ అతడు రాసిన భాష్యాలు ఆయనకి పేరు తెచ్చి పెట్టాయి. మహామహోపాధ్యాయ, వ్యాఖ్యాన చక్రవర్తి అనే బిరుదులు పొందిన వ్యక్తి ఈయన. ఇతను రాచకొండరాజైన సింగభూపాలుడు, విజయనగరాన్ని మొదటి దేవరాయలు పాలిస్తున్ననాటి వాడు. అతని రాతలను బట్టి అతను 1350-1450 మధ్య కాలపు వాడని తెలుస్తోంది.

**స్వస్థలము**:

మల్లినాథుడి ఇంటిపేరు కోలాచలం అని మనకు సంస్కృత వాఙ్మయంలో కన్పిస్తుంది. దీనికి కొలచేల, కొలిచాల, ఇంకా కొలిచెలమ అనే వికారాలున్నాయి.కొలిచెలమ (నేటి కొల్చారం) అనే గ్రామం మెదక్ జిల్లాకేంద్రమైన మెదక్ కు 17 కిలోమీటర్ల దూరంలో ఉంది.

కాకతీయుల పాలన సమాప్తమయ్యాక కొలచెమల వారు సింగభూపాలుని రాజధాని రాచకొండకు వలస వెళ్ళారు. సంజీవని రాసిన గద్యాల నుండి తైవచ్చేదేమిటంటే సింగభూపాలుడు మల్లినాథుడిని మహామహోపాధ్యాయునిగా, మల్లినాథుని కొడుకును మహోపాధ్యాయుని బిరుదుతో సత్కరించాడు.

మల్లినాథుడు వ్యాఖ్యానకర్త అయినప్పటికీని ఎన్నో సృజనాత్మక కృతులు కూడా చేసాడు. ఈయన రాసిన సంజీవని అనే మేఘసందేశ భాష్యం మిక్కిలి ప్రసిద్ధమయినది. అతను కవి అన్న విషయం చాలా మందికి తెలియదు. కానీ సంస్కృత సాహిత్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించినవారికి ఇతను సుపరిచితుడే.

ఈ కింది తెలిపిన జాబితా సంస్కృత మహాకావ్యాలపై మల్లినాథుడు రాసిన వ్యాఖ్యానాల పేర్లను వివరిస్తుంది.

**సంజీవని** - కాళిదాసుని రఘువంశం, కుమారసంభవం, మేఘదూతం పైన
**ఘంటాపథం** - భారవి కిరాతార్జునీయం పై
**సర్వంకశ** - మాఘుని శిశుపాలవధ పై
**జివాతు** - శ్రీహర్షుని నైషధం పై
**సర్వపథీనా** - భట్టకావ్యం పై

**శాస్త్రీయ కృతులపై ఈయన రాసిన వ్యాఖ్యానాలు :**

**తరల** - విద్యాధరుని అలంకార శాస్త్రం పై
నిశాంతక - వరదరాజుని తార్కికరక్ష టీకా పై

**సృజనాత్మక కృతులు**
రఘువీరచరితం
వైశ్యవంశ సుధాకరం
ఉదార కావ్యం
మల్లినాథుడి వ్యాఖ్యానం ఎంత ప్రాచుర్యం పొందిందంటే మరాఠీలో వ్యాఖ్యానించడానికి వాడే పదం మల్లినాథి.

**మల్లినాథ సూరి వ్యక్తిత్వం:**

మల్లినాథుడు బహుముఖ ప్రజ్ఞాశాలి ,మహా విద్యా వేత్త .సంస్కృత భాషలోని ప్రతి శాఖ లోనూ అపార పాండిత్యజ్ఞాన సంపన్నుడు .ఆయన రాసిన వ్యాఖ్యానాలలో ఉటంకించిన అనేక రచనలు రచయితలను పరిశీలిస్తే ఎన్ని రచనలు చదివాడో ఎంతమంది కవులను అధ్యయనం చేశాడో తెలిసి ఆశ్చర్యపడతాం .ఆ రచనలు ఆకవులు మనమెప్పుడూ కనీ వినని వారే .సూరి రచనలను మనం క్రమంగా అధ్యయనం చేస్తే ,ఆయన పండిత లోకం లో సాధించిన క్రమానుగత అభి వృద్ధి ,పొందిన గుర్తింపు తెలుస్తుంది.ఆయన మొదటి వ్యాఖ్యానం సంజీవని లో సూరి తనను మల్లినాథుడు అని మాత్రమే చెప్పుకొన్నాడు యే బిరుదులూ పేర్కొనకుండా.శిశుపాల వధకు వ్యాఖ్య రచించే నాటికి సూరి మహోపాధ్యాయ ,సుధీ అయ్యాడు .భట్టి కావ్య వ్యాఖ్యానం లో సుధీ అని చెప్పుకోన్నాడే కాని అంతకు ముందు చెప్పుకొన్న కవి అనే మాట వదిలేశాడు .తప్పుడు వ్యాఖ్యానాలు

రాసిన తనకు ముందున్న వ్యాఖ్యాతలను ఆయన వదిలిపెట్ట లేదు ఉతికి ఆరేశాడు .కాని ఆయన ఆరాధ్యకవి కాళిదాసు లాగా సూరి మహా వినయసంపన్నుడు..తనకున్న ప్రతిభ వ్యుత్పత్తి అభ్యాసాలను ఎప్పుడూ వదిలిపెట్టలేదు .

మల్లినాథుడు "రఘు వీర చరిత "వంటి కావ్యాలు రాశాడు .అది అలభ్యం .ఆయన రాసిన కవిత్వ మేకాక ,తానూ రాసిన వ్యాఖ్యానలన్నిటిలో రఘు వంశం లోని మొదటి సర్గలోని శ్లోకాలు ఉదాహరించాడు .ఏకావలి లో చంద్రోదయం లో తన శ్లోకాలే ఉదాహరణ గా చెప్పాడు కూడా. సూరి లోని మహా విద్వత్ వ్యాఖ్యాత తనలోని కవిత్వానికి నీడ అయ్యాడేమో ?

మల్లినా ధనాథుడు దురాశాపరుడు ,అత్యాశా పరుడు కానే కాదు .అత్యంత పవిత్రుడు తన నడవడిలో ,కార్యక్రమాలలో కూడా . సూరి రచనలలో ఎక్కడా మనకు ఆయన సంపన్నుడు అనికానీ ,బీదరికం లో ఉన్నట్లు కానీ సూచన కనిపించదు. మహా దైవ భక్తుడు మల్లినాథుడు. మానవమాత్రులను స్వప్రయోజనం కోసం స్తుతించి పబ్బం గడుపుకొనే తత్వమున్న వాడు కానే కాదు .ఏదో ఒక దైవాన్ని హరిని , కానీ హరుని కానీ కీర్తించే వాడు కూడా కాదు .సూరి రాసిన స్తోత్రాలను పరిశీలించినా ,రఘువంశం మొదలైన ఆయన ఉదాహరించిన శ్లోకాలను పరి శీలించినా ఆయనకు హరి –హర భేదం లేదని ,అర్ధనారీశ్వరం పై ఉన్న ఆసక్తి స్పష్టమౌతుంది .

**మల్లినాథ సూరి గురించి...**

భక్త పోతన భాగవత పద్యసరసం. పాల్కుర్కి సోమన బసవపురాణం. కాకతి రుద్రుని కాలంలో వెల్లివిరిసిన మల్లినాథుని వ్యాఖ్యానం. సాహిత్య మాగాణం.. మన తెలంగాణం. ఏం తక్కువ ఈ గడ్డకు. అయినా వలసాంధ్ర ప్రభుత్వాలు ఈ చరిత మీద మన్నుగప్పాయి. తెలంగాణ ఆత్మగౌరవానికి సాహితీ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలబడ్డ మల్లినాథ సూరి పేరిట కాశీలో విద్యాపీఠం ఉన్నా.. పరాయి పాలకులకు ఆయన గొప్పదనం కనిపించదు. కనీసం విగ్రహం పెట్టడానికి కూడా మనసు రాదు.

ఎవరైనా  పుస్తకం మీద మంచి వ్యాఖ్యానం రాస్తే అది మల్లినాథ సూరి మార్కులా వుందనడం లోకోక్తి. వ్యాఖ్యానాలకు ఆయన పెట్టింది పేరు. మల్లినాథుడే లేకపోతే కాళిదాసు మహాకవి సహా ఎందరో సంస్కృత కవుల గురించి తెలుగు ప్రజలకు తెలిసేదే కాదు. మెతుకు సీమ మెదకు జిల్లాలో పుట్టిన సూరి.. సంస్కృతీ మెతుకును , సంస్కృత సాహిత్యపు ఓగిరాన్ని కలిపి అన్నప్రాసనగా పెట్టిన మహానుభావుడు. తెలంగాణ సాహితీ వైభవాన్ని ఖండంతరాలు దాటించిన మొనగాడు. వ్యాఖ్యానం అంటే మల్లినాధ సూరి.. మల్లినాథ సూరి అంటే వ్యాఖ్యానం అన్నంతగా పర్యాయపదం మారిపోయింది. ఆయన పదవాక్య పారాయణుడు. మహా మహోపాధ్యాయుడు. సూరి వ్యాఖ్యలో విశిష్టత వుంటుంది. అందులో తర్కం.. వ్యాకరణం.. న్యాయం కలగలిసి వుంటాయి. సూరిది హృదయోల్లాస వ్యాఖ్య. మూల గ్రంధానికి పూర్తి న్యాయంచేయడం మల్లినాథుడి ప్రత్యేకత. కాళిదాసు కవిత్వం కొంత.. సొంతపైత్యం కొంత అన్నట్టు ఉండదు. కవి హృదయాన్ని చక్కగా ఆవిష్కరిస్తాడు. లయకు స్థానం కల్పిస్తాడు. కాళిదాసు.. మాఘుడు.. భారవి.. శ్రీహర్షుడు రాసిన ఎన్నో కావ్యాలకు సూరి వ్యాఖ్యానం రాయకపోతే మనకు తెలిసేదే కాదంటే అతిశయోక్తికాదు.

ఇవికాక జ్యోతిష్య గ్రంథం, రఘువీర చరితం, వైశ్యవంశ సుధార్ణవము వంటి రచనలు చేశాడు. మెదక్ జిల్లా పలుకుబడికి, సాహిత్య సంస్కృతికి అద్దం పట్టినవాడు. 14 వ శతాబ్దం ఉత్తరార్ధానికి చెందిన మల్లినాథుడు కాకతీయ రాజుల ఆదరణతో ఓరుగల్లుకు చేరాడు. ప్రతాపరుద్రుడి ఆస్థాన కవిగా వెలుగొందాడు. వ్యాఖ్యాతృ చక్రవర్తిగా మహారాజు ఆస్థానాన్ని అలంకరించిన విద్యానాథుడు. శతావధాని. ఆయన చేతుల మీదుగా కనకాభిషేకం పొందిన గొప్పవ్యక్తి. తనది సౌజన్య జన్యమైన విదుషీత్వం అని నిగర్వంగా చెప్పుకొన్న మల్లినాథుడు దాదాపు తొంభై ఏళ్ళు జీవించాడు. జీవిత చరమాంకంలో కళ్ళు తెరిచే ఓపిక లేకపోతే కిందిరెప్పకు తాడుకట్టుకుని,  పై రెప్పకుకూడా తలపైనుంచి ఇంకో తాడు కట్టుకుని దీపంముందు కూచుని కావ్యాలు చదువుతూ వ్యాఖ్యానాలు రాశాడని చరిత్ర చెప్తున్నది. ఆయన రాసిన పంచకావ్యాల మీద ఎందరో పీహెచ్‌డీ చేశారు. జీవితమంతా సాహిత్యానికే అంకితం చేసిన మల్లినాథ సూరి తన పేరుకే సార్ధకత తెచ్చిన ధన్య జీవి. సూరి తండ్రి కపర్ది పండితుడు. యజుర్వేద శాఖకు భాష్యాలు రాసి ప్రఖ్యాత  పండితుడిగా వెలుగొందాడు. సూరి విద్యా సంపన్నకుటుంబంలో

పుట్టినప్పటికీ పదహారేండ్లు వచ్చేదాకా గానీ అక్షరం నేర్వలేదు. సోమరిపోతు. అల్లరి చిల్లరగా తిరిగేవాడు. అయితే ఒకసారి కోలాచలం దగ్గర్లో ఉన్న తిరుమలాయగుట్టకు ఒక సాధువు వచ్చిండు. అతనికి అనుకోకుండా మల్లినాథుడు సేవ చేశాడు. అందుకు ఆ గురువు సూరికి సారస్వత మంత్రోపదేశం చేశాడట. అంతే.. సూరి మహా పండితుడిగా వెలుగొందాడు. కొంతకాలం వన దుర్గా క్షేత్రంలో కూడా తపస్సు చేశాడని గరుడగంగ మహాత్యంలో ఉంది. తర్వాత కొద్దిరోజులు కాశీకి వెళ్లి గురు సేవ చేశాడు. అక్కడ్నే చాలా కాలం గడిపాడు. పేద వారికి సేవచేయాలని సొంతూరు కొల్చారం వచ్చాడు. ఇక్కడో పాఠశాల నెలకొల్పి పేద విద్యార్థులకు పాఠాలు నేర్పాలని సంకల్పించాడు. సూరి 1350 -1440 వరకు జీవించి ఉన్నట్టు అతని గ్రంథాల వల్ల తెలుస్తున్నది.

**తెలంగాణ ఆత్మగౌరవానికి సాహితీ సాంస్కృతిక సేవ:**

తెలంగాణ ఆత్మగౌరవానికి సాహితీ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలబడ్డ.. మల్లినాథ సూరి పేరిట కాశీలో విద్యాపీఠం కూడా ఉంది. అంతర్జాతీయంగా ఒక వెలుగు వెలిగిన ఈ తెలంగాణ కవి పుంగవుడి చరిత్ర మీద వలస పాలకులు మన్నుగప్పారు. మెదక్ పట్టణానికి 15 కిలోమీటర్ల దూరంలో ఈ కొల్చారం కోలాచలం మల్లినాథసూరి ఇంటిపేరుతో ప్రసిద్ధికెక్కింది. ఈ వ్యాఖ్యన చక్రవర్తి చరిత్ర మాత్రం మండలం దాటి ఎవరికీ తెలియదంటే ఆశ్చర్యం కలగకమానదు. తెలంగాణకీర్తిని దశదిశలా చాటిన సూరి స్మృతి చిహ్నాలను ఏర్పాటు చేయడానికి వలస ప్రభుత్వాలకు మనసు రావడం లేదు. అ మహనీయుడు నడయాడిన ఇల్లు ఇప్పుడొక గొడ్లపాకలా మారింది. మొండిగోడలతో బావురుమంటోంది.

అ మహనీయుడికి ఎక్కడో ఉత్తరాన ఉన్న కాశీ క్షేత్రంలో దక్కిన మర్యాదలో కనీసం ఒక వంతు కూడా  మనకాడ దక్కడం లేదంటే తెలంగాణ చరిత్రమీద సీమాంధ్ర పాలకులు ఎంత వివక్ష చూపుతున్నారో అర్ధం చేసుకోవచ్చు. దేశంలో వివిధ విశ్వవిద్యాలయాల్లో మల్లినాధ సూరిపేర గ్రంధాలు పాఠ్యాంశాలుగా మారినా.. ఆయన జన్మస్థలం కొల్చారంలో మాత్రం చిన్న స్మారక స్థూపానికి కూడా నోచుకోలేదు. తెలంగాణకు సంబంధం లేని.. తెలంగాణ సంస్కృతికి ఏమాత్రం ముడిపెట్టలేని వారి విగ్రహాలు ట్యాంక్ బండ్ వెలుస్తాయి కానీ.. అంతర్జాతీయంగా కొనియాడబడ్డ మల్లినాధుడి విగ్రహం మాత్రం కనిపించదు. వ్యాఖ్యన చక్రవర్తిగా పేరు ఒక వెలగు వెలిగిన ఈ సత్కవి ట్యాంక్ బండ్ పై ఉండటడానికి అర్హుడు కాడా?

అంతరాయ తిమిరోప శాంతయే శాంత పావన మచింత్య వైభవం
తం నరం వపుషి కుంజరం ముఖేన్మహే కిమపి తుందిలం మహః
(ఊహింపనలవి కాని వైభవము కలవానిని, నర శరీరముతో, ఏనుగు ముఖముతో బొజ్జతో ప్రకాశించే మహా తేజస్సుని (వినాయకుని) విఘ్నాలను చీకటిని పోగొట్టుటకు మాటిమాటికి తలుస్తాను. ఇది మల్లినాథుడు రచించిన వినాయక ప్రార్ధన.)

తెలంగాణ మాగాణములో అన్నం మెతుకు పెట్టే అవిభక్త మెదక్ జిల్లాలో పుట్టిన మహాకవి, మహా వ్యాఖ్యాత కోలాచలం మల్లినాథ సూరిని తలుచుకొంటే - ఆనంద మేఘసందేశం హృదయాకాశంలో ప్రతిధ్వనిస్తుంది. వ్యాఖ్యానమంటే మల్లినాథుడు. మల్లినాథుడు అంటే వ్యాఖ్యానం. వాడిపోని వ్యాఖ్యానపు మల్లెతీగలు అల్లుకొన్న దిక్కు (మల్లీనాథుడు) మల్లినాథుడు. సర్వశాస్త్ర మల్లుడు. ఆయన వ్యాఖ్యలు

లేకపోతే కాళిదాసు, మాఘుడు, భారవి, హర్షుడు అర్థమయ్యేవారు కారు. వారి భావనలు హృదయాలలోకి ఇంకిపోయేవి కావు.

బాల్యం

ఈ మహానునావుడు చరిత్రాత్మకమైన మెదక్ పట్టణానికి 15 కి.మీ. దూరాన గల కొలిచలమలో (కోలాచలం, కొల్చారం) జన్మించాడు. ప్రసిద్ధ ఏడుపాయల వనదుర్గామాత గుడికి దగ్గరలో ఈ కొల్చారం గ్రామం ఉంది. ఇతని బాల్యం గురించి చిత్రమైన వృత్తాంతాలున్నాయి. ఒక యోగి మల్లినాథునికి మహాసరస్వతి మంత్రోపదేశం చేసి నాలుకపై బీజాక్షరాలు వ్రాసాడని ఒక కథనం.. ఏడుపాయల అమ్మవారి ఆలయ చరిత్ర గ్రంథంలో ఈ ప్రస్తావన ఉంది.

కాళిదాసులా మల్లినాథుడు కూడా మొదటి దశలో చదువుసంధ్యలు లేనివాడట. పెళ్లయితే సరిగా అవుతాడని చక్కగా చదువుకున్న అమ్మాయిని ఇచ్చి పెళ్లి చేశారు. ఒకసారి పూజకు పూలు తెమ్మంటే మన మల్లినాథుడు పూజకు పనికిరాని మోదుగపూలు కోసుకొచ్చాడు. అవి పూజకు పనికిరావన్న విషయం కూడా అతనికి తెలియదు. అందరూ ఎగతాళి చేశారు. భార్య అతనికి బుద్ధి చెప్పాలని ఉప్పులేని చారు వడ్డించింది. ఉప్పు లేదేమని అడిగిన మల్లినాథునితో భార్య అన్నదట.

చారు చారు సమాభాతం/ హింగు జీర సమ్మిశ్రితమ్/ లవణ హీనం న శోభస్తే/ పాలాశ కుసుమం యథా ('ఇంగువ, జీలకర్ర వంటి దినుసులు వేసి బాగా చిక్కటి రంగుతో చేసినా తగినంత ఉప్పు లేని చారు - మోదుగ పువ్వులా శోభించదు)' అందరి సమక్షంలో ఈ మాటలు విన్న మల్లినాథుడు బాధపడి కాశీకి వెళ్లి చదువుకొని 'సూరి' (పండితుడు)గా మారాడని వేరొక కథనం.

ముసలః కిసలాయతే (రోకలి చిగురించునా?) అని భార్య చదువులేని మల్లినాథుని ఎగతాళి చేయగా, కాశికి వెళ్లి చదువుకొని వచ్చి, ముసలః కిసలాయతే (రోకలి చిగురించునది) అని జవాబిచ్చాడని మరొక కథనం.

**కాలము - బిరుదులు:**

మల్లినాథ సూరి కాలాన్ని ఆయన రచనలను అనుసరించి కొందరు విమర్శకులు అంచనా వేశారు. ప్రౌఢదేవరాయలు విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలిస్తున్న క్రమంలో ఒక వివాదం వచ్చింది. ఆ తగాదా పరిష్కారం చేయటానికి రాయలు ఒక

ధర్మాసన నెలకొల్పి దానికి మల్లినాథుడిని అధ్యక్షుడిని చేయగా అతడు ధర్మనిర్ణయం చేశాడని వైశ్యవంశ సుధాకరమనే గ్రంథం ఉంది. దీనిని అనుసరించి అతడు క్రీ.శ.1350 నుంచి క్రీ.శ.1430 వరకు జీవించినట్లు విమర్శకులు భావించారు. మల్లినాథుడు లాంటి మహానుభావులు దేశకాలాతీతులు. మల్లినాథునికి మహామహోపాధ్యాయ (సర్వశస్త్రమ్రు లందు సిద్ధాంత స్థాపనము చేయువాడు) పదవాక్య ప్రమాణ పారావార ప్రవీణ (వ్యాస సదృశుడు) అను బిరుదులున్నాయి.

**కావ్య శాస్త్ర వ్యాఖ్యాన గ్రంథాలు:**

మల్లినాథుడు కాళిదాసు రచించిన రఘువంశము, మేఘసందేశం, కుమార సంభవములకు 'సంజీవిని', శ్రీహర్షుని నైషధీయ చరితమునకు 'జీవాతువు', మాఘుని రచించిన శిశుపాలవధకు (మాఘము), 'సర్వంకష', భారవి కిరాతార్జునీయమునకు 'ఘంటాపథము', భట్టి కావ్యమునకు 'సర్వపథీయము', తార్కిక రక్షా సార సంగ్రహమునకు 'నిష్కంటకము' రచించాడు. వీటిలో కొన్నింటి విశేషాలను, మల్లినాథుని ప్రతిభను కొద్దిగా పరిచయం చేసుకొందాం.

**వ్యాఖ్యాన పద్ధతి:**

కువ్యాఖ్య అను విషంతో మూర్ఛపోయిన కావ్యాలను తిరిగి బతికించటానికి మల్లినాథుడు వ్యాఖ్యానాలను రచించానని చెప్పుకొన్నాడు. దండాన్వయ పద్ధతి అవలంబించాడు. ఇందులో అన్వయం ప్రకారం అర్థాలుంటాయి. ప్రమాణాలతో అవసరమయినంత వరకే చెబుతాడు. మూలానికి విరుద్ధంగా వ్రాయడు. అది ఈ వ్యాఖ్యానంలో విశేషం. ప్రతి సర్గ వ్యాఖ్యానానికి ముందు అద్భుతమైన శ్లోకాన్ని రచిస్తాడు.

రఘువంశ సంజీవిని మాతాపిత్రుభ్యాం.. అని మల్లినాథుడు ఆది దంపతులను ప్రార్థించి రఘువంశ వ్యాఖ్యానము మొదలుపెట్టాడు. ఆ అర్ధనారీశ్వరులలో ఎడమభాగము పార్వతి, కుడి భాగము ఈశ్వరుడు. శంకరుని ఎడమ కంటి చూపు ప్రేమతో కుడివైపునకు ప్రసరించింది. అది గమనించిన పార్వతి కన్ను నమ్రతతో, సిగ్గుతో ముడుచుకు పోయింది. ఆ చూపుల దోబూచులకు నమస్కరిస్తున్నానని మల్లినాథుని సుకుమార భావన.
రాణి సుదక్షిణాదేవి గర్భం ధరించింది. 'అభ్యంతరలీనపావకాం శమీమివ (03-09)' అని కాళిదాసు వ్రాశాడు. అంటే లోపల దాగి ఉన్న అగ్ని కల జమ్మి తీగ వలె సుదక్షిణాదేవి ఉన్నదని అర్థం. ఈ సందర్భమునకు తగినట్లు మల్లినాథుడు మహాభారత అనుశాసనిక పర్వాన్ని, శాకుంతలాన్ని (దుష్యనేతనాహితం..) ఉదాహరించి అర్థాన్ని అరటి పండు ఒలిచినట్లుగా చెప్పాడు.
సీతను విడిచిపెట్టిన ఘట్టంలో లక్ష్మణుని వలన విషయం తెలిసిన సీతాదేవి భూమిపై పడి మూర్ఛపోతుంది. సీతాదేవికి భూదేవి తల్లి. కనుక ఇక్కడ మల్లినాథుడు - స్త్రిలకు ఆపదలలో తల్లి శరణమని అద్భుతంగా వ్యాఖ్యానించాడు.

కుమార సంభవ సంజీవిని...
కుమార సంభవంలో పంచమ సర్గ 13వ శ్లోకంలో ద్వయీూషు అను పాఠాన్ని పూర్వ వ్యాఖ్యానకర్తలు స్వీకరించగా సూరి 'ద్వయీూషు' అనే పదాన్ని తిరస్కరించాడు. 'ద్వయే పి' అని వ్యాకరణ శాస్త్రప్రరంగా మల్లినాథుడు సమర్థించాడు.
కుమార సంభవంలో మాయా బ్రహ్మచారి వేషంలో ఉన్న శివుడు పర్వాతిని 'సుభ్రు' (అందమైన కనురెప్పలు గలదానా 05-43) అని పిలుస్తాడు. సుభ్రు అనేది వ్యాకరణ విరుద్ధ పదమని కొందరు అన్నారు. అందుకే సుభ్రూః అనే మరొక పాఠాన్ని తీసుకొని పూర్వ వ్యాఖ్యాతలు వ్యాఖ్యానిస్తే మల్లినాథుడు తిరస్కరించాడు. 'సుభ్రూః' అ పాఠాన్తరకరణము సాహసమని సున్నితంగా చెప్పాడు. మల్లినాథుని వ్యాఖ్యాన శైలి ఇలా సున్నితంగా ఉంటుంది.

మేఘ సందేశ సంజీవిని...
శరణం కరవాణి.. అని మల్లినాథుడు ఈ కావ్య వ్యాఖ్యలో సరస్వతీదేవిని మొదట పొగిడాడు.. అమ్మా! సరస్వతీ! కదిలేది, కదలనిది అగు ఈ చరాచర ప్రపంచానికి ఆశ్రయింపదగినవి, సుఖ శాంతి నిలయమైన నీ పాద పద్మాన్ని ఆశ్రయిస్తాను. దయతో నిండిన నీ చల్లని చూపులతో నన్ను కృతార్థుని చేసి, ధన్యుడిని చేయి తల్లీ! అని ఆర్తితో నిండిన భావ నిర్భరమైన శ్లోకమిది. మల్లినాథుని వ్యాఖ్యతో 124 శ్లోకాల మేఘ సందేశం పండిత లోకంలో సుప్రసిద్ధమైనది. 'మాఘే మేఘే, గతం వయః' అని మల్లినాథుని మాట. అందువలన దీనికి, శిశుపాల వధకి వ్యాఖ్యానం రాయటానికి చాలా శ్రమపడ్డాడని తెలుస్తోంది.

కాళిదాసు ఈ శ్లోకంలో సీత అనలేదు. జానకి అన్నాడు. ఏంటండి రెండింటికి తేడా అంటారా? సీత అంటే నాగలి చాలు. జానకి అంటే జనకుని కూతురు. 'ఇయం సీతా మమ సుతా' (ఈ సీత నా కూతురు) అని తన గొప్పతనాన్ని చెప్పకుండా చెప్పిన మహా యోగి పుంగవుడైన జనకుని కూతురు జానకి. ఇంకా ఆమె స్నానం చేసిన నీళ్లు ప్రవహిస్తున్న ప్రాంతంలో యక్షుడుంటున్నాడు అన్నాడు. 'నేను పరమ పవిత్రనయితే ఆంజనేయుని అగ్ని బాధించకుండా ఉండు గాక' (సుందరకాండ 53 సర్గ 28 శ్లోకం) అని లంకలో పలికిన పరమ పునీత సీత. యక్షుడు పొరబాటు చేసినప్పటికీ మంచి ప్రదేశంలో ఉంటున్నాడు కనుక వాడికి మంచి జరుగుతుందనే వ్యంగ్యాన్ని సీతమ్మవారి పవిత్ర విశేషణాల ద్వార కవి చెప్పాడు. ఈ విశేషాలన్నింటిని వ్యాఖ్యాత సూచించాడు. ఇలా ఎన్నో అద్భుతమైన విశేషాలు మల్లినాథుని మేఘసందేశ వ్యాఖ్యానంలో చూడవచ్చు.

ఘంటాపథం (కిరాతార్జునీయం)...
భారవి పలుకులు కొబ్బరికాయతో సమానాలు వాటిని నేను పగుల కొడతాను. రసికులు ఆస్వాదించండి' అని భారవి కవి గొప్పతనాన్ని చాటుతూ మల్లినాథుడు ఈ వ్యాఖ్యానం ప్రారంభించాడు.

రాజు గురించి చెబుతూ భారవి 'క్షయయుక్తమపి..' (2-11) అనే శ్లోకం వ్రాసాడు. విదియనాటి చంద్రుడు క్షీణించినవాడే. అయినప్పటికీ అతడు సహజమైన కాంతిని కలిగి ఉంటాడు. వృద్ధి కొరకు ఉదయించాడు, అందువల్ల ఆపదలు పోయినందువల్ల ప్రజలు గౌరవిస్తారు. అలాగే క్షీణదశలో నున్న రాజు కూడా తనకు స్వభావమైన తేజస్సు కలిగి, వృద్ధి కొరకు ప్రయత్నించి, ఆపదలు తొలగించుకొంటే అతనికి నమస్కరిస్తారు.. అని ఈ శ్లోక భావం.
ప్రతిపత్ అంటే పాడ్యమి అని అర్థం. కానీ ఇక్కడ మల్లినాథుడు ప్రతిపత్ చంద్రః అంటే ద్వితీయా చంద్రుడని అర్థం చెప్పాడు. (ప్రతిపత్ శబ్దేన ద్వితీయా గ్రహణం, ప్రతిపది తస్య అదృశ్యత్వాత్ ఇతి.) ఎందుకంటే పాడ్యమి నాడు చంద్రుడు కనబడడు కనుక పాడ్యమి అని అర్థం చెబితే ఔచిత్యభంగం అవుతుంది కనుక. ఇది మల్లినాథుని వ్యాఖ్యాన చాతురి.

సర్వంకష (శిశుపాల వధ)....
ఈ వ్యాఖ్య ప్రారంభంలో శారదా శారదాంభోజ.. అను ప్రార్థనా శ్లోకాన్ని మల్లినాథుడు వ్రాసాడు. శరదృతువులో సేవించదగినది కనుక సరస్వతీదేవికి శారదా అని పేరు. శారదా దేవి శరత్ కాలంలోని పూర్ణిమా చంద్రుడిలా వెలుగుతుంటుంది. ఆమె ముఖం తెల్లని పద్మం. అటువంటి శారదా దేవి ఎప్పుడూ మా ముఖములో నివసించుగాక! అను అద్భుత భావగరిమ ఈ శ్లోకంలో ఉంది.

సంజీవినిలో ....
మల్లినాథ సూరి వ్యాఖ్యానం తూలిక (చిన్న ఈక). ఘంటాపథంలో 'శానశీల' (స్వర్ణచ్ఛేదన సాధన విశేషము). ఈ 'సర్వంకష'లో మల్లినాథుని వ్యాఖ్యానం సంశయచ్ఛేదంలో 'అసిలత'. గుణ ప్రకాశంలో విద్యుల్లత. రస భావావిష్కరణలో కల్పలత అని చెప్పిన చలమచర్ల రంగాచార్యుల వారి మాట నూటికి నూరుపాళ్లు సత్యం.

శిశుపాల వధలో ....

శిశుపాల వధ 16వ సర్గలో దూత వాక్యాలను వర్ణించే శ్లోకాలున్నాయి. ఇవి పేలవంగా ఉన్నాయని పండితుల అభిప్రాయం. కావాలనే రాసినట్లున్నాయి. వల్లభ దేవుడు వీటికి వ్యాఖ్యానం రాశాడు. కాని మల్లినాథుడు అవి మాఘ కవి రచన కానందున 'నా మూలం లిఖ్యతే కించిత్' అని తాను చేసిన ప్రతిజ్ఞ ననుసరించి వ్యాఖ్యానం చేయలేదు.

'సమాసోక్తి' అలంకారాన్ని మల్లినాథుడు చాలా నేర్పుగా వివరించాడు. శిశుపాల వధలోని రాత్రివేల కలువల అందాన్ని వర్ణించే సందర్భంలో కవి 'చంద్రుడు కలువలతో తెల్లవారేదాకా విహారాలు ఆడాడని' చెప్పాడు. అతని చేతులు అంటే కిరణాలు పడమటి వైపునకు సాగిపోతూ వాటిపై విశ్రమించాడు. చంద్రునికి అలసట వచ్చి వివర్ణుడయ్యాడు. చంద్రుని చర్యలు దక్షిణ నాయకత్వాన్ని గుర్తు చేస్తాయి. రెండు అర్థాలు వచ్చే విశేషణాలను వాడటం వల్లనే ఇది సాధ్యం కనుక ఇది 'సమాసోక్తి' అలంకారం అని స్పష్టం చేశాడు.

జీవాతువు (నైషధం)లో ....

నైషధ వ్యాఖ్యానానికి జీవాతువు అనే పేరు పెట్టాడు మల్లినాథుడు. జీవాతువు అంటే జీవనౌషధం అని అర్థం చెప్పాడు. నల మహారాజు కథను ఆస్వాదించిన పండితులు అమృతము కూడా ఆదరింపరు. (నిపీయ..) అను భావము గల శ్లోకముతో శ్రీ హర్ష నైషధం ప్రారంభమగుచున్నది. మల్లినాథుని వ్యాఖ్యానము కూడా ఇంతే. ఆ వ్యాఖ్యానము చదివిన పండితులు ఇతర వ్యాఖ్యానములను ఆదరింపరు. దాదాపు తొంభై ఏళ్లు జీవించాడు సూరి. కళ్లు తెరిచే ఓపిక లేకపోతే కింది రెప్పకు తాడుతో రాయి కట్టుకొనేవాడట. పై రెప్పకు కూడా తలపై నుంచి

రాయి కట్టుకొని దీపం ముందు కూర్చుని కావ్యాలు చదువుతూ వ్యాఖ్యానాలు రాశాడట. ఇలా జీవితమంతా వ్యాఖ్యానాలకే అంకితం చేసిన మహానుభావులు అరుదు.

**కాళిదాసు - మల్లినాథుడు:**

ఈ మహానుభావులిద్దరూ ఒకే కాలములో జీవించలేదు. కాని ఇద్దరిని కలుపుతూ ఒక అందమైన కథ సంస్కృత సాహిత్యములో ఉంది.
ఒక దాసీ చేతికి ఒక పెట్టెను ఇచ్చి ప్రియుని ఇంటికి ఒక యువతి పంపింది. ఆ పెట్టెపై పాము, శివుడు, ఆంజనేయుడు, సంపెంగల బొమ్మలున్నాయి. దీని భావమేమిటని సభలోని పెద్దలను, కవులను మల్లినాథుడు అడుగుతున్నాడని అనే అర్థం కల ఒక శ్లోకం రచించి మల్లినాథుడు భోజుని ఆస్థానానికి పంపాడట. దీని లోపలి భావాన్ని కాళిదాసు వివరించాడు. 'అష్టవిధ నాయికలలో 'ప్రోషితభర్తృక' తన ప్రియునకు పంపుతున్న సందేశం ఇందులో ఉంది. తన విరహ బాధను

చల్లని మలయమారుతం, మన్మథుడు, ఉద్యానవనాలు, తుమ్మెదలు అను నలుగురు పెంచుతున్నారనే విషయాన్ని వాటి శత్రువుల బొమ్మల ద్వారా ఆ యువతి వ్యంగ్యంగా చెప్పింది. 1.మాలయ మారుత శత్రువు పాము, 2.మన్మథుని శత్రువు శివుడు, 3.ఉద్యానవనముల శత్రువు కోతి (ఆంజనేయుడు), 4.తుమ్మెదల శత్రువులు సంపెంగలు' అని కాళిదాసు చెబితే అందరూ హర్షధ్వానాలు చేశారు. కథ జరిగిందా? లేదా అనే విషయాన్ని పక్కనపెడితే కాళిదాసు కావ్యాలకు మల్లినాథుడు వ్యాఖ్యానం వ్రాస్తే, మల్లినాథుని శ్లోకానికి కాళిదాసు వ్యాఖ్యానం చేసిన అందమైన సందర్భం ఇది.

**మల్లినాథుని రచనలు:**

1.వైశ్య వంశ సుధాకరం
2.రఘువీర చరిత
3.ఉదార కావ్యం
4.ృక్తి రహస్యం
5.నక్షత్ర పాతాధ్యాయం అనే అయిదు మల్లినాథ సూరి రచనలుగా లోకంలో ప్రచారంలో ఉన్నాయి.

ఈ ఐదింటిలో మొదటి రెండు మాత్రమే దొరుకుతున్నాయి.
దీనిలో
1.వైశ్య వంశ సుధాకరం గురించి మల్లినాథుని కాల నిర్ణయంలో మనం ప్రస్తావించుకొన్నాం. ఇక రఘువీర చరితం గురించి లఘు సమీక్ష చేద్దాం.
ఈ కావ్యం శ్రీరాముడు దండకారణ్యం ప్రవేశించటంతో ప్రారంభమై, పట్టాభిషేకంతో ముగుస్తుంది. 7 సర్గల కావ్యం ఇది.
రామునిపై రాక్షసులు వేసే బాణాలు హిమాలయాలను మబ్బులు ఢీకొని వర్షం కురిసినట్లుగా ఉన్నాయంటాడు కవి. ఎంత అందమైన ఊహ! 'సీత దూరమైతే వృక్షాలు కూడా కన్నీరు కారుస్తున్నాయి' అంటూ 'తుమ్మెదల రొద రోదన ధ్వని'లా ఉందని కవి ఉత్ప్రేక్షించాడు. పంపానదిని ఒక సుందర కన్యగా చెబుతూ నదిపై

మంచును ఆమె కనుబొమల అల్లిక.. నదిలోని తామర పుష్పాలు ఆమె చేతులు, కాళ్లు ముఖం, కళ్లుగా కవి పోల్చాడు. ఇలా రమణీయమైన వర్ణనలెన్నో రఘువీర చరితంలో ఉన్నాయి.

మల్లినాథుని వినయం

'ఎంతో చదువుకొన్నాడు. సాధన చేశాడు. అనితర సాధ్యమైన దీక్షతో కాళిదాసు కావ్యాలకు వ్యాఖ్యానాలు చేసాడు. కాని ఆ మహానుభావుడైన మల్లినాథుడన్న మాట ఇది. 'కాళిదాసు గిరాం సారం కాళిదాసః సరస్వతీ/ చతుర్ముఖో దవా సాక్షాద్విదు ర్నాన్యేతు మాదృశాః' (కాళిదాసు వాక్కుల సారాంశం తెలిసిన వారు కాళిదాసు, సరస్వతీదేవి, బ్రహ్మ మాత్రమే.. నా వంటి వారికి - అది ఎన్నటికీ తెలియదు) ఈ మల్లినాథుని వినయం సర్వకాలాల్లోనూ అందరికి అనుసరణీయం. ఆయనలా కావ్యాలకు వ్యాఖ్యానం చేయలేం కాని, మల్లినాథుని వ్యాఖ్యానాలు శ్రద్ధతో చదువుకొని ఈ జన్మలో కొంతలో కాకపోతే కొంతయినా తరించగలం.

ఓ మహిళా ఉద్యమించు

చిగురాకుల ఎలకోయిల స్వరం తప్పి పాడింది
గుబురాకుల గువ్వపిట్ట పొదచాటుకు చేరింది
పచ్చపచ్చని పైరులపై పిచ్చుకమ్మ బిక్కచచ్చి నక్కింది
నెమలిబాల స్తంభించి గతి తప్పింది నృత్యహేల
మొన్న లేదు నిన్న లేదు నేడెందుకు చిన్నబోయె నీ వదనం
మాయమాయె గుండె గొంతుకలనేకం చేయు నీ హసనం

వచ్చె వసంతేందిర

మత్త॥ పట్టుబట్టి ప్రసూన పల్లవ పావడంబులు గట్టుచున్
పట్టరాని పరీమళంబును ప్రాణి కోటికి పంచుచున్
అట్టహాసముతో నటించుచు హాయి హాయిగ నూగుచున్
చెట్టుచేమలు చూడ నెంతగ చెన్ను మీరెను సృష్టలోన్

చూచిపోపే తల్లి!
ఇవి యేమి పూవులో
ఇవి యేమి తావులో
చెట్ల కొమ్మలు ఎంత పుకిలించెను..

ఎండ కన్నుల రంగు
ఎన్ని వనేనలు పొంగు
ఇప్పుడీమేరలో ఇగిరించెను..

వనసీమకీ పూట
జన వాటి నీ చోట
కిరణాలు తోలుకొని యేతెంచెను..

ఆశావాదిని
చైత్రానికి కుసుమాంజలితో
వయ్యారాల వసంతాన్ని ఆహ్వానిస్తూ
ఆమని కోయిలలు గానం చేసే గొంతుకతో
కవి కోయిలలు పరవశించి పలికిన పదాలతో
ఆశాభావాల్తో ఆహ్వానించాలని పించింది ఉగాదిని.

## మల్లినాథుడు ప్రయోగించిన న్యాయ సూత్రాలు -2(చివరి భాగం ):

కొన్ని సందర్భాలలో మల్లి నాధుని వ్యాఖ్యలలో చివర్ల పురాణ విషయ వివరణలు ఉంటాయి .కవులు తమ కావ్యాలలో రామాయణ ,మహా భారతాలనుండి ,కొన్ని పురాణాలనుండి కొన్ని సందర్భాలను ఉదాహరిస్తారు .ఆ సంఘటనలను తమకావ్య సంఘటనలతో పోల్చి చెప్పటం పరిపాటి .ఆ ప్రత్యేక విషయాన్ని దానికి సామ్యమైన పై వాటి నుంచి గ్రహించి అక్కడ నిక్షిప్తం చేసి తమ కావ్యాలను ఉన్నతీకరించే ప్రయత్నం చేస్తారు ..వీటిని పురాణ ఆశ్రితాలు (మైథలాజికల్ కారె

లేషన్స్ ) అంటారు .కవులు వాటిని తమకావ్యాలలో ఊరికే ప్రస్తావిస్తారు తప్ప వాటి గురించి వివరణ ఇవ్వరు ..మ ల్లినాథుడు ఆ సన్నివేశాలు లేక సంఘటనల పూర్వాపరాలను చర్చించి వివరించి సుబోధకమయ్యేట్లు చేశాడు .. వీటికి సంబంధిత పూర్వ ఆధారాలు లేక మూలలను కూడా తెలియ జేశాడు .

రఘు వంశం లో కాళిదాసు చంద్రుడిని వర్ణించాడు .ప్రజలు రాజును చూశారు కానీ వారికీ సంతృప్తి కలగక అసంతృప్తితో ఉన్నారు ..ఆయన్ను ప్రజలుఅప్పుడే పైకొస్తున్న ఔషధ్గీ ప్రభువైన చంద్రుడుగా కనిపించాడు -"నాధామివౌషధీనాం ".దీనికి వివరణ తప్పనిసరి .పాపుహ్ అనే క్రియ సోమ కు చంద్రునికి ఉన్న అభేదాన్ని,ఏకత్వాన్ని తెలియ జేస్తుంది.దీనికి మల్లినాథుడు వ్యాసుడిని ఉదహరించారు -"తమ్ చ సోమం పర్యయేణ నుపూర్వశహ్ -అంటూ "అత్య శ్చాద దును రిత్యర్ధహ్ ""అన్నాడు ..సోమకు ఉన్న విశేషణాలు చంద్రునికి కూడా వర్తిస్తాయి ఉదాహరణకు అదృశ్యమవటం అంటే శరీరం ప్రజలకోసం క్షీణించటం లో రెండిటి లక్షణాలు ఉన్నాయి అన్నాడు మల్లినాథుడు -"ఆదర్శనం -ప్రజార్ధ వ్రత కర్శితాంగ "

మరో సందర్భం లో రాణి సుదక్షిణ గర్భాన్ని గంగానది అగ్ని హోత్రుని తనలో దాచుకొన్నట్లు ధరించింది అంటాడు కాళిదాసు ..ఈ సందర్భంకు తగినట్లు మల్లినాథుడు హరి వంశం లోని ఒక శ్లోకాన్ని ఉదహరించారు .రెండవ సందర్భం లో రామాయణ శ్లోకం ఉటంకించాడు .లోకపాలుర ప్రకాశాన్ని వర్ణించే సందర్భం లో మనుస్మృతి నుంచి ఉదాహరణ చూపాడు .వ్యాఖ్యానం చివర మల్లినాథుడు వీటిని ఉదహరించడం ఆయన ప్రత్యేకత మాత్రమేకాక ఆయన ప్రత్యేక శైలి కూడా .మల్లినాథుని ప్రత్యేక వివరణ వ్యాఖ్యానం చదివిన వారెవరికైనా హాయిగా తాజాగా ఊపిరి పీల్చుకున్నట్లు సంతోషిస్తారు .గహన విషయాన్ని అరటిపండు వలిచి చేతిలో పెట్టినట్లు చెప్పే ఆయన పద్ధతికి హేట్సాఫ్ . కొన్ని యెడల విషయం కూడా .ఒక చోట వేరెవరో వ్యాఖ్యాతల వ్యాఖ్యానాలను తిరస్కరించాడు సూరి మల్లినాథుడు .రంగ రాజు వ్యాఖ్యానాలు కూడా సూరి చేతిరస్కరింపబడ్డాయి .-"రంగ రాజస్తు "న చక్ర మర్యక్రమతాధికం ఘరమ్ "ఇత్యుప రిస్టదా ద న్వయఇత్యాహ -తదసత్ "గుణానాం చ పదర్త్వాత్ ఇతి న్యాయ దారుణ్యాదివ

ప్రత్యేకం ప్రదాన్వయినాం క్రియహ్ – సంబంధ యోగాది త్యలం శాఖా చంక్రమణేన పురా కిల రావణః కామయే కా మ్యే కర్మాణి పశుపతి ప్రీణనాయ నవ శిరస్తా గ్రై హుత్వా దశమారంభే సంతుష్టత్వస్మాత్ త్రైలోక్యాధిపత్యం వప్రే ఇతి పౌరాణికీ కథా మాను సంధేయా ''

ఈ రంగరాజే మరొక చోట తీవ్ర విమర్శకు గురయ్యాడు .పూర్వ రంగం ను రాజు నిర్వచించాడు -''పూర్వరాజ్యతే అస్మిన్నితి పూర్వ రేంగే నాట్యశాలా తస్తం కర్మాపి పూర్వరంగ ఇతి దశ రూపకే -అతః పూర్వరంగే నామ రంగ ప్రధానాఖ్యే రంగ విధ్న శాంతికరీ నాందీ పాఠ గీతి వాది త్రాధి నే కాంగ విశేషే నాప్యాదౌ కర్తవ్య విశేషహ్ ''అని శిశుపాల వద్ద వ్యాఖ్యానంలో స్పష్టం చేశాడు .దశరూపకకర్త రంగ రాజు నిర్వచనాన్ని అధిక్షేపించాడు .మల్లినాథుని నిర్వాకాహన వ్యాఖ్యానం దశరూపకం వంటి నాటక రంగ శాస్త్రాలకు అను బంద్ధంగా సంతృప్తిగా స్పష్టంగా ఉంది ..కొన్ని పురాతన కథలను ఉదహరిస్తూ వాటిని మల్లినాథుడు ''పౌరాణిక కథా ''అని పేర్కొన్నాడు ... వీటికి సంబంధించిన ఖచ్చితమైన ప్రకరణాలను మల్లినాథుడు పేర్కొనేవాడు .అదే పేరుతొ చెప్పేవాడు .రావణ శబ్దానికి అర్ధాన్ని రామాయణం లోని ఒక శ్లోకం ఆధారంగా శబ్దోత్పత్తి శాస్త్రమర్యాదతో తెలిపాడు -'విశ్వవసోత్పత్యం పుమాన్ రావణః -పౌరాణికాస్తు రావయతీతి వ్యుత్పా దయన్తి ' ''విశ్రయ-శ్వ ఆదేశా''

మల్లినాథుడు ప్రతిదానికి ఫినిషింగ్ టచ్ అద్భుతంగా ఇస్తాడు ..ఆ శ్లోకాన్ని అందులోని భావాన్ని కళ్ళకు కట్టినట్లు చూపిస్తాడు .ఆయన వ్యాకరణ వివరణ సుదీర్ఘం .కీలక భావనలు సరళ స్పష్టాలు ..కొన్ని ఉదాహరణలు –

''మహా భూత సమాధినా ''అనే రఘువంశ వాక్యాన్ని ఒక వ్యాఖ్యతో చక్కగా విడగొట్టాడు .-''తస్య రాజా సర్వే గుణాః రూపరసాది మహాభూతగుణా వదేవ పరార్ధహ్ పర ప్రయోజన మీ వైకం ముఖ్యం ఫలం యేషాం తే తయాక్తా అసన్ ''

బ్రహ్మ దేవుడు దిలీపుని పంచభూతాత్మకంగా సృష్టించాడు .అందువలన వాటి లక్షణాలు ఆయనకు జన్మతహ్ అలవడ్డాయి ..చివరలో ఒక సాధారణ సూత్రాన్ని

కూడా చెప్పాడు -"మహా భూత గుణోప మేన కారణగుణాః కార్యే సంక్రమన్తీ న్యాయహా సూచితః "

ఒక్కోసారి కీలక పదాన్ని పట్టుకొని దానిపై అద్భుత వ్యాఖ్యానం రాస్తాడు సూరి .రఘువంశం లో రాజరిక తేజం రఘు మహారాజుతో పూర్తిగా ప్రేమలోపడి ఆయన అనుమతి కోసం ఎదురు చూస్తోంది .ఇది ఎలా ఉందంటే తండ్రిఅనుమతికోసం కన్నె పిల్ల ఎదురుచూస్తున్నట్లు
ఉందట . .ఇందులో క్రియాసంబంధలక్షణాలు ఫలిత సంబంధ లక్షణాలుగా మార్పు చెందాయి ..ఇక్కడ అనుజ్ఞ అంటే వివాహానికి ఆమెకున్న అర్హత అని మల్లినాథుడు అర్ధం చెప్పాడు .-"అనుజ్ఞా శబ్దాత్ పితృ పరతంత్ర్య ముపమామ్ సామర్ధ్యత్ పాణిగ్రహణం యోగ్యతా చ ధ్వన్యంతే "

రఘువంశం లో సీతా పరిత్యాగం సందర్భం లోలక్ష్మణునివలన విషయం తెలిసి సీతాదేవి భూమిపై మూర్ఛపోయింది .తల్లి ఒడిలో పడుకున్నట్లున్నది .నిజంగానే భూమాత ఆమె తల్లియే .దీనిపై వ్యాఖ్యానిస్తూ సూరి -స్త్రీణామాపాది మాతేవ శరణమితి భావః "అని చక్కగా చెప్పాడు

